


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM



లక్షద్వీప్ ఎంపి హాఫీజ్‌పై అనర్హత ఎత్తివేత 2లో

బాంబే హైకోర్టులో మమతకు చుక్కెదురు 5లో



విజయవాడ : fb.com/vaartha

30-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 58, పేజీలు : 10+4 వెల : 6.50




## మే10న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు

### షెడ్యూలు ప్రకటించిన ఇసి

**న్యూఢిల్లీ, మార్చి 29:** దక్షిణాది రాష్ట్రం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారైంది. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈ రాష్ట్రానికి శాసన సభ ఎన్నికల తేదీలను ప్రకటించింది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు ఒకేదశలో ఎన్నికలు నిర్వహించను ≫2

## 80 దాటితే.. ఇంటినుంచే ఓటు : ఇసి

**న్యూఢిల్లీ, మార్చి 29:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలనుంచే మొట్టమొదటిసారి భారత ఎన్నికల సంఘం కొత్తప్రయోగం చేయబోతోంది. 80 ఏళ్లకుపైబడిన వారు, దివ్యాంగులు తమ ఇంటినుంచే ఓటు హక్కు వినియోగించుకునే సౌలభ్యాన్ని అమలుచేస్తోంది. రాష్ట్రంలో వంద ఏళ్లకుపైబడిన ఓటర్లు 16,976 మంది వరకు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనం రాజీవ్‌కుమార్ ≫2

# వచ్చే 15 నుంచి ధాన్యం సేకరణ

### ● రబీ సీజన్‌పై అధికారులకు సిఎం జగన్ ఆదేశం ● చిరు ధాన్యాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం ● ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ.మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో మన వ్యవసాయ రంగ సంస్కరణలకు మంచి గుర్తింపు లభించిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రపంచ బ్యాంకు సైతం వ్యవసాయరంగంలో మనం అనుసరిస్తున్న విధానాలను అభినందించిందన్నారు. వ్యవసాయ.ఉద్యానశాఖలపై తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 15 నుంచి రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యంసేకరణ చేయడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు సంబంధించి 100శాతం ఈ క్రాపింగ్ పూర్తయినట్లు అధికార వర్గాల సమాచారాన్ని అనుసరించి వెల్లడించారు.చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.ఇందు కోసం 19 జిల్లాల్లో 100 హెకార్టుల్లో మిల్లెట్ (చిరుధాన్యాల) క్లస్టర్లు,మూడు ఆర్గానిక్ క్లస్టర్‌ను పెట్టినట్లు తెలిపారు. ఎగుమతి అవకాశం ఉన్న వరి వంగడాల సాగును ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు.2022 ఖరీఫ్‌లో 2.74లక్షల హెక్టారుల్లో ఈ వరివంగడాల సాగుతో 6.29లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యిందన్నారు.రబీలో 3.79లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి ఉందని అధికారుల నివేదికల ద్వారా తెలుసుకున్న వివరాలను సిఎం జగన్ వెల్లడించారు.ఆర్బీకెల్లో కియోస్క్‌ల సేవలు పూర్తి స్థాయిలో రైతులకు అందాలని దీనిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలన్నారు.ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అనుసరించి వచ్చే నివేదికల ఆధారంగా జూన్‌లో ఖరీఫ్ సాగు విధానాలుండాలన్నారు. ప్రతి ఏటా మార్చి,ఏప్రిల్,మే నెలల్లో భూసారం,.ఇతర పరీక్షలు చేయాలన్నారు.రైతులకు ఈ విషయంలో అవగాహన కల్పించాలన్నారు.ఆర్‌బికెల ద్వారానే నాణ్యమైన ఎరువులు పంపిణీ చేస్తున్నామన్నాని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.

ఈ ఏడాది ఆర్బీకెల ద్వారా 2023-24లో 10.5లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు ఇవ్వాలని పెట్టుకున్నట్లు తెలిపారు.పొలంబడి కార్యక్రమాల ద్వారా వరి,వేరుశనగలో 15శాతం,పత్తిలో 12 శాతం, మొక్కజొన్నలో5శాతం పెట్టుబడి ఖర్చులు తగ్గాయని అధికారులు సమావేశంలో వివరించారు.26 రైతు ఉత్పదాక సంస్థలకు, గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్‌కు సర్టిఫికేట్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు.పత్తిలో 16శాతం,మొక్కజొన్నలో 15శాతం,వేరుశనగలో 12శాతం,, వరితో 9శాతం దిగుబడులు పెరిగామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి (కోల్డుస్టోరేజీ) నిర్మించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా వీటిని ఏర్పాటు చేయనున్నది. రైతుల తమ వ్యవసాయ ≫7

# వివేకా హత్యకేసు: కొత్త సిట్ ఏర్పాటు

### సిబిఐ దర్యాప్తు అధికారి రామ్‌సింగ్‌ను తప్పించిన సుప్రీం కోర్టు

**విజయవాడ,మార్చి29, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ వ్యవసాయశాఖ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో బుధవారం కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసులో ప్రధాన దర్యాప్తు అధికారి రామ్‌సింగ్‌ను సిబిఐ తప్పించింది.ఈ మేరకు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేస్తూ సిబిఐ ఇచ్చిన ప్రతిపాదనకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. ఏప్రిల్ 30లోపు వివేకా కేసు విచారణ దర్యాప్తు ముగించాలని ఆదేశించింది.ఇదే సందర్భంలో పిటిషనర్,ఈ కేసులో 05 నిందితుడు తులసమ్మ తన భర్తకు బెయిల్ మంజూరు చేయాలని చేసిన అభ్యర్థనను సుప్రీం కోర్టు త్రోసిపుచ్చింది.ఈ కేసులో ఆరు నెలలలోపు ట్రయల్ మొదలు కాకపోతే సాధారణ బెయిల్ పిటిషన్ వేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. మెరిట్స్ ఆధారంగానే బెయిల్ నిర్ణయం ఉంటుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.సుప్రీం కోర్టు ప్రభావం ఈ బెయిల్‌పై ఉండదని తెలిపింది. వివేకా హత్యకు సంబంధించి తులసమ్మ వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ ఉదయం విచారణ చేపట్టిన సందర్భంలో సిబిఐ తరపున న్యాయవాదులు కేసు విచారణకు సంబంధించి దర్యాప్తు అధికారి మార్పుపై సుప్రీం కోర్టు ధర్మాసనంకు కేసులో ప్రస్తుత దర్యాప్తు అధికారితో పాటు మరో అధికారిని ఏర్పాటు చేస్తామని వివరించారు. దాంతో ధర్మాసనం తీవ్ర వ్యాఖలు చేసింది. రాంసింగ్‌నే ఎందుకు కొనసాగించాలనుకుంటున్నారని ప్రశ్నించింది. ఆయనను తప్పించాలని ఆదేశించింది. ఈ సందర్భంలో ≫2



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం జగన్

# అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

## విభజన హామీలు నెరవేర్చాలని వినతి

### ఎపి, తెలంగాణ మధ్యగల సమస్యలు పరిష్కరించాలని కోరిన సిఎం

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రహోం మంత్రి అమితషాను బుధవారం రాత్రి 9.30-10గంటల ప్రాంతంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఢిలీలోని ఆయన నివాసగృహంలో కలుసుకున్నారు.ఈ రోజు మధ్యాహ్నం రెండు గంటల తరువాత విజయవాడ నుంచి విమానంలో బయలు దేరి 5గంటల తరువాత ఢిల్లీ విమానశ్రయానికి సిఎం జగన్ చేరుకున్నారు.వైకాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అక్కడ నుంచి సిఎం జగన్ తన జనపథ్ తన నివాసగృహానికి చేరుకున్నారు.

అక్కడ పార్లమెంటు సభ్యులతో కొన్ని వ్యూహాత్మక అంశాలపై చర్చించారు.అక్కడ నుంచి తన ముందుగా ఉన్న అపాయింట్ మెంట్‌ను అనుసరించి అమిత్‌షా నివాసగృహానికి సిఎం జగన్ చేరుకున్నారు. ఆయనను ప్రభుత్వం తరపున ఉచితరీతిన సత్కరించారు.అనంతరం ఆయనతో అర్ధ గంటపాటు సిఎం జగన్ భేటీ అయ్యారు. ≫2





BIG SAVINGS WAGONR ₹59 000* ALTO K10 ₹54 000* S-PRESSO ₹54 000* DZIRE ₹10 000* SWIFT ₹44 100* CELERIO ₹49 000* EECO ₹34 000*

Scan to know more. SMART FINANCE AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION ▸ Pre-approved loans ▸ Multiple financiers ▸ Custom generated loans ▸ Loan status tracking

WAGONR ALTO K10 S-PRESSO ERTIGA BREZZA DZIRE SWIFT CELERIO EECO

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange bonus, and ISL/ corporate offer (wherever applicable) on select models/ variants. Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms & Conditions apply. Creative visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the mirror is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Price applicable on the date of invoice shall be applicable. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st March 2023.



బుధవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద నిరసనదీక్షలో పాల్గొన్న బిసి సంఘ నేతలు

# బిసి కులగణన చేయకుంటే బిజెపికి ఇవే చివరి ఎన్నికలు

## జంతర్ మంతర్ వద్ద కదంతొక్కిన బిసిలు

### ఢిల్లీలో 'బిసి జనగణన దీక్ష'లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మేం ప్రధానిగా బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినే నియమించామని బిసిలంతా తమ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని గోబెల్ ప్రచారం చేస్తున్న భాజపా ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తొమిదేళ్లు కావస్తున్నా బిసిలకు చేసిన ఒక్క మంచి పనిలేదని, పైగా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడు తోందని బిసి సంక్షేమ సంఘం జాతీయఅధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిల ఓట్లతో గెలిచి బిసి కులగణన చేయని భాజపాకు బిసిలు ఎందుకు ఓట్లు వేయాలని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.. బుధవారం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జాతీయ జనగణనలో బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపి, తెలంగాణ రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో 'బిసి జనగణన దీక్ష'ను పెద్దఎత్తున నిర్వహించారు.. ఉదయం 10 గంటలకు తెదేపా పార్లమెంట్ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్, బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యుడు బిబి పాటిల్, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఏపి, తెలంగాణ అధ్యక్షులు కేసన శంకరరావు, కుల్కచర్ల శ్రీనివాసులకు పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు. తొలత జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. పార్లమెంట్ ప్రాతినిధ్యం ఉన్న ఇరవై రాజకీయ పార్టీలు ఉంటే కాంగ్రెస్, బిఆర్ఎస్, వైఎస్సార్సీ, టిడిపి పార్టీలు సహా 25 పార్టీలు బిసి కులగణనకు ఇప్పటికే మద్దతు తెలిపాయన్నారు. ఒక్క భాజపా మాత్రమే బిసికులగణను వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు మద్దతు ప్రకటించి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చటం బిజెపికే చెల్లిందన్నారు.

ప్రధాని మోడీ ఇప్పటికైనా బిసి కులగణన చేపట్టాలని, చేస్తే బిసిలకు ప్రధాని మరో మహాత్మా పూలే అవుతారని, చేయకుంటే 2024లో ఎన్నికలే బిజెపికి దేశంలో చివరి ఎన్నికలు కానున్నాయని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

**బిసిల పక్షాన పోరాటం: టిడిపి ఎంపి 'కనకమేడల'**
బిసికులగణనపై కేంద్ర ప్రభుత్వానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు లేఖ రాశారని, పార్లమెంట్ లోపల, పార్లమెంట్ వెలుపల టిడిపి పోరాడు తుందని టిడిపిఎంపి కనమేడల రవీంద్రకుమార్ అన్నారు. బిసి కులగణన ఉండేనే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. బిసిల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు.

**బిసి కులగణనను కేంద్రం చేసి తీరాల్సిందే: బిఆర్ఎస్ ఎంపి బిబి పాటిల్**
బిసి కులాలను దేశవ్యాప్తంగా చేపట్టాలంటూ మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తమ ప్రభుత్వం తీర్మానం చేసిందన్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా బిసిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బిఆర్ఎస్ ఎంపి, జహీరాబాద్ పార్లమెంట్‌సభ్యుడు బీబీ పాటిల్ అన్నారు. బిసిలకు మేలు చేయని ప్రధాని ఉన్న ఒక్కటే లేకున్నా ఒక్కటే అన్నారు.

**బిజెపి బిసి వ్యతిరేక పార్టీగా నిరూపించుకుంది: 'కేసన'**
బిసి డిమాండ్లను నెరవేర్చకుండా 60శాతం జనాభాను బిజెపి ప్రభుత్వం అణచివేస్తోందని, మండల్ ఉద్యమం నుంచి మొదలుకుని నేటి వరకు కూడా బిజెపి బిసిల పట్ల వైఖరి మార్చుకోవటం లేదని ఏపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు విమర్శించారు.. బిజెపి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బిజెపికి బిసిల సత్తా ఏంటో 2024 ఎన్నికల్లో చూపిస్తామని హెచ్చరించారు. కాగా బుధవారం నాడు జరిగిన దీక్షలో తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్, డాక్టర్ శేషయ్య గుర్రం, ద్వారకా శ్రీను, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యాంకుర్మా, బి.మని మంజరి, నరేష్ ప్రజాపతి, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం రాష్ట్రపతి భవన్ సందర్శనకు వచ్చిన దివ్యాంగ విద్యార్థులతో సంభాషిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అమిత్‌షాతో సీఎం జగన్ భేటీ

≫ రాష్ట్రాభ్యున్నతికి రాష్ట్రానికి సహకరించాలని సిఎం జగన్ అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు.రాష్ట్ర విభజనకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరారు.తెలంగాణా, ఏపి నడుమ ద్వైపాక్షికంశాల పరిష్కారం చేయాలన్నారు.తమకు గత ప్రభుత్వం తప్పిదం వలన తగ్గించిన రుణపరిమితిని పెంచాలని సిఎం జగన్ అమిత్‌షాను కోరారు.తమ రాష్ట్ర జీవనాడి పోలవరం విషయంలో సహకరించాలని కోరారు. సిఎం జగన్‌తో అర్ధగంటకుపైగా చర్చించిన అమిత్‌షా ముఖ్యమంత్రి జగన్ ప్రస్తావించిన అంశాలను పరిష్కరిస్తామన్నారు. ఏపిలో పరిపాలనంశాలపై అమిత్‌షా జగన్‌ను అభినందించారు.జాతీయ విద్యావిధానం ముసాయిదా ఏపిలో అమలు కావడం పట్ల అమిత్‌షా జగన్‌ను ప్రశంసించారు. కేంద్రం ఏపి పట్ల పూర్తి సానుకూల దృక్పథంతో ఆలోచిస్తుందని తెలిపారు.విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిఎం జగన్ అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు.అంతకు ముందు సిఎం జగన్, పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి..మిథున్‌రెడ్డి,లావు కృష్ణదేవరాయలుతో కలిసి నరేంద్రమోడీని కలిసారు.

# కొత్త సిట్ ఏర్పాటు

≫ పిటీషనర్ తులసమ్మతరుపు న్యాయవాదికేసులో ఏ5 నిందితునిగా వున్న ఆమె న్యాయవాది శివశంకర్ రెడ్డికి బెయిల్ మంజూరు అంశాన్ని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. వాదనలు విన్న తరువాత ఈ కేసు విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది.తిరిగి విచారణను ప్రారంభించిన సుప్రీం కోర్టు శివశంకర్ రెడ్డికి బెయిల్ నిరాకరించింది. సిబిఐ కొత్తసిట్‌ను ఏర్పాటు చేస్తామని సుప్రీం కోర్టుకు తెలియజేసింది. అత్యున్నత న్యాయస్థానం నూతనంగా ఏర్పాటుచేస్తే దర్యాప్తునకూడా ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌కు సిబిఐ డిఐజి కెఆర్ చౌరాసియా నేతృత్వం వహించనున్నారు.సిట్ బృందంలో ఎస్పీ వికాస్‌సింగ్, అడిషనల్ ఎస్పీ ముఖేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు ఎస్.శ్రీమతి, నవీన్‌పునియా, ఎస్ఐ అంకిత్‌యాదవ్‌లు ఉన్నారు.

# పోలవరానికి రూ. 826.18 కోట్లు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పనులకు చేసిన ఖర్చులో మరో రూ.826.18 కోట్లును కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసింది.కేంద్రం నుండి రాష్ట్రానికి రూ.2,581.88 కోట్లును నిధులు ప్రభుత్వం వ్యయం చేసింది.ఈ నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.సీఎం జగన్ ఈ నెల 15వ తేదిన ప్రధాని నరేంద్రమోడీని కలిసిన సందర్భంలో పోలవరం ప్రాజెక్ట్ సత్వరం పూర్తి చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. అంతేకాకుండా ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయడానికి రూ.10వేలకుపైగా అడ్‌హాక్ నిధులు కేటాయించాలని ప్రధానిని సీఎం జగన్ కోరారు.ప్రాజెక్టు కోసం రాష్ట్రం ఖర్చుచేసిన మొత్తం రూ.2,581.88 కోట్లను రీఎంబర్స్ చేయాలని ప్రధాని నరేంద్రమోడీతో సమావేశమైన ప్రతి సందర్భంలో సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు.

# గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ భేటీ

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ,హర్యానా గవర్నర్లు జస్టిస్ అబ్దుల్ నజీర్, బండారు దత్తాత్రేయ బుధవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ విజయవాడ రాజ్‌భవన్‌కు చేరుకోగానే ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ పుష్పగుచ్ఛ మందించి స్వాగతించారు.అనంతరం ఇరు రాష్ట్ర గవర్నర్‌లు తమ, తమ రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు.తమ రాష్ట్రంలో ఆయా వర్గాలకు అందుతున్న సంక్షేమం, వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి గవర్నర్ అబ్దుల్ నజీర్ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు వివరించారు. సమకాలీన అంశాల ప్రస్తావన ఇరువురి మధ్య భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. అత్యున్నత న్యాయవ్యవస్థ నుంచి బాధ్యతాయుతమైన గవర్నర్ పదవిని అలంకరించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఘనంగా సత్కరించారు. ఆయనకు ప్రత్యేక జ్ఞాపికను అందించారు.

ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల గవర్నర్లు జస్టిస్ అబ్దుల్ నజీర్, బండారు దత్తాత్రేయులు తెలుగు రాష్ట్రాల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. పరిపాలన పరంగాను,నైతిక విలువల పరిరక్షణలో ఆదర్శనీయుడైన శ్రీరాముడు అందరికి స్ఫూర్తిదాయకమన్నారు.శ్రీసీతారాములను భారత ప్రజలు ఆదర్శ దంపతులుగా అభిమానించి, ఆరాధిస్తారని వారు వ్యాఖ్యానించారు.

## గవర్నర్, ముఖ్యమంత్రి శ్రీరామనవమి శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీరామనవమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిలు వేర్వేరు ప్రకటనల్లో శుభాకాంక్షలు తెలిపారు. ధర్మం,దైవిక సూత్రాలకు అనుగుణంగా మానవులు తమ జీవితాన్ని ఎలా సార్ధకం చేసుకోవాలన్న విషయాన్ని శ్రీరాముడు తన జీవనం ద్వారా మనకు తెలిపారని రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు..రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మం,ప్రేమ,సత్యంతో కూడిన జీవితాన్ని గడపటానికి శ్రీరాముడు మనకు మార్గదర్శకుడయ్యారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ట్వీటరు ద్వారా రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.ఒక ఆదర్శనీయమైన వ్యక్తిత్వంతో శ్రీరాముడు సుపరిపాలనను ప్రజలకు అందించారన్నారు. అందుకే ఆయన ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచారన్నారు.

ప్రజలు సంతోషంతో శ్రీరామనవమిని జరుపుకోవాలన్నారు.ఈ వేడుకలు ప్రజల మధ్య మానవీయ సంబంధాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తాయన్నారు. ప్రజలంతా సిరిసంపదలతో, సుఖసంతోషాలతోఉంటే అది రామరాజ్యమని విశ్వసిస్తామన్నారు. మహాత్మాగాంధీకూడా స్వాతంత్ర్యానంతరం భారతదేశం రామరాజ్యంగా విలసిల్లాలని భావించారన్నారు. శ్రీరాముడు, కరుణ, సౌమ్యత, దయ, చిత్తశుద్ధిల స్వరూపంగా నిలుస్తారన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:29/03/23

| DAY - SINGAM SERIES Dr No:180 | DAY - KUIL SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.100000/- 764191 | 1st Prize Rs.100000/- 125468 |
| 2nd Prize Rs.7000/- 83795 | 2nd Prize Rs.7000/- 81422 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17516 19161 36823 41205 46211 | 17292 29440 31863 40838 42563 |
| 51240 59063 65604 89735 93392 | 59513 65845 81947 91324 95950 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0377 1720 2159 4638 5060 5475 6664 | 0454 0812 1445 4711 5613 6398 6876 |
| 7133 8571 9363 | 7710 8756 9356 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2139 4112 4620 5603 5932 6539 8304 | 0209 1043 1485 5377 6885 7201 7794 |
| 9139 9144 9946 | 8573 9163 9991 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1962 3534 4605 6281 7914 9043 | 0023 1391 3465 4623 6587 7576 8945 |
| 0125 1985 3578 4703 6360 8020 9050 | 0049 1503 3499 4675 6714 7633 8995 |
| 0275 1999 3680 4721 6412 8038 9142 | 0070 1585 3678 4679 6717 7689 9035 |
| 0292 2059 3742 5038 6766 8147 9286 | 0151 1909 3766 4798 7000 7932 9170 |
| 0306 2148 3805 5077 6852 8291 9534 | 0210 1984 3852 5344 7026 8291 9184 |
| 0320 2185 3814 5162 6855 8301 9552 | 0422 1992 3884 5430 7035 8311 9262 |
| 0351 2387 3894 5166 6892 8318 9577 | 0768 2376 4084 5509 7084 8318 9328 |
| 0699 2622 4030 5201 6908 8338 9862 | 0819 2391 4201 5716 7159 8424 9390 |
| 0930 2850 4078 5627 6974 8475 9929 | 0985 2443 4348 5781 7181 8431 9398 |
| 0944 2871 4139 5710 7095 8490 9978 | 0995 2454 4402 5855 7206 8450 9648 |
| 0999 2909 4182 5713 7190 8559 | 1002 2579 4426 6163 7301 8586 |
| 1104 3051 4319 5806 7288 8599 | 1028 2662 4512 6304 7462 8733 |
| 1430 3166 4326 5872 7561 8612 | 1102 2802 4533 6438 7476 8769 |
| 1571 3278 4382 6162 7813 8646 | 1248 2852 4561 6500 7478 8857 |
| 1584 3281 4400 6202 7866 8767 | 1327 2994 4576 6506 7550 8939 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:29/03/23

| DAY - ROSA SERIES Dr No:180 | DAY - DEAR SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.100000/- 569689 | 1st Prize Rs.100000/- 169752 |
| 2nd Prize Rs.7000/- 60318 | 2nd Prize Rs.7000/- 43950 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16804 43643 44038 45199 54220 | 19708 20390 22379 25841 29299 |
| 54850 60756 63543 89301 90538 | 43547 55797 61318 79726 83368 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0252 0437 0563 1876 3384 3453 5672 | 0602 1991 1997 3646 4185 6173 6871 |
| 6079 8420 9784 | 7570 7947 9331 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0178 2454 2823 3976 7662 8761 8819 | 0494 1621 2781 2869 3946 4139 4285 |
| 8852 9843 9857 | 7048 7539 7629 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1351 3177 5156 6591 7824 9207 | 0051 1348 2332 3907 5172 6751 8493 |
| 0140 1555 3207 5182 6594 7898 9313 | 0093 1390 2884 3992 5426 6890 8518 |
| 0360 1575 3213 5309 6790 8418 9324 | 0272 1480 2928 4076 5488 6919 8829 |
| 0505 1854 3527 5346 6793 8426 9558 | 0277 1499 2978 4121 5616 6966 8910 |
| 0678 1991 3540 5433 7106 8464 9598 | 0321 1535 2984 4142 6026 7023 8962 |
| 0773 2135 3703 5550 7154 8477 9666 | 0489 1547 3001 4186 6067 7170 9044 |
| 0793 2178 3711 5673 7548 8516 9773 | 0504 1661 3059 4189 6107 7193 9430 |
| 0865 2477 3904 5802 7566 8568 9846 | 0523 1731 3197 4243 6118 7253 9507 |
| 0913 2517 3918 6135 7596 8697 9981 | 0614 1895 3219 4306 6161 7289 9760 |
| 1133 2613 4159 6208 7650 8775 9983 | 0742 1937 3224 4519 6288 7354 9914 |
| 1156 2677 4249 6231 7686 8855 | 0858 1947 3240 4580 6405 7412 |
| 1188 2723 4491 6237 7692 8968 | 0883 1961 3253 4923 6445 7567 |
| 1233 2862 4493 6248 7728 9026 | 1084 2064 3568 4953 6472 7837 |
| 1248 2930 4843 6280 7737 9172 | 1132 2229 3734 5088 6491 7873 |
| 1319 3061 5141 6290 7823 9199 | 1166 2237 3796 5142 6715 8120 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:29/03/23

| DAY - THANGAM SERIES Dr No:180 | DAY - VAIRAM SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.100000/- 486937 | 1st Prize Rs.50000/- 229376 |
| 2nd Prize Rs.7000/- 49882 | 2nd Prize Rs.7000/- 72784 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03686 14205 14586 23421 24529 | 01019 01728 17295 17885 35167 |
| 29406 41667 59849 76125 78604 | 39411 64085 74139 80480 90106 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1248 1566 2050 2142 2212 3992 4942 | 1743 2470 3088 3846 4292 4624 6151 |
| 8327 8951 9834 | 8331 8979 9165 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0422 2006 2466 2967 4154 4794 6475 | 2214 2745 4715 4804 5277 5308 5951 |
| 6619 7127 9818 | 6436 7521 7888 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0216 1742 3098 4920 6080 7301 8457 | 0027 1052 2849 4178 5601 7031 8644 |
| 0299 1761 3274 5013 6337 7473 8546 | 0040 1285 2891 4215 5615 7077 8662 |
| 0394 1827 3288 5244 6347 7547 8764 | 0062 1291 2994 4257 5783 7111 8907 |
| 0530 1937 3383 5331 6448 7552 8863 | 0490 1311 3005 4328 5839 7174 9205 |
| 0531 1987 3532 5363 6496 7594 8944 | 0492 1429 3121 4457 6117 7241 9251 |
| 0532 2004 3592 5476 6554 7640 8956 | 0580 1469 3166 4566 6236 7663 9322 |
| 0697 2066 3713 5479 6588 7785 9298 | 0832 1528 3291 4648 6270 7710 9370 |
| 1017 2078 3720 5527 6591 8002 9626 | 0860 1823 3543 4835 6311 7782 9625 |
| 1030 2191 4053 5602 6646 8027 9684 | 0861 1838 3648 4887 6388 7785 9841 |
| 1197 2271 4097 5633 6705 8050 9810 | 0916 1947 3769 4898 6435 7847 9956 |
| 1280 2337 4208 5702 6876 8111 | 0928 2096 3830 4919 6442 7889 |
| 1366 2498 4234 5816 6898 8144 | 0980 2098 3852 5007 6713 8054 |
| 1470 2654 4337 5924 6986 8298 | 0982 2122 4059 5386 6860 8157 |
| 1534 2749 4461 5973 7079 8408 | 1008 2228 4107 5405 6883 8458 |
| 1636 2936 4878 5998 7233 8435 | 1014 2369 4135 5573 6979 8487 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:29/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:180 | DAY - MANI SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.50000/- 572749 | 1st Prize Rs.50000/- 249861 |
| 2nd Prize Rs.7000/- 62062 | 2nd Prize Rs.7000/- 45694 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00672 00781 15844 15944 17350 | 05082 06985 08419 23696 28280 |
| 38115 52913 60783 64086 94995 | 38038 43794 69458 78952 86481 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1067 1805 2055 2141 3492 4966 5284 | 2874 3814 4027 4269 5124 5779 8561 |
| 6758 8524 9917 | 8909 9413 9607 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1089 2010 4629 5171 5601 6113 7035 | 1646 1754 1865 2182 3071 3884 6795 |
| 7287 8526 9665 | 6990 9193 9913 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0003 1844 2755 4484 6145 8062 9259 | 0046 1185 3248 4343 5291 6661 9190 |
| 0037 1849 2935 4524 6177 8065 9417 | 0178 1267 3274 4358 5426 6892 9229 |
| 0053 1900 3210 4693 6216 8180 9421 | 0247 1283 3369 4429 5446 6896 9231 |
| 0110 1929 3356 4703 6227 8187 9422 | 0322 1332 3419 4507 5455 7143 9313 |
| 0341 1937 3394 4746 6576 8377 9458 | 0326 1430 3514 4576 5707 7161 9336 |
| 0466 1995 3419 4903 6661 8453 9720 | 0362 1432 3707 4583 5797 7174 9389 |
| 1000 2118 3523 4946 6980 8584 9725 | 0571 1471 3718 4587 5832 7359 9723 |
| 1032 2136 3668 5115 7061 8726 9741 | 0596 1570 3780 4705 5845 7373 9838 |
| 1184 2165 3903 5117 7208 8856 9856 | 0650 1674 3801 4813 5892 7498 9864 |
| 1192 2204 3978 5386 7292 8899 9892 | 0695 1859 3856 4840 6079 7738 9907 |
| 1508 2242 4155 5413 7304 8911 | 0870 2030 3889 4946 6099 7908 |
| 1713 2265 4188 5671 7475 8943 | 0937 2302 3934 4954 6322 7998 |
| 1725 2294 4262 5908 7590 9130 | 0967 2388 3987 5193 6439 8157 |
| 1745 2583 4322 5985 7785 9138 | 1106 2485 4039 5228 6478 8244 |
| 1789 2750 4476 6035 7875 9258 | 1144 3017 4051 5290 6492 9079 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:29/03/23

| DAY - KUMARAN SERIES Dr No:180 | DAY - VISHNU SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.50000/- 173185 | 1st Prize Rs.50000/- 457648 |
| 2nd Prize Rs.7000/- 28236 | 2nd Prize Rs.7000/- 67357 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 27048 27717 48569 53734 59442 | 16415 30561 47022 47940 60545 |
| 67292 82769 87452 88415 91659 | 60888 63380 76882 87682 94122 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0184 0399 0511 0625 4197 6830 6992 | 1440 3119 3779 4615 4720 6193 7258 |
| 7835 8963 9952 | 8204 8470 8473 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0763 2626 2713 3268 4697 6620 7026 | 1382 1392 2423 2756 2822 3559 4138 |
| 8095 8218 8451 | 8147 8730 9407 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0178 1429 2780 4494 5571 7419 8993 | 0061 1781 3227 4409 5587 7510 8443 |
| 0230 1523 2806 4513 5713 7594 9179 | 0128 1788 3275 4427 5721 7618 8550 |
| 0261 1963 2961 4776 5992 7750 9219 | 0564 1826 3533 4461 5842 7650 8624 |
| 0286 2032 3220 4789 6085 7801 9327 | 0709 1839 3633 4485 5847 7747 8884 |
| 0312 2096 3229 4801 6106 7803 9566 | 0917 1858 3705 4766 6131 7885 9215 |
| 0440 2107 3236 4831 6187 7897 9607 | 1091 2081 3844 4793 6153 7895 9284 |
| 0483 2221 3239 4884 6528 7939 9677 | 1101 2219 3858 4858 6238 7958 9620 |
| 0530 2233 3299 4958 6605 7957 9893 | 1110 2348 3955 4871 6504 8018 9696 |
| 0567 2453 3321 5018 6837 8161 9955 | 1150 2537 3968 4893 6601 8042 9917 |
| 0880 2469 3435 5088 6873 8163 9963 | 1190 2697 3993 5023 6914 8122 9930 |
| 0984 2551 3696 5236 6879 8347 | 1391 2725 4018 5163 6926 8178 |
| 1251 2638 3746 5327 6895 8417 | 1494 2783 4019 5181 7048 8189 |
| 1298 2683 3831 5488 6917 8554 | 1548 3126 4121 5333 7063 8244 |
| 1332 2715 4057 5498 7049 8743 | 1596 3187 4227 5362 7407 8341 |
| 1383 2733 4086 5554 7375 8842 | 1703 3192 4351 5440 7433 8435 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:29/03/23

| SWARNALAXMI SERIES Dr No:180 | DAY - LION SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.50000/- 396625 | 1st Prize Rs.50000/- 984456 |
| 2nd Prize Rs.7000/- 57856 | 2nd Prize Rs.7000/- 39665 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13569 24630 33689 45795 58294 | 14628 24779 34763 48796 53178 |
| 62451 70745 84648 93473 94642 | 68413 69923 73434 84305 91472 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0212 1357 1729 2640 4091 4870 5333 | 1944 3735 4284 4973 5069 6538 7193 |
| 6626 8188 9388 | 7886 8349 9497 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1483 4250 5051 5995 6330 6758 7771 | 1205 2643 3625 4444 5580 6271 7066 |
| 7963 8152 9623 | 8259 8601 8883 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1767 2546 3417 5634 7314 9160 | 0117 1345 2497 4410 5957 7973 9178 |
| 0100 1791 2602 3659 5725 7321 9298 | 0118 1349 2538 4448 6291 8113 9274 |
| 0563 1795 2674 3853 5791 7392 9355 | 0162 1441 2773 4597 6299 8135 9426 |
| 0742 1829 2878 4049 6032 7397 9379 | 0225 1508 2786 4627 6420 8203 9475 |
| 0749 1901 2882 4068 6256 7423 9478 | 0337 1670 2962 4824 6558 8218 9541 |
| 0840 1956 2971 4192 6268 7706 9618 | 0567 1727 3204 4829 6766 8299 9559 |
| 1005 1985 3119 4391 6326 7804 9701 | 0620 1842 3449 4884 6809 8393 9696 |
| 1035 2002 3147 4451 6502 7961 9737 | 0776 1947 3537 4896 6832 8457 9712 |
| 1131 2042 3151 4453 6523 8443 9811 | 0870 1990 3742 5272 6864 8695 9784 |
| 1162 2054 3159 4510 6571 8445 9866 | 0902 2034 3862 5310 6945 8696 9808 |
| 1231 2270 3193 4941 6852 8578 | 0955 2060 3888 5422 7395 8782 |
| 1363 2297 3234 5115 6868 8965 | 1035 2065 3932 5470 7485 8789 |
| 1365 2339 3338 5131 6943 8981 | 1149 2108 3973 5787 7509 8997 |
| 1376 2364 3359 5348 7231 8996 | 1193 2239 3992 5791 7529 9043 |
| 1614 2391 3365 5539 7307 8997 | 1240 2257 4389 5823 7740 9123 |

# లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై అనర్హత ఎత్తివేత



**తిరువనంతపురం, మార్చి 29:** లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై లోక్ సభ సెక్రటేరియల్ అనర్హత ఎత్తివేసింది. ఆయనపై అనర్హతను ఉపసంహరించుకుంటున్నట్లు, ఆయన సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తున్నట్లు లోక్‌సభ సెక్రటేరియట్ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. తన అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టు కోర్టులో విచారణ జరుగుతుండగానే ఈ నోటిఫికేషన్ రావడం విశేషం. మహ్మద్ ఫైజల్ 2009లో కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ సలీహ్‌పై దాడి చేశారని కేసు నమోదు అయింది. ఈ కేసులో జనవరి 10న లక్షద్వీప్ ఫైజల్‌ను కవరత్తి సెషన్స్ కోర్టు దోషిగా తేల్చడంతో పాటు 10 యేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో అతనిపై లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేసింది. కరవత్తీ కోర్టు తీర్పుపై మహ్మద్ ఫైజల్ కేరళ హైకోర్టును ఆశ్రయించారు. కేరళ హైకోర్టు సెషన్స్ కోర్టు తీర్పు అమలును నిలిపివేస్తూ ఆదేశాలు జారీచేసింది. కేరళ హైకోర్టు స్టే విధించిన తర్వాత కూడా లోక్ సభ సెక్రటేరియట్ అనర్హతను ఎత్తివేయలేదు. దీంతో ఫైజల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ పిటిషన్‌పై బుధవారం సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరపనున్న నేపథ్యంలో ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరించడం విశేషం. కాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వ అనర్హతపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగుతున్న సమయంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. రాహుల్ గాంధీ కేసులో ఇది ప్రభావం చూపించనుంది.

# రాజ్యసభ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ సభ్యుడిగా విజయసాయి



**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వి.విజయసాయిరెడ్డికి మరో గౌరవం లభించింది. రాజ్యసభ సభ్యుడిగా తనదైన శైలిలో ఆకట్టుకుంటున్న విజయసాయిరెడ్డి కీలక పదవి లభించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డికి రాజ్యసభ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీలో స్థానం లభించింది. రాజ్యసభ పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటి ఎన్నిక మంగళవారం జరిగింది. 2023 మే 1 నుంచి 2024 ఏప్రిల్ 30 వరకూ ఈ పదవీ కాలం ఉంటుంది. ఈ రెండు కమిటీల్లోనూ తెలుగు ఎంపీలకే అవకాశం దక్కంది పబ్లిక్ అండర్‌టెకింగ్స్ కమిటీ సభ్యుడిగా విజయసాయిరెడ్డి ఎన్నిక కాగా పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సభ్యుడిగా డాక్టర్ కె.లక్ష్మణ్ చోటు దక్కించుకున్నారు.

# ఇంటినుంచే ఓటు : ఇసి

≫ వెల్లడించారు. వందేళ్లుపైబడిన ఓటర్లు ఎక్కువగా ఉన్న రాష్ట్రం కర్ణాటకయేనని ఆయన ప్రకటించారు. ఎన్నికల సంఘం తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఈ కార్యాచరణవల్ల రాష్ట్రంలోని 12.15 లక్షలమంది వృద్ధులు, 5.6 లక్షలమంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగుతుంది. కర్ణాటకలో ప్రస్తుతం 5.21 కోట్ల మంది ఓటర్లున్నారు. వీరిలోపురుషులు 2.62 కోట్లు, మహిళలు 2.59 కోట్లు ఉన్నారు. మొత్తం 58,282 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. ఎన్నికలకు సంబంధించి వచ్చేనెల 13న గెజిట్ నోటిఫికేషన్ వెలువడుతుంది. ఏప్రిల్ 20నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. కాగా బుధవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది.

# అసెంబ్లీ ఎన్నికలు

≫ న్నారు. మే 10వ తేదీన పోలింగ్ జరగనుంది. మే 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ఎన్నికలకు ఏప్రిల్ 13న గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఏప్రిల్ 20 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. బుధవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. రాష్ట్రంలో మొత్తం 5.21 కోట్ల మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2.62 కోట్లు, మహిళలు 2.59 కోట్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు మొత్తం 58,282 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎన్నికల్లో ఈసీ తొలిసారిగా ఓటు ఫ్రమ్ హోం సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. 80యేళ్ల పైబడిని వృద్ధులు, అంగవైకల్యంతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ఇంటి నుంచే ఓటు వేయొచ్చని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇసి) రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో మొత్తం 12.15 లక్షల మంది వృద్ధులు, 5.6 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగనుంది. ఈ సందర్భంగా సిఇసి రాజీవ్ కుమార్ ఓ ఆసక్తికర విషయం వెల్లడించారు. రాష్ట్రంలో 16,976 మంది 100 యేళ్ల పైబడిన ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. శతాధిక వయసు గల ఓటర్లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం కర్ణాటకనే కావడం విశేషం. కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రస్తుత శాసనసభ గడువు మే 25వ తేదీతో ముగియనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో బిజెపి సంఖ్యాబలం 119గా ఉండగా, కాంగ్రెస్‌కు 75, జెడిఎస్‌కు 28 మంది ఎమ్మెల్యేలున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి వ్యూహాలు రచిస్తుండగా, రాష్ట్రాన్ని తిరిగి తమ చేతుల్లోకి తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ విశ్వప్రయత్నాలు చేస్తోంది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్న విషయం విదితమే. ఆ ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీ రాకపోవడంతో మొదట బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే బలనిరూపణలో విఫలమవడంతో మూడు రోజులకే యడ్డీ దిగిపోయారు.

## వారం - వర్జ్యం

**30-3-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తె ఉత్తరాభాద్ర
నవమి రా.11-41; పునర్వసు రా.11-20
వర్జ్యం ఉ.10-09 ల 11-54
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధర్మ రక్షణ కోసం పాటుపడతారు. క్రయ-విక్రయాలు ఆశాజనకం.

**వృషభం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు లాభం.

**మిథునం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**సింహం:** దేవాలయాలు సందర్శిస్తారు. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** రుణాలు తీరుస్తారు. సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మకరం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం, ఆచి తూచి మాట్లాడటం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రూ.30కోట్ల విదేశీకరెన్సీ డిపాజిట్‌కు గ్రీన్‌సిగ్నల్!

## వెంకన్న భక్తుల విమర్శలతో ఎఫ్‌సిఆర్‌ఎ లైసెన్స్ రెన్యూవల్‌కు ఆంక్షలతో అనుమతి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కోట్లాదిమంది హిందూ భక్తుల ఇష్టదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి విదేశీ భక్తులు విరాళాల రూపంలో అందించిన కానుకల డిపాజిట్ విషయంలో కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో, వెంకన్న భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో చివరకు కేంద్రప్రభుత్వం వెనుకడుగు వేసింది. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు 3కోట్ల రూపాయల జరిమానానగదు ఇప్పటికే చెల్లించిన విషయం విదితమే. అయితే టిటిడి వద్ద నిల్వఉన్న 30కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీని ఎస్‌బిఐలో డిపాజిట్ చేసుకోని విషయంపై ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్రమాజీ మంత్రి జైరామ్‌రమేష్ ట్వీట్‌తో కేంద్రప్రభుత్వ తీరుపై గోవిందుని భక్తులు తీవ్రస్థాయిలో విమర్శలు,ఆరోపణలు గుప్పించారు. దీంతో తాజాగా బుధవారం కేంద్రం వెనక్కుతగ్గింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఎఆర్‌ఏ) లైసెన్స్‌ను టిటిడి రెన్యూవల్ చేయడానికి అనుమతి నిచ్చింది. అయినా కొన్ని ఆంక్షలను కొనసాగించా లని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కలియుగ ప్రత్యక్షదైం ...హిందువుల పవిత్రమైన దేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి దేశంలోని భక్తులే గాక విదేశాల్లో స్థిరపడిన భక్తులు స్వయంగా తిరుమలకు రాలేని వాళ్ల తమ మొక్కుబడుల్లో భాగంగా విరాళాలను కానుకల రూపంలో ఆన్ లైన్‌లో, ఈ హుండీ ద్వారా పెద్దమొత్తంలో చెల్లించారు. ఇలా సుమారు 30కోట్ల రూపాయల వరకు విదేశీ కరెన్సీ టిటిడి ఖజానాలో పేరుకుపోయింది. ఈ కరెన్సీని టిటిడి ఖాతావున్న ఎస్‌బిఐలో డిపాజిట్ చేయడానికి ఎఫ్‌సిఆర్‌ఏ చట్టం క్రింద జారీచేసిన లైసెన్స్‌ను టిటిడి రెన్యూవల్ చేసుకోవాలి. అయితే 2020లో కరోనా వైరస్ తీవ్ర తతో లైసెన్స్ రెన్యూవల్ విషయం పట్టించుకోలేదు. ఈ కరెన్సీని డిపాజిట్ చేయడానికి టిటిడికి ఆర్‌బిఐ 3కోట్ల రూపాయలు జరిమానా విధించడం, టిటిడి చెల్లించడం జరిగిపోయింది.

కానీ విదేశీ కరెన్సీ డిపాజిట్ చేసే వీలు కలగలేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు చెలరేగాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్‌రమేష్ ట్వీట్‌తో హాల్ చల్ చేసింది. ఈ విషయంపై వెంకన్న భక్తుల నుంచేగాక టిటిడి వర్గాల నుంచి కూడా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో కేంద్రప్రభుత్వం వెనక్కు తగ్గింది. ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను రెన్యూవల్ చేయించుకో వడానికి టిటిడికి అనుమతినిచ్చింది. అలాగే టిటిడి వద్ద నిల్వవున్న 30కోట్ల విదేశీ కరెన్సీని ఎస్‌బిఐలో డిపాజిట్ చేసుకునే వెసలు బాటు కల్పించింది. అయినా కొన్ని ఆంక్షలు మాత్రం కొనసాగించింది. విదేశాలనుంచి ధార్మికసంస్థ తిరు మల తిరుపతి దేవస్థానానికి విరాళాలు అందించే దాతలు, భక్తుల వివరాలను తమకు తెలియజేయాల్సిందేనని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే భక్తులు ఎవరు, ఏ మేరకు విదేశీ కరెన్సీని ఈహుండీలో వేశారనేది ఎలా తెలుస్తుందనే వాదన టిటిడిలో వినిపిస్తోంది.



## ఎస్వీ ఆయుర్వేద కళాశాలకు మూడు ఐఎస్ఒ సర్టిఫికెట్లు

### ఉత్తమ విధానాలు అమలులో భేష్

**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోని తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద వైద్యకళాశాలకు మూడు ఐఎస్ఒ సర్టిఫికెట్లు లభించాయి. ఆయుర్వేద కళాశాలలో విద్యుత్ పొదుపుచేసినందుకు,కళాశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు, కళాశాల నిర్వహణలో ఉత్తమ విధానాలు అమలుచేస్తున్నందుకు మూడు విభాగాలకు ఐఎస్ఒ సర్టిఫికెట్లు లభించాయి. ఈ సర్టిఫికెట్లను బుధవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి నుంచి ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీ కృష్ణ, అధ్యాపకులను, సిబ్బందిని ఇఒ అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరం, ఐఎస్ఒ ప్రతినిధులు శివయ్య,మౌళిక పాల్గొన్నారు. అలాగే ఎస్వీబిసి నిర్వహణలో ఉత్తమ విధానాలు అమలుచేస్తున్నందుకు ఐఎస్ఒ సర్టిఫికెట్ లభించింది. ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్ ఈ సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

## దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై మెమొరాండం!

### న్యాయమైన కోర్కెలు తీర్చాలని విజ్ఞప్తి

**తిరుమల, మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల, తిరుపతిలో వివిధ విభాగాలలో పలురకాలుగా విధులు నిర్వహిస్తున్న వేలాదిమంది శాశ్వత ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగసంఘాల నాయకులు కోరుతున్నారు. న్యాయమైన కోర్కెలు తీర్చాలని విజ్ఞప్తి చేస్తూ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి బుధవారం టిటిడి జనరల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.మునివెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, కోశాధికారి ఎల్ఎన్‌వి రవికుమార్, సభ్యులు వినతి పత్రం సమర్పించారు. టిటిడిలో అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అన్ని కేడర్‌లో రెండు సంవత్సరాల నుంచి పదోన్నతులు నిలిచిపోయాయని, దీన్ని త్వరితగతిన పరిశీలించి పదోన్నతులు కల్పించాలని, నగదు రహిత వైద్య సేవలకు స్విమ్స్ తరహాలో వెలుపల కార్పొరేట్ ఆస్పత్రులులోనూ ఓపిఇప్పించాలని, వైద్యం చేయించుకున్న ఉద్యోగులకు త్వరితగతిన రీఎంబర్స్ మెంట్ ఇప్పించాలని, 3లక్షలు రూపా యలు ఉన్న నగదు రహిత వైద్యంను 5లక్షలకు పెంచాలని, తిరుపతిలో స్విమ్స్ ఆస్పత్రిగాక మరో రెండు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను టిటిడి యాజమాన్యం గుర్తించి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకురావాలని,తిరుమల తిరుపతిలో వసతి కల్పనవిభాగంలో విధులు నిర్వహించే ఉద్యోగులు, ఎగ్జిక్యూటివ్‌లైన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సంవత్సరానికి 35రోజులు సిఎల్ ఇప్పించాలని, టిటిడిలో 1060ను అమెండ్‌మెంట్ చేయాలని పేర్కొన్నారు.

## అన్నారాంబాబు వ్యాఖ్యలు వందశాతం తప్పు

### -మంత్రి అంబటి అసహనం

**తిరుమల, మార్చి 29ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వెంకన్న దర్శనానికి అదనపు టిక్కెట్లు కావాలని టిటిడిని కోరితే ఇస్తారని,అంతేగానీ టిటిడిపై విమర్శలు చేయడం మంచిదికాదని వైసిపి ఎమ్మెల్యే అన్నారాంబాబు వ్యాఖ్యలకు ఆ పార్టీ మంత్రి అంబటిరాంబాబు కౌంటర్ ఇచ్చారు. అన్నారాంబాబు ఎమ్మెల్యేగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఇటీవల అన్నారాంబాబు టిటిడి తీరుపై వ్యాఖ్యలు చేయడం వందశాతం తప్పుఅని మంత్రి పేర్కొన్నారు. మంత్రి అంబటి రాంబాబు బుధవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి ఉదయం విఐపి బ్రేక్‌దర్శనం కల్పించారు.

## ఏప్రిల్ 3నుంచి మలయప్ప వసంతోత్సవాలు

### 4న ఉదయం స్వర్ణరథం

### ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామికి రానున్న ఏప్రిల్3వతేదీ సోమవారం నుంచి 5వతేదీ బుధవారం వరకు మూడురోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేలాగా ఆలయానికి పశ్చిమాన ఉన్న వసంత మండపంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. 3వతేదీ ఉదయం 7గంటలకు శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి నాలుగు మాఢవీధులలో ఊరేగుతూ వసంత మండపానికి చేరుకుంటారు. ఇక్కడ వసంతోత్సవ నివేదనలు పూర్తయిన తరువాత తిరిగి ఉత్సవమూర్తులు ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు ఏప్రిల్ 4వతేదీ ఉభయదేవేరులతోకలిసి స్వామివారు ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాఢవీధులలో ఊరేగుతారు. అనంతరంవసంతమండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 5వతేదీ శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామితో బాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణీ సమేత కృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగిసాయంత్రం ఆలయానికి చేరుకుంటారు. ఈమూడురోజులు ప్రతిరోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు పాలు,తేనె, పెరుగు, చందనం, పసుపు, కొబ్బరిజలంతో స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6గంటల నుంచి 6.30గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వసంతోత్సవంలో వసంతమండపాన్ని సహజసిద్ధ ప్రకృతివనంగా తీర్చిదిద్దడంతోబాటు సుగంధపుష్పాలు, పండ్లు నివేదిస్తారు. ఈ ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో 4వతేదీ మంగళవారం అష్టదళపాదపద్మారాధన, 3వతేదీ నుంచి 5వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. ఇప్పటికే 300 రూపాయలు టిక్కెట్లను గృహస్థభక్తులకు టిటిడి జారీచేసింది.

## సాంకేతిక నైపుణ్యాలతో వ్యవసాయ రంగాభివృద్ధికి కృషి

### ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ విష్ణువర్ధన్‌రెడ్డి


**సచివాలయం, మార్చి29, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో సాంకేతిక, పరిశోధనాత్మకమైన నైపుణ్యా లను అందించేందుకు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విద్యాలయం కృషి చేస్తుందని వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యా విధానానికి అందించే సహకారం ద్వారా ఇప్పటికే విశ్వవిద్యాలయంలో అన్ని రకాల పరిశోధనా కేంద్రాలు, సాంకేతిక వ్యవ సాయ పరికరాలు అత్యాధునిక మేలి రకం వంగడాల అభివృద్ధి చేస్తున్నామని తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలకు అవసరమైన విత్తనాలు, పరికాలు, ఎరువులు, పురుగుమందులు వాడకం సంబంధించి కూడా రైతులకు శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తూ వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పండించిన పంటలకు నిల్వ చేసే విధానాలపై కూడా పరిశోధనలు జరుగు తున్నాయని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గిడ్డంగుల నిర్మాణాలకు ప్రాంతాల వారీగా, జిల్లాల వారీగా నిధులు కేటాయించిందని తెలిపారు. పంటల దిగుబడి, నాణ్యత, మార్కెటింగ్ తదితర అంశాలపై వ్యవసాయం విశ్వవిద్యాలయం ద్వారా పలు దేశాల్లో పర్యటించి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వ్యవసాయభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయ విద్యను అందిస్తూ శాస్త్రవేత్తలకు పూర్తి సహకారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో పరిశోధనా, నైపుణ్యాభి వృద్ధికి సంబంధించిన పలు భవనాలను వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్మించిందని అన్నారు. పొలంబడి ద్వారా



రాష్ట్రంలోనిరైతాంగానికి పంటలు, పెట్టుబడులు, దిగుబడులు అమ్మకాలకు సంబంధించి అధికారులద్వారా శిక్షణ ఇస్తున్నా మన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో దేశంలోనే ఎపి ముందు ఉంటుందని దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉందని ఈ దిశగా శాస్త్ర సాంకేతిక, నైపుణ్య పరిశోధనలను, మెరుగు పరుచుకోవడంలో ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయం ముందుండేలాచర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

## మహావిష్ణువు ఏడవ అవతారమే 'శ్రీరాముడు'

### నేడు శ్రీరామనవమి



**తొట్టంబేడు, మార్చి 29 ప్రభాతవార్త:** శ్రీరామనవమి హిందూవులకు ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారం నాడు పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మద్యాహ్నం 12గంటల సమయంలో త్రేతాయుగంలో జన్మించాడు. ఈరోజునే ప్రతి ఒక్కరు శ్రీరామనవమి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. పద్నాలుగు సంవత్సరాలు అరణ్యవాసం, రావణసంహారం తర్వాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమినాడే జరిగిందని ప్రజల విశ్వాసం. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది. ఈ మహాపర్వదినాన తెలంగాణాలోని భద్రాచలంలో సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారు. రామయణంలో అయోధ్యకు రాజైన దశరధుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. ఆయనకు ఉన్న భాద అంతా సంతానం గురించే. సంతానం లేకపోతే రాజ్యానికి వారసులు ఉండరని. అప్పుడు వశిష్ట మహాముని దశరధమహారాజుకు పుత్రకామేష్టి యాగం చేయమని సలహాఇచ్చాడు. రుష్యశృంగ మహామునికి యజ్ఞాన్ని నిర్వహించే బాధ్యతను అప్పజెప్పమన్నాడు. వెంటనే దశరధుడు ఆయన ఆశ్రమానికి వెళ్లి ఆయనను తన వెంట అయోధ్యకు తీసుకుని వస్తాడు. ఆ యజ్ఞానికి తృప్తి చెందిన అగ్ని దేవుడు పాయసంతో నిండిన ఓపాత్రను దశరధుడికి ఇచ్చి భార్యలకు ఇవ్వమన్నాడు. దశరధుడు అందులో సగభాగం మొదటిభార్య కౌసల్యకూ, రెండోసగ భాగం చిన్నభార్యయైన కైకేయికి ఇచ్చాడు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్యయైన సుమిత్రకు ఇచ్చాడు. కొద్దికాలానికే వారు ముగ్గురూ సంతాన భాగ్యానికి నోచుకున్నారు. చైత్రమాసం తొమ్మిదవరోజైన నవమినాడు, మద్యాహ్నం కౌసల్య శ్రీరామునికి జన్మనిచ్చింది. అలాగే కైకేయి భరతునికి, సుమిత్ర లక్ష్మణ శత్రుఘ్నులకు జన్మనిచ్చారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన మహావిష్ణువు యొక్క ఏడవ అవతారం. రావణున్ని అంతమొందించడానికి అవతరించిన వాడు శ్రీరాముడు.

**ఉత్సవ విశిష్టత**

శ్రీరామనవమి సందర్భంగా హిందువులు సాధారణంగా తమ ఇళ్ళలో చిన్న సీతారాముల విగ్రహాలను లేదా చిత్రపటాలను ఏర్పాటు చేసి విశేషపూజలు చేస్తారు. గ్రామాల్లో ఉన్న రామమందిరాల్లో ఉత్సవాలను తొమ్మిదిరోజుల పాటు అంగరంగ వైభంగా నిర్వహిస్తారు. వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాల్లో ముఖ్యంగా బెల్లం, మరియు మిరియాలు, కలిపి తయారుచేసే పానకం ప్రీతిపాత్రమైనది. ఉత్సవమూర్తుల ఊరేగింపు రోజు రంగునీళ్ల చల్లుకుంటూ ఉత్సవం సాగుతుంది.

"శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే!
సహస్ర నామతత్తుల్యం రామనామ వరాననే!"

ఈ శ్లోకం మూడుసార్లు స్మరించితే ఒక్క విష్ణు సహస్రనామ పారాయణ ఫలితమే కాదు, భక్తులకు శివసహస్రనామ ఫలితం కూడా లభిస్తుంది. దుష్టశిక్షణ, శిష్ట రక్షణార్థమై చైత్రశుద్ధ నవమినాడు ఐదు గ్రహాలు ఉచ్ఛస్థితిలో ఉన్నకాలంలో పునర్వసు నక్షత్రంతో కూడిన కర్కాటక లగ్నంలో పగటి సమయాన సాక్షాత్తు మహావిష్ణువే ఈభూమిపైన జన్మించిన పర్వదినాన్ని మనం "శ్రీరామనవమి" పండుగగా విశేషంగా జరుపుకుంటాం.

## ఇన్సూరెన్స్ కంపెనీలు కొటేషన్‌లను సమర్పించాలి

### బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఘంటా రామారావు

**విజయవాడ,మార్చి 29,ప్రభాతవార్త:** న్యాయవాదుల గ్రూపు మెడిక్లెయిమ్స్,పర్సనల్ యాక్సిడెంట్ పాలసీల నిమిత్తం ఇన్సూరెన్స్ కంపెనీలు తమ కొటేషన్స్‌ను వచ్చే నెల 10 లోపు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. కొటేషన్‌ను దాఖలు చేసుకోదల్చిన ఇన్సూరెన్స్ కంపెనీలు తమ తమ కొటేషన్లను ఒక సీల్డ్ కవర్‌లో ఉంచి ఛైర్మన్,స్పెషల్ కమిటీ,బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,హైకోర్టు బిల్డింగ్స్, అమరావతి పేరున పంపించాలని పేర్కొన్నారు.

కొటేషన్‌లను 2,3 లక్షలు న్యాయవాది, దంపతులు, ఇద్దరు పిల్లలకు కవరయ్యే విధంగా తమ కొటేషన్లను సమర్పించాలని, దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను బార్ కౌన్సిల్ వెబ్‌సైట్ అయిన హెచ్‌టిటిపిఎస్://బార్‌కౌన్సిల్‌ఎపి.ఓఆర్‌జిలో చూడవచ్చని ఆయన తెలిపారు.

SBI
క్యాష్ మేనేజ్ మెంట్ ప్రొడక్ట్ ఆపరేషన్స్ సెంటర్ సర్వే నం. 26, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి (ప్రధాన ద్వారము) ఎదురుగా, గచ్చిబౌలి, హైదరాబాద్ – 500019

ప్రతిపాదన కొరకు అభ్యర్థన

భారతీయ స్టేట్ బ్యాంక్, సీ ఎం పి ఓ సి, హైదరాబాదు క్యాష్ పికప్, మెర్జర్, వాల్టింగ్ మరియు క్యాష్ బరియల్ సౌకర్యాలు నిర్వర్తించే సమర్థవంతమైన క్యాష్ పికప్ ఏజెన్సీల కోసం ప్రతిపాదన (RFP SBI/CMPRFP/2022&23/01) జారీ చేసింది. ఈ RFP గురించి పూర్తి వివరముల కోసం బ్యాంక్ వెబ్సైట్ https://bank.sbi/ లో ప్రొక్యూర్మెంట్ న్యూస్ విభాగమును మరియు https://etender.sbi ను సందర్శించండి. దీనికి సంబంధించిన భవిష్యత్తు ప్రకటనలు ఉంటే, వాటి కోసం, దయచేసి వెబ్సైట్ చూడగలరు.

ప్రదేశం: హైదరాబాద్ సదరు/–
తేదీ: 30.03.2023 ఉప మహా నిర్వహణాధికారి (ఆపరేషన్స్)

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అక్కయ్యపాలెం జిఎల్ (12-04-23): PI90GOL3915508, 3900034, 3990232, 3965037, 3957149, 3914724, 3990029, 3836480 అమలాపురం (12-04-23): P5T2GOL3884615, 3978431, 3877843, 3933651, 3958939, 3850298 అనకపల్లి (12-04-23): P570GOL3901115, 3957605, 3957725, 3870771, 3964427, 3979919, 3901037 అనంత్‌పూర్ (12-04-23): P567GOL3941320, 3900555, 3965140, 3978976, 3941385, 3900500, 3902702, 3949517 చీరాల (12-04-23): P6R9GOL3854534, 3958251, 3849093, 3929011, 3839003, 3928269, 3898119, 3965223, 3838911, 3857854, 3914670, 3956793, 3877223, 3838734, 3965326, 3830706, 3991192, 3861782, 3861854, 3877116 కడప (12-04-23): P583GOL3967597, 3876802, 3934805, 3926979 ద్వారకానగర్ జీఎల్ (13-04-23): PI52GOL3973181, 3966978, 3990593, 3932982, 3981333 ఏలూరు (13-04-23): P566GOL3876958, 3933488, 3883865 గిద్దలూరు (13-04-23): PU35GOL3957185 గుడివాడ (13-04-23): P563GOL3862129, 3914953, 3932849, 3900328, 3862198, 3875312, 3972975, 3972918, 3862231 గూడూర్ (13-04-23): P5N7GOL3929997, 3929906, 3908159, 3929857 గుంటూర్ (13-04-23): P443GOL3907847, 3870475, 3831137, 3907970, 3907929, 3870567, 3990708, 3908180, 3972317, 3956198, 3967360, 3899108, 3899553, 3908279 హెచ్‌బి కాలోని జిఎల్ (13-04-23): PI58GOL3861334 జంగారెడ్డిగూడెం (13-04-23): PU29GOL3889627, 3881796, 3949409, 3949240, 3949345, 3871018, 3848212, 3949049, 3972576, 3830277, 3881746 కాకినాడ (14-04-23): P469GOL3914853, 3914837 కంచర పాలెం జిఎల్ (14-04-23): PI54GOL3849120, 3900108, 3863613 కాసీబుగ్గ (14-04-23): P6X9GOL3832652 కొత్తపేట గుంటూర్ (14-04-23): P73FGOL3906196, 3831379, 3900060, 3944008, 3904812, 3900752, 3929765, 3901767, 3906459, 3855150, 3904992 కూర్మన్నపాలెం జిఎల్ (14-04-23): PI57GOL3862145, 3958072, 3934880, 3876682, 3876784, 3855520, 3857347, 3849004, 3927989, 3874513, 3905440, 3899007, 3848086, 3843675 కర్నూల్ (14-04-23): P482GOL3919675, 3907158, 3915634, 3912643, 3912648, 3878452, 3890939 మదనపల్లె (15-04-23): P6Q8GOL3926721, 3900666, 3881651 మధురవాడ జీఎల్ (15-04-23): PI93GOL3940733, 3909122 మార్కాపూర్ (15-04-23): PW03GOL3920345, 3948606, 3919671, 3890214, 3913925, 3890258, 3933772 మర్రిపాలెం జీఎల్ (15-04-23): PI94GOL3837649 నంద్యాల్ (15-04-23): P4J5GOL3855240, 3855449, 3904455, 3830762 నరసారావుపేట (15-04-23): P6W7GOL3876126, 3990696, 3993876 నెల్లూర్ (17-04-23): P468GOL3864210, 3951234, 3952476, 3912459, 3912432, 3912454, 3952550, 3952632, 3885157, 3952571, 3899542, 3907653, 3864187, 3871161, 3909126, 3864116, 3949417, 3864041, 3909040, 3912457, 3885110, 3848217 నెల్లూరు జిఎల్ (17-04-23): P19IGOL3935469, 3935600, 3863888, 3951582, 3951655, 3948373, 3884221, 3964348, 3877685, 3882694, 3950861, 3951743, 3871349, 3935556, 3935415, 3935489, 3844124, 3907262, 3979893, 3950942, 3951678, 3958949, 3907467, 3965215, 3913876, 3854307, 3890973, 3964256 కొత్త గాజువాక జిఎల్ (17-04-23): PI53GOL3922008, 3963668 Old పాత గాజువాక జిఎల్ (17-04-23): PB47GOL3842441, 3919606, 3837549, 3989823, 3989546, 3943096, 3836524 ఒంగోలె (17-04-23): P564GOL3943008, 3944715, 3843278, 3842359, 3957395, 3941985, 3967265, 3829816, 3952119, 3956475, 3942996 పాలకొల్లు (17-04-23): P6Y1GOL3913776 పెద్దవాల్తైర్ జిఎల్ (17-04-23): PI56GOL3877111, 3908536 పెందుర్తి జిఎల్ (17-04-23): PI92GOL3941096, 3868021, 3854802, 3959852, 3928024, 3837863, 3848317, 3901348, 3980155, 3863745, 3945223, 3956950, 3899221, 3956970, 3836890, 3972364, 3974239, 3948712, 3891436, 3848493 పిడుగురాళ్ళ (18-04-23): PT59GOL3867887 పిలేరు (18-04-23): P6U9GOL3985920, 3959935 రైల్వే కోడూరు (18-04-23): PW04GOL3951543, 3941955, 3948650, 3898655, 3971618, 3862939, 3971522, 3858083, 3958794, 3942085 రాజమండ్రి (18-04-23): P467GOL3901437, 3929099, 3864238, 3856472, 3957402, 3842517, 3849001, 3975155, 3941145, 3869231, 3957522, 3957558, 3945352, 3960208, 3942893, 3945280, 3957608, 3957330, 3899776 రాజంపేట్ (18-04-23): PT66GOL3956038 రవీంద్ర నగర్ జీఎల్ (18-04-23): PI95GOL3869739, 3932723, 3899262 రాయచోటి (18-04-23): P6Y3GOL3960544, 3900516, 3881972, 3933363, 3960510, 3959388, 3980749, 3942115, 3830741, 3912759, 3958240, 3980592, 3980690, 3831329, 3973829, 3830950, 3964236, 3964306, 3960588 శ్రీకాకుళం (19-04-23): P525GOL3830555, 3907878 శ్రీకాళహస్తి (19-04-23): PX96GOL3965233, 3971951, 3914375 శృంగవరపు కోట (19-04-23): P25WGOL3915159, 3958943, 3867575 సూళ్లూరుపేట (19-04-23): PT47GOL3890423, 3922941, 3981981, 3897243, 3836644, 3914634, 3862375, 3871454 తాడేపల్లిగూడెం (19-04-23): P6I5GOL3897378 తాడిపత్రి (19-04-23): P6F5GOL3982120, 3966462, 3916662, 3978748, 3982964, 3964097, 3966620, 3916589, 3966283, 3966172 తణుకు (19-04-23): P6I4GOL3981836, 3980591, 3897439, 3966127, 3966240, 3844317, 3956831, 3981720, 3845505, 3966019, 3951172, 3982303, 3956667 తెనాలి (19-04-23): P5L0GOL3829448, 3966879, 3904571, 3979307 తిరుపతి (19-04-23): P442GOL3957526, 3980747, 3974640, 3974757, 3935662, 3971456, 3978428, 3967111, 3926366, 3963991, 3981550, 3888561, 3973861, 3854993, 3989575, 3899353, 3963964, 3971932, 3982533, 3972037, 3982702, 3973721, 3973563, 3963439, 3899583 తుని (19-04 23): P6I3GOL3844738, 3844866 విజయవాడ (19-04-23): P409GOL3935046, 3898160, 3967104, 3959384, 3855009, 3855064, 3904629, 3967037, 3991794, 3928747, 3970910, 3967349, 3949634, 3904621, 3966781, 3935136, 3850190, 3971023, 3935003, 3913115 విజయవాడ అడిషనల్ (19-04-23): PA76GOL3889252, 3913885, 3933006 వైజాగ్ (20-04-23): P408GOL3849360, 3927776, 3922417, 3925880, 3906289, 3925668, 3920909, 3928426, 3890405, 3877398, 3877546, 3908885, 3889546, 3920008, 3884343, 3908729, 3870508, 3843755, 3928531, 3850381, 3908493, 3959103, 3925914, 3963459, 3980569, 3908328, 3923332, 3909236, 3905102, 3899793, 3908414, 3850582, 3908366, 3909117, 3832453, 3908432, 3908721, 3925959, 3916550, 3908574, 3991890, 3831444, 3905268, 3944190, 3926045, 3923429 వైజాగ్ గోపాలపట్నం జిఎల్ (20-04-23): PB91GOL3985237, 3849852, 3993013, 3854236, 3974379 విజయనగరం (20-04-23): P470GOL3924587, 3978936, 3885548, 3933237, 3971797, 3857996, 3863433, 3932839, 3898970, 3919578, 3957168, 3899410, 3898616, 3959586, 3971519, 3924659, 3960849, 3960917, 3960964, 3933095, 3917055

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


లక్షలమైళ్ల దూరంలో ఉన్న సూర్యుడు, భూమి మీద ఉన్న పద్మాన్ని వికసింప చేసినట్టు, ఉత్తముడి ప్రవర్తన మనల్ని ప్రభావితం చేస్తుంది.

-రుషిప్రోక్తం

# అడుగంటుతున్న భూగర్భజలాలు!

జలం జీవనాధారం. నీరు ఎక్కడుంటే అక్కడ జీవంఉంటుంది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యం, ప్రకృతి సహాయనిరాకరణతోడు కావడంతో దేశంలో కోట్లాది మంది ప్రజలు మంచినీటికి పడరాని పాట్లుపడుతున్నారు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. దేశవ్యాప్తంగా ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో సమస్య అంతకంతకు పెరిగిపోతున్నది. దాదాపు ముప్పైఆరు రోగాలకు కేవలం జలకాలుష్యమే కారణమని డాక్టర్లు చెబుతున్నారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా, అవి సాధించాం, ఇవి సాధించాం అని గొప్పలు చెప్పుకుంటున్నా ఇప్పటికీ దేశప్రజలందరికీ కనీసం అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దుర్భర దురదృష్టపరిస్థితుల్లో ఉన్నాం. అలాగని మంచినీటికోసం ఖర్చు చేయడం లేదని చెప్పడం లేదు. ఇప్పటివరకు లక్షలాది కోట్లువెచ్చించి ఉండవచ్చు. వెచ్చిస్తూనే ఉన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది అధికారులు నిర్విరామంగా పనిచేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. కానీ వ్యయం చేస్తున్నఆ నిధులు ఏమేరకు సద్వినియోగం అవుతున్నాయి? ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. స్వచ్ఛమైన మంచినీటి కోసం కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నట్లు అధికార లెక్కలు వెల్లడిస్తున్నా సమస్య మరింత తీవ్రరూపం దాలుస్తున్నదే తప్ప తగ్గడం లేదు. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన ప్రాంతాల్లో కూడా స్వచ్ఛమైన నీరు లభ్యత అనుమానంగా మారింది. మరొకపక్క అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని, చేతకానితనాన్ని ఉపయోగించుకుంటూ మంచినీటి వ్యాపారాన్ని ఊహాకందని రీతిలో పెంచుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కోట్ల రూపాయల ఈ మంచినీటి వ్యాపారం జరుగుతుందో అంచనాకు అందదు. ఈవ్యాపారం పట్టణాల్లోనే కాదు మండలాలకు చేరుకొని అక్కడనుండి శివారు పల్లెలకు, గిరిజన తండాలకు కూడావ్యాపించింది. దేశవ్యాప్తంగా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా యేటా దాదాపు 230పైగా ఘనపుకిలోమీటర్ల మేర భూగర్భజలాలు వినియోగిస్తున్నట్లు అధికార అంచనాలే వెల్లడిస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ బోర్లు వేస్తున్నారు. ఎలాంటి నియంత్రణ లేకుండా భూగర్భజలాల వినియోగం పెరిగిపోతున్నది. దేశంలో మొత్తం 6572 భూగర్భజలాల బ్లాకులుండగా వాటిలో మూడోవంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలను తోడేస్తున్నారు. ఒక దశాబ్దకాలంలో దేశంలో భూగర్భజలాల వినియోగం మూడింతలు పెరిగాయి. పంజాబ్‌లో డెబ్భైఐదుశాతం, రాజస్థాన్‌లో అరవైశాతం, కర్ణాటక, తమిళనాడుల్లో దాదాపు నలభైశాతం భూగర్భజలాలు వాడుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా భూగర్భజల వినియోగం పెరిగిపోతున్నది. అయితే ఈ జలాల్లో 85శాతం వ్యవసాయానికి, 15శాతం పరిశ్రమలకు, తాగునీటి అవసరాలకు వినియోగించుకుంటున్నారు. దేశరాజధాని ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో యేటా అరవై లక్షల కోట్లలీటర్లనీరు భూగర్భజలాలు వాడుకుంటున్నారు. అయితే దేశంలో లభ్యమవుతున్న భూగర్భజలాల్లో సగానికిపైగా తాగుయోగ్యమైనవే కావని కేంద్రం గతంలో అంగీకరించింది. పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ దేశంలోని 254 జిల్లాల్లోని భూగర్భజలాల్లో ఇనుము, 224 జిల్లాల్లో ఫ్లోరైడ్, 162 జిల్లాల్లో క్షారత, 34జిల్లాల్లో పాషాణస్థాయి అధికంగా ఉన్నట్లు కనుగొన్నారు. అడుగంటుతున్న భూగర్భజలాలు పలు దుష్పరిణామాలకు కారణమవుతున్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి ప్రజల్లో అవగాహనలోప కారణంగా భూగర్భజలాల సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నదని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. అయితే భూగర్భజలాల వినియోగానికి తగినట్లుగా భర్తీచేసే కార్యక్రమం అంతంతమాత్రంగానే జరుగుతున్నది. యేటా 35ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలు రీఛార్జ్ చేయడమే లక్ష్యంగా ఒకటిన్నర దశాబ్దం క్రితం రూపొందించిన బృహత్‌పథకం కాగితాల్లోనే మిగిలిపోయింది. నీటి మట్టాలులోతుకు వెళ్లేకొద్దీ నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో నీటిమట్టం 16 మీటర్ల వరకు చేరుకున్నది. ఇది మరింత లోతుకుపడిపోయే అవకాశాలున్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లోతుకు వెళ్లేకొద్దీ ఫ్లోరైడ్, స్టానియం తదితర రకాలు కలిసిన కలుషిత జలాలు లభ్యమవుతాయని వారంటున్నారు. ఆ నీరు తాగరాదని శాస్త్రజ్ఞులు స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనిప్రకాశం, గుంటూరు,నెల్లూరు, శ్రీకాకుళం తదితర జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో స్టానియంతోపాటు సిలికాన్ కూడా మంచినీటిలో ఉన్నట్లు వెల్లడయింది. మొత్తంమీద రసాయనికాలతో కూడిన జలాలుతాగి లక్షలాదిమంది వివిధ రోగాలబారిన పడుతున్నట్లు అనేకఅధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధికిగురై వేలాదిమంది మంచంపడుతుండగా కొందరు ప్రాణాలుపోగొట్టుకుంటున్నారు. ఇక ఫ్లోరైడ్ బాధితులగురించి చెప్పక్కర్లేదు. కాళ్లు,చేతులు వంకర,నడుము వంగిపోయి అంగవికలురుగా మారుతున్నారు. మొత్తంమీద వస్తున్న రోగాల్లో ఇరవైశాతం పైగా జలకాలుష్యంవల్లనే సోకుతున్నాయనేది వెల్లడైంది. రానురాను పరిస్థితిమరింత తీవ్రరూపందాల్చి ఈ జలకాలుష్యం మానవ జీవనాన్ని కాటువేస్తుందనే భయాందోళనలువ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. తాగునీటికే కాదు కోట్లాది ఎకరాలకు సరిపోయే వేలాదిటిఎంసిల సాగునీరుయేటా సముద్రం పాలవుతున్నది. పాలకులు ఆకోణంలో ఆలోచించి గుక్కెడుస్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

> విధానం అమలు కోసం యంత్రాంగం ఉంటుంది కాని, యంత్రాంగం కోసం విధానం ఉండదు.



లెనిన్

> ఏ పాలనా విధానమైతే ప్రజల నిత్యజీవితంలో అతి తక్కువగా జోక్యం చేసుకుంటుందో అదే ఉత్తమ ప్రభుత్వం.



జెరిమి బెంథామ్

# ప్రజావాక్కు



## ఆర్థిక భారంగా గ్యాస్ ధరలు

ప్రస్తుత రోజుల్లో పెరిగిన నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పూర్వకాలంలో కట్టెలపొయ్యిపై వంటలు చేసుకునే రోజులు మళ్లీ పునరావృతం కానున్నాయి. గృహిణులు వంట చేయడంకోసం ఉపయోగించే వంట గ్యాస్ ధరలు గతంలో 2014కు ముందు ధరలు నేటి ధరలకు డబుల్ కాదు, త్రిబుల్ రేట్లుపెరిగినాయి. కేంద్రప్రభుత్వం గత 8సంవత్సరాల కాలంలో 13 విడతలుగా గ్యాస్ రేట్లు పెంచుతూనేపోతుంది. కానీ తగ్గించడం లేదు. 2014లో 410 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరనేడు 1155రూపాయలకు చేరింది. అదే వ్యాపార రంగాలలోహోటల్స్ ఇతరవినియోగదారులకు 2014లో 752 రూపాయలకు లభించిన గ్యాస్ సిలిండర్ ధర నేడు 2325 రూపాయలుగా చేరింది. దీనితో కుటుంబ భారం, బాధ్యతలను నిర్వహిస్తున్న నిర్వాహకులైన కుటుంబ పెద్దలకు మరింత ఆర్థికభారంగా మారింది. కూడు లేనిదే పూట గడవని పరిస్థితి. నెలవారి కుటుంబ ఆదాయ వ్యాయాల్లో ఎక్కువ శాతం గ్యాస్ ధరలకు ఖర్చు చేయవలసి వస్తుంది. కనుక కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో ఉన్న కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం కోసం గ్యాస్ ధరలు తగ్గించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## చంద్రబాబుకి మీరు అండగా ఉన్నారా?

రాహుల్‌గాంధీ విషయంలో చంద్రబాబు స్పందించాలని సీనియర్ కాంగ్రెస్ నేత కెవిపి రామచంద్రరావు కోరుతున్నారు. ఆయన అలా కోరడంలో తప్పులేదు. మరి రాష్ట్ర శాసనసభలో చంద్రబాబుపై అధికారపక్షం దుర్మార్గంగా ప్రవరిస్తే ఈ కెవిపి గారు స్పందించలేదే? రాష్ట్రంలో కేంద్రంలో కంటే అప్రజాస్వామిక పాలన కొనసాగుతుంటే కెవిపిగారికి కనపడడం లేదా? ప్రేరాత్మకారణంగా మాట్లాడలేకపోతున్నారా?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## చారిత్రక కట్టడాలను సంరక్షించాలి

చాలా ప్రాంతాల్లో చారిత్రక కట్టడాలు ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. చారిత్రక కట్టడాలను సంరక్షించి, వాటిని సందర్శకులు వచ్చి చూసే విధంగా తీర్చిదిద్దితే వాటికి పర్యాటక శోభ వస్తుంది. అలాగేసందర్శకులు రావడంవల్ల ప్రభుత్వానికిఆదాయం కూడా వస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యపు ధోరణి వదిలి చారిత్రక కట్టడాలను సంరక్షించుటకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. చారిత్రక కట్టడాలు మరుగునపడకుండా సంరక్షిస్తే హర్షించదగ్గ విషయం అవుతుంది.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

## సంక్షేమ పథకాల మాటేమిటి?

రాష్ట్రంలో గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు తాము తెలుగుదేశంపార్టీకి ఓటువేస్తామంటే, అధికారపార్టీ నేతలు తెలుగుదేశం పార్టీకి ఓటేస్తే సంక్షేమ పథకాలుఆగిపోతాయని బెదిరిస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో అమలు పరిచిన అనేక సంక్షేమ పథకాలను వైకాపాప్రభుత్వం రద్దుచేసిన వైనం ప్రజలకు తెలియనిదికాదు. అన్ని క్యాంటీన్లు,రంజాన్‌తోపాటు, క్రిస్మస్, సంక్రాంతి పండుగ కానుక పథకం రద్దు చేశారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలకు రకరకాల ఆంక్షలు పెట్టి భారీగా కోతపెట్టారు. పాదయాత్రలో ఎన్నికల వాగ్దాన పత్రంలో ఇచ్చిన హామీలు ఏవీ సరిగ్గా అమలు జరగలేదు. అంతేకాకుండా వైకాపా ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరిపై పన్నుల భారం భారీగా పెంచారు. రోడ్ల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా గాలికి వదిలేశారు. ముఖ్యమంత్రి సభలకు ఎంతోప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

## నేటి విద్యార్థి

పరీక్షలకోసం ఎలాచదవాలి, చదివింది ఎలా గుర్తుపెట్టుకోవాలి, పరీక్ష హాల్లోకి వెళ్లాక ఏంచేయాలి. ఏంచేస్తే పరీక్ష బాగా రాయగలుగుతాం, ఇంకాఅనేక విషయాలపై విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడానికి ఎన్నోసంస్థలు ఉన్నాయి. వాటి ద్వారా వారికి విలువైనసూచనలు,సలహాలు అందుతుంటాయి. ప్రధాని నరేంద్ర మోడీకూడా విద్యార్థుల కోసంపరీక్షాపే చర్చ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు ఎదురయ్యే ఒత్తిళ్లు,వేధింపుల గురించి తెలుసుకుంటూ వాటి నుంచి ఎలా బయటపడాలో చెబుతుంటారు. మంచి చదువుతో ఉన్నత స్థితికి చేరుకుని జీవితాలను అందంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచిస్తుంటారు. అయితే ఇవన్నీ చెవిటి వాని ముందు శంఖం ఊదినట్టే అవుతున్నాయి. నేటి విద్యార్థులు చిన్న విషయాలను కూడా సీరియస్‌గా తీసుకుంటున్నారు. తమ జీవితాలను అర్థాంతరంగా ముగించుకుంటున్నారు.

-విరాగి, హైదరాబాద్

## పరిహారం ఏది?

రాష్ట్రంలో పిడుగుపాట్లకు అనేక మంది గ్రామీణ పేదలు ప్రాణాలుకోల్పోతున్నారు. గతంలో ముందస్తు హెచ్చరికలు ఉండేవి. ప్రస్తుతం అటువంటి హెచ్చరికలు జారీ చేయకపోవడంతో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. నష్టపోయిన వారి కుటుంబాలకు కనీసం ఆర్థిక సాయం కూడా అందించకపోవడం శోచనీయం. పాలకుల్లో మానవతా కోణం ఏలకపోవడం దురదృష్టకరం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇ-ఓటింగ్ సురక్షితమేనా?

**ఇవిఎం సమస్యనధిగమించడానికి వివిప్యాట్‌లనమర్చినట్లుగా సమర్థవంతమైన బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, హ్యాకింగ్‌కు ఆస్కారం లేని బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్‌లను వాడటం ద్వారా ఓటును సురక్షితంగా ప్రసారం చేసి భద్రపరచవచ్చు. కార్పొరేట్ కంపెనీలు ఈ-ఓటింగ్ ద్వారా షేర్ హోల్డర్ల అనుమతి తీసుకోవడం ఎప్పటి నుండోఉంది. అందువల్ల 2024 సాధారణ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా సర్వీసు ఓటర్లు విదేశాల్లో ఉన్న ఓటర్లు, వికలాంగులు, వృద్ధులు, డ్యూటీలో ఉండే ఉద్యోగులకు ఇ-ఓటింగ్ అవకాశం కల్పించాలి. ఫలితాలను పరిశీలించి తదుపరి రాష్ట్రాల ఎన్నికలలో ఆన్‌లైన్ ఓటింగ్ అమలు చేయాలి. మానవ జీవన విధానంలో అన్ని పార్శ్వాలలో వాడుతున్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓటింగ్‌లో ఎందుకు వాడకూడదు.**



తండ ప్రభాకర్ గౌడ్

ఇంటర్నెట్ యుగంలో ఇంటి నుండే సమస్తాన్ని చక్కబెడుతున్న ప్రజలు కరోనా పుణ్యమా అని ఆన్‌లైన్ వినియోగాన్ని సులభంగా ఔపోసన పడుతున్నారు. సోషల్ మీడియాలో సందేశాలు పంపడం, యుపిఐ, నెట్ బ్యాంకింగ్ వినియోగం, ఆన్‌లైన్ కొనుగోలు, చెల్లింపులు, ఉద్యోగ, పోటీపరీక్షల దరఖాస్తులు నింపడం తదితర ఆన్‌లైన్ సేవల వినియోగంలో బాలల నుండి పెద్దల వరకు అందరు నైపుణ్యం సంపాదిస్తున్నారు. మరోవైపు ప్రతీరంగంలో టెక్నాలజీ వినియోగం పెరిగి కృత్రిమ మేధా, మిషీన్ లెర్నింగ్ రోబోటిక్స్, బ్లాక్‌చెయిన్, క్రిప్టోకరెన్సీ, డిజిటల్ రూపీ దిశగా దేశం అడుగులేస్తున్నా, చంద్రయాన్, మంగళ్‌యాన్ మిషన్‌లు పంపుతున్న నేటి ఆధునిక కాలంలో కూడా ఇంకా కాలంచెల్లిన పేపర్ బ్యాలెట్, ఇవిఎంలను ఎన్నికలలో వినియోగిస్తున్న విధానం విమర్శలకు దారి తీస్తున్నది. రాజకీయ పార్టీల సంప్రదాయం ఆలోచనా విధానాన్ని సమర్థిస్తున్నట్లుగా భారత ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ లేదా ఇంటర్నెట్ ఓటింగ్ ప్రవేశపెట్టడంలో నిష్క్రియాపరంగా వ్యవహరిస్తున్నది. ప్రజాస్వామ్యంలో ఓటు ఒక తిరుగులేని ఆయుధం. ప్రాచీన గ్రీసులో 'ఒస్ట్రాకా' అనే విరిగిన కుండ పెంకల మీద పేర్లు రాసి ప్రజలు ఓటు వేసి ప్రతినిధులను ఎంపిక చేసేవారు. ఇటలీలోని వెనీస్‌లో బ్యాలెట్ అనే నలుపు, తెలుపు బంతుల ద్వారా పాలకులను ఎన్నుకునేవారు. సా.శ.920 నాటికి తమిళనాడులో గ్రామ అసెంబ్లీ ఎన్నికలలో 'తాటి ఆకుల'పై పేర్లురాసి కుండలో వేసి ఎన్నుకునే పద్ధతి ఉండేది. ఆధునిక కాలంలోని 167 ప్రజాస్వామ్య మిగిలిన 147 దేశాలలో పేపర్ బ్యాలెట్‌లను వినియోగిస్తున్నారు. ఇవిఎంలను 1982 కేరళలోని ఉత్తర పరవూరు నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగాను,2003లో అన్ని రాష్ట్రాల ఎన్నికలు, 2004లో లోక్‌సభ ఎన్నికలలో పూర్తిగా ఉపయోగించారు. 2019లో జరిగిన 17వ సాధారణ ఎన్నికలలో 912 మిలియన్ల ఓటర్లలో 67శాతం మంది ఓటర్లే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఇంకా 33శాతం ఓటర్లు ఓటింగ్ ప్రక్రియ పట్ల నిరాసక్తంగా ఉన్నారు. వీరి గైర్హాజరుకు అనేక కారణాలు ఉండవచ్చు. అనారోగ్యం, చేసే పని, పేదరికం, వృద్ధాప్యం, వలసలు, ఆసక్తి లేకపోవడం పోటీలో ఉన్న అభ్యర్థులు నచ్చకపోవటం, రవాణా సదుపాయం లేకపోవడం, గంటల తరబడి క్యూలో నిలబడే ఓపిక లేకపోవడం ఆన్‌లైన్ ఓటింగ్ సదుపాయం, నిర్బంధ ఓటింగ్ లేకపోవడం కూడా కారణం కావచ్చు. ముఖ్యంగా యువత, మధ్య, ఉన్నత తరగతి విద్యావంతులు, ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నారు. అందువల్ల వీరిని ప్రభుత్వ నిర్మాణంలో భాగస్వాములను చేయాలంటే ఉన్న చోటునే ఓటు వేసే ఆన్‌లైన్ విధానం అత్యుత్తమమని చెప్పవచ్చు. ఆన్‌లైన్ ఈ ఓటింగ్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చి 14 దేశాలలో అమలవుతోంది. ఇదిఒక సమర్థవంతమైన ఓటింగ్




విధానం. తమ మొబైల్ లేదా డెస్క్‌టాప్ కంప్యూటర్ ద్వారా ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ చేసుకుని యూజర్ ఐడి, పాస్‌వర్డ్ ద్వారా ఓటు వేయవచ్చు. ఈ వెబ్ ఆధారిత ఓటింగ్ భద్రత, ఖచ్చితత్వం, సమగ్రత, వేగం, గోప్యత ఆడిటబులిటి, ఆక్సెసబిలిటి, తక్కువ ఖర్చు,పర్యావరణ అనుకూలమైంది. మన ఫోన్‌కు వచ్చిన ఎస్ఎమ్ఎస్ లింక్ లేదా ఈ మెయిల్ లింక్‌ను క్లిక్ చేసి నేరుగా ఇంటి నుండే ఓటు వేయవచ్చు. ఓటింగ్ డేకు ముందు వారం రోజుల నుండే ఓటు వేయవచ్చు. ఎన్నిసార్లు అయినా ప్రాధాన్యత మార్చుకోవచ్చు. చివరకు ఓటింగ్ రోజు వీలైతే పోలింగ్ బూత్‌కు వెళ్లి ప్రత్యక్షంగా ఓటు వేయవచ్చు. అప్పుడు ఆన్‌లైన్ ద్వారా వేసిన ఓటు తొలగిపోతుంది. మన ఓటు సరైన అభ్యర్థికి పడిందా లేదా స్క్రీన్‌పై వెరీఫై చేసుకుని ప్రింట్ తీసుకోవచ్చు. 2021 అక్టోబర్‌లో ఖమ్మంలో నిర్వహించిన డ్రైరన్ ఓటింగ్‌లో ఇ-ఓటు యాప్ ద్వారా ఆధార్ మ్యాచింగ్, ఓటరును గుర్తించడం, ఇపిఐసి డేటా బేస్‌తో మ్యాచింగ్‌తో సొంతఫోన్ ఐడినెంబర్ ఆధారంగా ఓటువేసేలా చూశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానాన్ని 2007 నుండి సమర్థవంతంగా ఉపయోగిస్తున్న దేశం ఎస్టోనియా 2007లో 30,275 మంది అనగా మొత్తం దేశ ఓటర్లలో 3.4 శాతం ఈ దేశంలో ఆన్‌లైన్ ఓటు చేయగా 2011లో 1,40,846 మంది (24.3శాతం), 2015లో 1,76,491 (30.5శాతం) 2019లో 2,47,232 (43.8శాతం) ఈ దేశంలో ఆన్‌లైన్ ఓటు వేశారు. యూరోపియన్ యూనియన్ పార్లమెంటు ఎన్నికలు కెనడా మున్సిపల్ ఎన్నికలు, యుఎస్ఎ, ఫ్రాన్స్‌లలో పార్టీ అభ్యర్థుల ఎంపిక ఎన్నికలు ఈ పద్ధతిలో జరుగుతున్నాయి. ఇ-ఓటింగ్ విధానంలోని భద్రతను చాలామంది ప్రశ్నిస్తున్నారు. పెగాసస్ లాంటి స్పై సాఫ్ట్‌వేర్లు, హ్యాకర్లు, ఆన్‌లైన్ మోసాలు, పెరిగిన నేటి కాలంలో సర్వర్లలో మాల్‌వేర్‌ను చొప్పించి ఓటును మార్చవచ్చునని, మొత్తం ఫలితాల డేటాను తారుమారు చేయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఓటు ప్రసారం లేని ఇవిఎంలను నమ్మక యుకె,జర్మనీ తదితర దేశాలు నిలిపివేశాయి. అందువల్ల ట్యాంపరింగ్‌కు అవకాశం ఉండే ఇంటర్నెట్ ఓటింగ్‌ను నమ్మలేమని కొందరు వాదిస్తున్నారు. పైగా అధిక ఖర్చు, ఎక్కువ సర్వర్లు, స్మార్ట్‌ఫోన్ లేని వారు ఉపయోగించుకోలేకపోవడం వల్ల డిజిటల్ డివైడ్ పెరిగే అవకాశం, హ్యాకింగ్‌ను గుర్తించలేకపోవడం,తదితర కారణాల వల్ల ఈ విధానం సురక్షితం కాదని కొందరు వాదిస్తున్నారు. నూతన టెక్నాలజీని వినియోగించే క్రమంలో అపోహలు, ఇబ్బందులు రావడం సహజమే. ఇవిఎం సమస్యనధిగమించడానికి వివిప్యాట్‌లనమర్చినట్లుగా సమర్థవంతమైన బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, హ్యాకింగ్‌కు ఆస్కారం లేని బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్‌లను వాడటం ద్వారా ఓటును సురక్షితంగా ప్రసారం చేసి భద్రపరచవచ్చు. కార్పొరేట్ కంపెనీలు ఈ-ఓటింగ్ ద్వారా షేర్ హోల్డర్ల అనుమతి తీసుకోవడం ఎప్పటి నుండోఉంది. అందువల్ల 2024 సాధారణ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా సర్వీసు ఓటర్లు విదేశాల్లో ఉన్న ఓటర్లు, వికలాంగులు, వృద్ధులు, డ్యూటీలో ఉండే ఉద్యోగులకు ఇ-ఓటింగ్ అవకాశం కల్పించాలి. ఫలితాలను పరిశీలించి తదుపరి రాష్ట్రాల ఎన్నికలలో ఆన్‌లైన్ ఓటింగ్ అమలు చేయాలి. మానవ జీవన విధానంలో అన్ని పార్శ్వాలలో వాడుతున్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓటింగ్‌లో ఎందుకు వాడకూడదు. ●

# న్యాయం-నైతికత సమతూకంలో ఉండవు!



రావులపాటి సీతారాంరావు

'పప్పు' అని రాజకీయులూ, ఛానెళ్లు సరదాగానో, రాజకీయంగానో ఒక వ్యక్తిని పేరుతోసహా బహిర్గతం చేస్తూ ఎగతాళి చేసినా, గల్లీ గల్లీమే చోర్ హై అన్న నినాదంతో 'రాజీవ్ గాంధీ చోర్ హై' అని బోఫోర్స్ కుంభకోణం తర్వాత ఎన్నో సంవత్సరాలు పరువు నడిబజార్లో తీసి ఉతికిపాతరేసినా, ఇన్ని సంవత్సరాలూ ఎవరూ పట్టించుకోకపోవడం ఈ దేశ రాజకీయ విజ్ఞతకూ, పరిపక్వతకూ (ప్రజాస్వామ్యంలో సహనమే కావల్సింది అని అనుకోవడం వల్ల) గీటురాళ్లుగా, బాధితులు కాకపోయినా, విజ్ఞులు, మేధావులూ భావించారు. నైతికత చట్టపరిధిలో ఈ అంశాలు వస్తాయా రావా అని ఎవరూ ఆలోచించలేదు. 2013 సంవత్సరంలో నేరపూరిత పరువు నష్టం (క్రిమినల్ డిఫేమేషన్) సెక్షను కింద ఏ శిక్ష విధించాలన్నా చట్టం కానీ, ఉన్నత న్యాయవ్యవస్థ విశ్లేషణలు కానీ, రాహుల్‌గాంధీ లాంటి అపరిపక్వ రాజకీయ నాయకుడు, మూడు నెలలు ఆ చట్టంలోని శిక్షల అమలుకు వ్యవధి ఇవ్వాలన్న ఆర్డినెన్సు కాగితాలను చింపిపారేస్తే 'జోక్'గా తీసుకొని చట్టం చట్రంలో ప్రతిదీ ఇమిడ్చేముందు, కాస్తఆలోచన అవసరం సుమా అనే అనుకున్నారు. ఎన్నికల ప్రచార సంరంభంలో మాట పొదుపులేని వ్యక్తులను ఈ చట్టం ద్వారా కోలుకోలేని దెబ్బతీయొచ్చని ఎవరూ అనుకోలేదు కూడా. ఆ అందరి దొంగల పేర్లలో మోడీ ఎందుకుండబ్బా అన్నమాట చట్టపరిధిలోని పరువు నష్టం కేసుల్లో నేరంగా పరిగణించబడ్డ సెక్షన్ల కింద వస్తుంది కాబట్టి ఉన్నత న్యాయస్థానం అలాంటి శిక్షపడ్డ రాజకీయ నాయకులు శాసనాలు చేసే సభల్లో సభ్యులవుతే వెంటనే చట్టసభ నుంచి బహిష్కరణకు అర్హులు అని స్పష్టమైన విశ్లేషణ ద్వారా తీర్పు ఇవ్వటంతో ఎప్పుడో ఎలక్షన్ల ప్రచారంలో నోరుజారిన రాహుల్‌కు అత్యవసరంగా ఆ తీర్పు వర్తించబడింది. చట్టాన్ని పాటించే ఎవరైనా ఈ చర్యను తప్పుపట్టలేరు. తప్పుపట్టకూడదు కూడా! రాహుల్ గాంధీ అప్పీలుకు వెళ్లకుండా, స్టే తెచ్చుకోకుండా ఉంటే రెండేళ్ల జైలు శిక్షతోపాటు ఎనిమిదేళ్లు చట్టసభల్లో ప్రవేశర్హత కోల్పోయినట్లే! ఇలాంటి శిక్షలు ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రశ్నల మాటఅటుంచి న్యాయపరమైన ప్రశ్నలను లేవనెత్తుతాయి. ఐపిసిలోని 499 సెక్షను ప్రకారం పరువు కోల్పోయిన వారు గుర్తించబడాలి. వ్యక్తి



రాహుల్‌గాంధీ

పరంగా గుర్తింపబడ్డా ఎంతవరకు కేసు వేసిన వ్యక్తి ఆ మాటల ద్వారా వ్యక్తిగతంగా హానీ, పరువు నష్టం తనకు కలిగిందో స్పష్టంగా నిరూపించుకోవాలి. ఆ స్పష్టమైన అవగాహన కోర్టు తీర్పులో ఉటంకించిందో లేదో ఇంకా బయటకు రాలేదు. కేసు నమోదు చేసిన బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ కూడా ఈ విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇది ప్రైవేట్ కేసు కూడా. గవర్నమెంటుకు ఏమీ సంబంధం లేదు. కానీ చట్టపరిధిలో ఉన్న అంశం కాబట్టి లోక్‌సభస్పీకర్ సత్వర నిర్ణయం తీసుకున్నారు. ఆ విధంగా తీసుకోకూడదని ఎవరూ తప్పుపట్టే ఆస్కారం లేదు కూడా. రాజకీయ వ్యంగ్యాస్త్రాలూ, శృతిమించిన తిట్లూ, వ్యక్తిగత దూషణలను నిత్యం అనుభవిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో రాహుల్‌కు పడ్డ రెండేళ్ల శిక్ష ఎన్నో ఆలోచనలను రేకెత్తిస్తున్నది. ఇంతపెద్ద శిక్ష 2013లోనే కోర్టు తీర్పుగా వెలువడినట్లయితే ఇప్పుడు వెల్లువలా వస్తున్న విమర్శల ధోరణి అప్పుడు ఉండకపోయేదేమో! రాహుల్ పాద యాత్ర తర్వాత పార్లమెంటులో అదానీ విషయం ప్రకంపనలు సృష్టిస్తున్న తరుణంలో, దాదాపు ఎన్నికల ముందు రాహుల్ పప్పును కఠినాకృతిగా మార్చి వ్యవహరిస్తున్నారనే రాజకీయ వాదనలు ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నప్పుడు సమంజసమా అని నైతికతను 'బెరా మీటర్'గా భావించి కొలుస్తున్నప్పుడు సహజం గానే ఈ అంశం ప్రాచుర్యతను రోజురోజుకూ సమకూర్చుకుం టున్నది. జడ్జిమెంట్ న్యాయాన్యాయాలు ప్రస్తుతం విశ్లేషించడం సమంజసం కాదేమో! శిక్షా కాలం కూడా హెచ్చుగా ఉందన్న వాదన కూడా వినబడుతున్నది. ప్రస్తుతం స్టే తెచ్చుకుంటేనే రాహుల్‌కు రాజకీయంగా ఎక్కువ హాని జరగదు. శిక్షాకాలంపై స్టే వస్తేనే రాహుల్‌కు ఉపయోగకారిగా ఉంటుంది. అవినీతి లాంటి నేరాల్లో రాజకీయాలు నేరమయినప్పుడు శిక్షలు పడితేనే ప్రజాస్వామ్యపాలన కుదుటపడే అవకాశం ఉంది. అంతేగాని ఇలాంటి ఒకటి, అరా పరువునష్టం కేసుల్లో శిక్షలు రాజకీయ జీవితాలకు తెరవేస్తాయే తప్ప ఎంతవరకు అసలు సమస్యలకు చరమగీతం పాడగలవు. ఏకుగా లెక్కింపబడ్డ నాయకుడు మేకుగా మారి మొదటికే మోసం తెస్తాడేమోనన్న భయంతో ఈ పరిణామం సంభవించిందా అన్న ఆలోచన కూడా కొందరిలో ఉంది. ఆధునిక ప్రజాస్వామ్యంలో నేరపూరిత పరువు నష్టం కేసులు మితిమీరితే భావస్వాతంత్య్ర ప్రకటనలు గానీ, స్వేచ్ఛాపూరిత విమర్శలు కానీ కనుమరగయ్యే అవకాశం ఉంది. నైతికతా, న్యాయమూ కొలవడానికి ఒకే తూనికరాళ్లను ఉపయోగించడం కష్టం. చట్టపరిధులూ నైతిక విలువలూ సమంగా గిరిగేసి నట్లు ఎప్పుడూఉండవు. చట్టం,ధర్మంకోసం సమాజానికి కంచెగా ఏర్పర్చబడింది. న్యాయం పేరుతో ధర్మాన్ని అధిగమించే కంచె ఏర్పరుస్తే నట్లు బిగించిన మనిషి రూపం రోబోలా వ్యవహరించే ప్రమాదం ఉంది. ●

# చైనా రహస్యసమాచార సేకరణను అడ్డుకోవాలి!

డాక్టర్ కె.ఆసయ్య,ఐఐఎస్

చైనా తన సాంకేతిక సమాచార ఆధిపత్యంలో భాగంగా నూతన పద్ధతులైన బెలూన్లు, ప్రత్యేక విమానాలు, ఓడలు ఆయా ప్రదేశాలలో నిలిపి అణుఇంధన, ఆయుధాలు, పరికరాలను సేకరించడానికి ప్రయత్నించుతుంది. ఫిబ్రవరిలో అమెరికా పసిఫిక్ సముద్రాలలోని సమాచార సేకరణ కోసం బలమైన బెలూన్లను పంపగా వాటిని అమెరికా సరిహద్దులలో కూల్చివేసింది. అదే రీతిలో గతవారంలో కెనడా భూభాగంపై సంచరించుతున్న బెలూన్స్ కూడా అమెరికాలోని నాసా శాస్త్రవేత్తలు కూల్చివేశారు. అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ వారి వద్దనున్న మిస్సైళ్లు, అణు ఆయుధ పరికరాలను సేకరించి తన ఆధిపత్యాన్ని కూడా ఛాలెంజ్ చేయడానికి ప్రయత్నించుతున్నది. దక్షిణ పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో చైనా తనఆధిపత్యాన్ని నెలకొల్పుటకు ప్రయత్నించడమేకాక తైవాన్, మంగోలియా, సెంట్‌విలియం ఐలాండ్, హాంకాంగ్ కూడా తనదేనని చైనా వాదించడంలో అమెరికా డ్రోనులను ఉపయోగించి ఉపగ్రహసహాయం ద్వారా చైనా కార్యకలాపాలను నియంత్రించింది. నియంత్రిస్తుంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధంలో చైనా రష్యాకు మద్దతునిస్తూ రష్యా ఆయుధాలను సరఫరా చేయుచు ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆగకుండా ప్రోత్సహిస్తుందని అమెరికా చైనాను అనుమానిస్తుంది. అమెరికాను అధిగమించి చైనా తన ఆధిపత్యాన్ని సాంకేతిక రంగాలలో తనకంటూ ఒక గుర్తింపు కోసం ఆరాటపడుతుంది. ఈ నేపథ్యంలో అమెరికా నియంత్రణలోనున్న ఆసియా, ఆగ్నేసియా దేశాలు, జపాన్, ఆస్ట్రేలియా భద్రతను కూడా చైనా ప్రశ్నించుతుంది. దక్షిణాసియా దేశాలలో శ్రీలంక తీర ప్రాంతంలో చైనా అత్యధిక అధునాతన సామాగ్రి కలిగిన పరిశోధన నౌకను నిలిపి మొత్తం ఇండియాలోని దక్షిణాసియా దేశాలలోని సైనిక స్థావరాలు, ఆయుధ పరికరాల నిలుపుదల లాంటి సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తుంది. ఆ దుందుడుకు చర్యకు చైనా పాల్పడడంతో ఇండియా అప్రమత్తమయింది. చైనా వద్ద సమాచార నౌకను నిలుపవద్దని శ్రీలంకను ఇండియా కోరగా చైనా వద్ద నుండి అప్పులు, నిధులు తీసుకొని శ్రీలంక తిరిగి చెల్లించలేని స్థితిలో చైనా అలాంటి చర్యలకు పాల్పడడాన్ని శ్రీలంక నిరోధించలేక చేతులు ఎత్తేసింది. అప్పుడు మన దేశ విదేశాంగ మంత్రి జయశంకర్ చైనా సమాచార నౌకను శ్రీలంకలో నిలిపి దాని వలన ఇండియా రక్షణకు, భద్రతావలయానికి ముప్పు ఏర్పడుతుందని అనగా చైనా యుద్ధ సమాచార సేకరణ నౌక కేవలం 70 కి.మీ దూరంలోనున్న సమాచారం అందుబాటులోకి వస్తుంది. కనుక ఇండియా భద్రతకు ముప్పు ఏమీలేదని ప్రకటించారు. అదే రీతిలో చైనా బంగ్లాదేశ్‌లోను, బర్మాసరిహద్దులలోను ఇండియాపై సర్వయిలెన్సును, దాని సామర్థ్యాన్ని సేకరించుటకు మిలిటరీ స్థావరాలు ఏర్పరిచింది.



ఇండియా,అమెరికాకు తొత్తుగా వ్యవహరించుతూ చైనాను అమెరికా నియంత్రించుటకు ప్రయత్నంలో సహకరిస్తుందని ఇండియాను అదుపు చేయడానికి పదేపదే ఇండియా, చైనా సరిహద్దులు అయిన 3,600కి.మీ దూరంలో ఏదో ఒక చోట చైనా సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడుతుంది. 2019 జులై,2021, 2022లలో చైనా ఇండియా సరిహద్దులను ఉల్లంఘించుతూ ఇండియా స్వేచ్ఛగా అమెరికా తరపున పనిచేయకుండా ఒత్తిడులను తెస్తుంది. ముఖ్యంగా ఇండియా 2019 ఆగస్టు 5న జమ్మూకాశ్మీరు రాష్ట్రాన్ని విభజించి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించడం, కాశ్మీర్, లడక్, చైనా తూర్పులడక్ ప్రాంతంలో నిర్మానుష్య మంచు పర్వతాలతో కూడిన సరిహద్దులను ఉల్లంఘించి తూర్పులడక్‌లో భూభాగాన్ని తమదేనని చైనా వాదిస్తూ ఉల్లంఘనలకు పాల్పడుతుంది. ఈ విషయంపై చైనా ఇండియా మిలిటరీ డిప్యూటీ జనరల్స్ మధ్య గత మూడు సంవత్సరాలలో 16 సార్లు సంభాషణలు జరిగాయి. కాని ఒక పరిష్కారం కుదరలేదు. ఇంతలో చైనా ప్రధాని జిన్‌పింగ్ మూడోసారి ప్రధానిగా చైనాకు ఎన్నికయినందున క్రోని కేపిటలిజమ్ పోకడలు, విస్తరణ విధానం, రెండో అగ్రరాజ్య దేశంగా ఎదగాలని కోరికతో చైనా ఎవరిని లెక్క చేయడం లేదు. విచ్చలవిడిగా సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యురాలిగా ప్రతి అంశం తమ దేశానికి లాభకరంగా లేకపోవడంతో వీటో అధికారాలను ఉపయోగించి అమెరికాకు సవాళ్లను విసురుతుంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధం వలన ఐరోపాకు చైనా ఉత్పత్తుల ఎగుమతులు ఆగిపోయాయి. అదే రీతిలో ఇండియా, చైనా వస్తువులను నిషేధించింది. ఇండియా, చైనా వ్యాపార లావాదేవీలు నిలిచిపోయాయి. రెండు దేశాలు ట్రేడ్ డిపిసిట్ తరుగుదలను ఎదుర్కొంటున్నాయి. ఎందుకోమరి ఇండియా ప్రధాని చైనాపట్ల చాలా పాజిటివ్‌గా వ్యవహరించుతున్నారు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోడీని ఆహ్వానించి ఎగుమతుల దిగుమతుల వ్యవహారంలో సానుకూలతను కనపరిచారు. ఇప్పుడు కూడా అదే వైఖరిని అమలుపరుస్తున్నారు. చైనా నార్త్ అమెరికా కెనడా, బ్రెజిల్ దేశాలపైకి కూడా రహస్యసమాచార సేకరణ బెలూన్లను, డ్రోన్లను పంపించి వారి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానమెంతో సమాచారాన్ని సేకరిస్తున్నది. కేవలం అమెరికా దేశాలే కాకుండా ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల నుండి కూడా సాంకేతిక రక్షణశాఖ సమాచారాలను సేకరించి, క్రోడీకరించుతూ చైనా తన ఆధిపత్యాన్ని నెలకొల్పాలనే విశ్వప్రయత్నంతో ముందుకు నడుస్తుంది. ఆఫ్రికా ఖండ దేశాలలో ముఖ్యంగా పేద దేశాలు కెన్యా,లాటిలియ, ఇతియోపియా లాంటి దేశాలకు అప్పులు ఇచ్చి ఆ ప్రాంతంలో చైనాకు అప్పు తీర్చలేక కొంత భూభాగం ఇచ్చి చైనాను సంతృప్తిపరచుతున్నాయి. అదే రీతిలో అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దులను కాపాడుకోలేని స్థితిలో పాకిస్థాన్ నౌకాస్థావరం వద్ద సైనిక శిబిరాన్ని నిర్మించుటకు వెసులుబాటు కల్పించింది. అఫ్ఘానిస్థాన్ ఉగ్రవాద గ్రూపు అయి తాలిబన్లకు నిధులు సేకరించి ఇచ్చుటకు చైనా పూర్తి సహకారాన్ని అందించుతుంది. ఇండియా మరోవైపు అంతర్జాతీయ వేదికలపై ఉగ్రవాదాన్ని అంతం చేయాలని పిలుపునిచ్చాయి. ఇందుకు ఉగ్రవాద ముప్పును అధిగమించుటకు ఇండియా అమెరికాతో కలిసి పనిచేస్తుంది. ఏ అంతర్జాతీయ సమావేశంలోనైనా ఇండియా అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని అణచివేయాలని ప్రతిపాదించుతుంటే చైనా,పాక్‌లు ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నాయి. ●

# కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు వ్యాఖ్యలపై 320 మంది న్యాయవాదుల తీవ్ర నిరసన



**న్యూఢిల్లీ, మార్చి 29:** పదవీ విరమణచేసిన న్యాయమూర్తులు, న్యాయ అధికారులపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజు చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్తంగా 320 మంది న్యాయవాదులు స్పందించారు. యాంటి ఇండియా గ్యాంగ్ అని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన న్యాయవాదులు వెంటనే తన వ్యాఖ్యలను బహిరంగంగా ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేసారు. సీనియర్ న్యాయవాదులు ఇక్బాల్ చాగ్లా, జనక్ ద్వారకాదాస్,కపిల్‌షిబల్, ఎఎం శింఘ్వీ, దుష్యంత్‌ధవే, అరవింద్ దతార్; రాజు రామంచంద్రన్, సియుసింగ్, శ్రీరారమ్ పంచు, ఆర్.వైగై, గోపాల్ శంకర్‌నారాయణన్, నిత్యా రామకృష్ణన్, న్యాయవాదులుప్రశాంత్‌భూషణ్, షాదన్ ఫరాసత్, మరికొందరు ఇతర హైకోర్టుల్లోని న్యాయవాదులు కూడా ఈ లేఖపై స్పందించారు. మంత్రిచేసిన వ్యాఖ్యలను బట్టి అసమ్మతిని ఎట్టిపరిస్థితుల్లోను సహించేదిలేదన్న సంకేతాలిచ్చినట్లుగా ఉందని వారన్నారు. ఇలాంటి అభిశంసన వ్యాఖ్యలు అత్యున్నతస్థాయి కార్యాలయంలో ఉన్న న్యాయశాఖ మంత్రి వంటివారు చేయడం సమర్ధనీయం కాదన్నారు. ఎవరినైతే కేంద్రమంత్రి యాంటిగ్యాంగ్ అని సంభోధించారో వారంతా కూడా తమ జీవితాన్ని చట్టాలనుపరిరక్షించేందుకే అంకితంచేసినవారని, అలాంటి వారిపై మరింత బాహాటంగా విమర్శించడం మంచి సాంప్రదాయం కాదన్నారు. అంతేకాకుండా ఎంపిగా కిరణ్‌రిజిజు పార్లమెంటులోచేసిన ప్రమాణాన్ని కూడా వారు గుర్తుచేసారు. రాజ్యాంగవ్యవస్థలను పరిరక్షిస్తాననని, దేశ సార్వభౌమత్వం, సమగ్రటను పరిరక్షించేందుకు ప్రజాప్రతినిధిగా కట్టుబడి ఉంటానని చేసిన ప్రమాణం గుర్తుచేసుకోవాలనిసూచించారు. ఒక న్యాయశాఖ మంత్రిగా న్యాయ వ్యవ స్థను పరిరక్షిం చాల్సిన బాధ్యత ఆయ నకు ఉందని, పూర్వ ప్రస్తుత వ్యవస్థలు ఏవైనా సరే ఆయనదే పరిరక్షణ బాధ్యత అన్నారు. కొందరు రిటైర్డ్ న్యాయ మూర్తులపై ఆయన అభిప్రాయం వ్యతిరేకంగా ఉన్నంతమాత్రాన ఇలాంటి అపరిపూర్ణ వ్యాఖ్యలుచేయడం మంచిది కాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలను న్యాయమూర్తులపైకి, న్యాయవ్యవస్థపైకి రెచ్చగొట్టేవిగా ఉంటాయన్నది గుర్తుంచుకోవాలని, ఇలాంటి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారన్నారు. రిటైర్డ్ న్యాయమూర్తులకు మన జాతి దేశం ఎంతో రుణపడి ఉందని పేర్కొన్నారు.

# ఎక్కడైతే గత ఎన్నికల్లో 'మోడీ' వ్యాఖ్యలు చేసారో

## మళ్లీ అక్కడినుంచే రాహుల్

## ఎన్నికల ప్రచారానికి సిద్ధం!



**కోలార్‌నుంచే కర్ణాటకలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం**

**బెంగళూరు, మార్చి 29:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో ఇక రాజకీయ పార్టీలు తమతమ ప్రచారాలను ఉధృతంచేస్తున్నాయి. అధికారంలో ఉన్న బిజెపి తన ప్రచారాన్ని ఇప్పటికే షురూచేసింది. ప్రధానిమోడీ ఇప్పటికే రాష్ట్రంలో రెండు పర్యాయాలకుపైబడి పర్యటించారు. అనేకప్రాజెక్టులను ప్రారంభించారు. భూమిపూజలు నిర్వహించారు. ఇక ప్రతిపక్షాలు కూడా అదేవిధంగా తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ కూడా తన ప్రచార ప్రణాళికను సిద్ధంచేసింది. ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గత ఎన్నికల్లో ఎక్కడైతే మోడీపై వ్యాఖ్యలుచేసారో అదే ప్రాంతంనుంచి ఎన్నికల ప్రచారాన్ని షురూచేస్తున్నారు. కోలార్‌లోని ఎన్నికల ర్యాలీలోనే గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయి ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష, ఎనిమిదేళపాటు అనర్హత వేటును తెచ్చిపెట్టాయి. అయితే మరింత పట్టుదలతో రాహుల్ తన ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. గత ఎన్నికల్లో వివాదానికి కేంద్ర బిందువుగా మారిన కోలార్‌నుంచే ఈ సారి కూడా వచ్చేనెల ఐదవ తేదీనుంచి ప్రచారం ప్రారంభించనున్నారు. పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్‌మాట్లాడుతూ రాహుల్‌గాంధీ కోలార్‌కు వచ్చి ఆయన సత్యమేవ జయతే ర్యాలీని ప్రారంభిస్తారని, మేం ఇప్పటికే ఎన్నికల ర్యాలీని ఇక్కడినుంచే ప్రారంభించాలని కోరినట్లు డికెఎస్ తెలిపారు. 2019ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన మెగా ర్యాలీలో రాహుల్‌గాంధీ దొంగ లంతా ఇలా మోడీ ఇంటిపేరునే ఎందుకు పెట్టుకుంటారో తనకు తెలియడంలేదని అన్నారు. పరోక్షంగా ప్రధాని మోడీత ోపాటు పరారీలో ఉన్న వ్యాపారులు లలిత్‌మోడీ, నీరవ్‌మోడీల నుద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేసారు. బిజెపి ఈ వ్యాఖ్యలపట్ల తీవ్ర అభ్యంతరం చెపుతూ ఒబిసిని అవమానించారని పూర్ణేష్‌మోడీ అనే పార్టీనేత క్రిమినల్‌ఖ పరువునష్టం కేసును దాఖలుచేసారు. రాహుల్ తన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పేందుకు నిరాకరించారు. కేసు విచారణదరిమిలా లోక్‌సభలో అనర్హతవేటును రాహుల్ చవిచూసారు. అయితే ఆయన ఉన్నతన్యాయస్థానంలో సవాల్‌చేస్తున్నారు. 18 విపక్ష పార్టీలు ప్రభుత్వచర్యను తీవ్రంగా వ్యతిరేకించాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటినుంచే కాంగ్రెస్ విపక్ష కూటమిని ఏకీకృతంచేసే చర్యలు ప్రారంభించింది. 2018లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కర్ణాటకలో జెడిఎస్‌తోచేతులుకలిపింది. అయితే ఏడాది తర్వాతనే ప్రభుత్వం కుప్పకూలింది. ఎమ్మెల్యేల వ్యతిరేకతతో పార్టీ ఫిరాయింపులతో ప్రభుత్వం కూలి పోయింది. అయితే ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగానే పోటీచేస్తోంది. ఈసారి ఎన్నికల్లో హంగ్ అసెంబ్లీ ఉండదని, ఒకే ఏకైక అతిపెద్దపార్టీగా కాంగ్రెస్ అవతరిస్తుందని డికె శివకుమార్ చెప్పారు. కోలార్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే కె.శ్రీనివాసగౌడ కుమారస్వామి పార్టీకి చెందినవారు. సీనియర్‌పార్టీ నాయకుడు సిద్దరామయ్య కోలార్‌నుంచి తన రెండో నియోజకవర్గంగా పోటీకి అంగీకరిస్తారా అన్న అంశంపై శివకుమార్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేవలం ఒక్కనియోజకవర్గం నుంచే పోటీకి దరఖాస్తు చేసారని, రెండో నియోజకవర్గం అనేది పార్టీ ఎన్నికల కమిటీ నిర్ణయిస్తుందని స్పష్టంచేసారు.

# వయనాడ్ ఉప ఎన్నికపై స్పందించిన సిఇసి



**న్యూఢిల్లీ, మార్చి 29:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ సమయంలోనే కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఉప ఎన్నిక షెడ్యూల్ ప్రకటిస్తుందని సమాచారం. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానం నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విజయం సాధించారు. అయితే ఆయన పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు పడడంతో వయనాడ్ స్థానం ఖాళీ అయినట్లు లోక్‌సభ సచివాలయం ఇదివరకే ప్రకటించింది. తాజాగా దీనిపై సిఇసి రాజీవ్‌కుమార్ స్పందించారు. వయనాడ్ స్థానానికి ఉప ఎన్నిక ప్రకటించడానికి ఎలాంటి హడావుడి లేదు. రాహుల్ అప్పీల్ చేసుకోవడానికి ట్రయల్ కోర్టు నెలరోజుల సమయం ఇచ్చింది. మేం వేచి చూస్తాం. ఆ గడువు తర్వాత మేం స్పందిస్తాం అని రాజీవ్ కుమార్ వెల్లడించారు. చట్ట ప్రకారమే ఆ స్థానం ఖాళీ అయినట్లు ప్రకటించామని చెప్పారు. ఆరు నెలల్లో దానికి ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అయితే మిగిలిన పదవీకాలం సంవత్సరంలోపే ఉంటే, అప్పుడు ఎన్నిక నిర్వహించాల్సిన పని లేదని చెప్పారు. కానీ వయనాడ్ విషయంలో అది ఏడాదికి మించి ఉంది. మోడీ ఇంటిపేరును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై నమోదైన పరువునష్టం కేసులో సూరత్ కోర్టు రాహుల్‌కు ఇటీవల రెండేళ్ల జైలుశిక్ష విధించిన విషయం విదితమే. ఈ తీర్పు వెలువడిన 24 గంటల్లోపే లోక్‌సభ సచివాలయం రాహుల్‌పై చర్యలు తీసుకుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం కింద, ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసింది.

# ప్రజాస్వామ్యానికి తల్లివంటిది భారత్

## వర్చువల్ అంతర్జాతీయ సదస్సులో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 29:** భారత్ ప్రజాస్వామ్య వ్యవస్థకు తల్లివంటిదని తమ ప్రభుత్వం చేపట్టిన ప్రతి ఒక్కకార్యాచరణ భారతప్రజల సమిష్టి కృషితోనే కొనసాగించామని అందువల్లనే నేటికీ భారత్‌ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్నదని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ప్రజాసామవ్యంపై నిర్వహించిన సదస్సులో మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచంలో భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా రూపాంతరం చెందుతున్నదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థవల్లనే సాధ్యం అవుతున్నదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూనే భారత్ అతిపెద్ద వేగంగా రూపొందుతున్న ఆర్థికవ్యవస్థగా మారుతున్నదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్దప్రజాస్వామ్య వ్యవస్థకు ఈనిదర్శనం ఒక్కటి చాలని అన్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్; కోస్టారికా అధ్యక్షుడు రోడ్రిగో ఛావెస్ రోబుల్స్, జాంబియా అధ్యక్షుడు హకైండే హిచిలేమా, నెదర్లాండ్స్ ప్రధాని మార్క్ రూట్, దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యేల్ తదితరులు కూడా ఈ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యంతోనే ఆర్థికవృద్ధిసాధ్యం అవుతుందని ఆయన అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ ఈ సదస్సుప్లీనరీకి అధ్యక్షత వహించారు. ప్రజలు తమకు ఇష్టమైన నాయకుడిని ఎన్నుకునే స్వేచ్ఛ వారికిఉందని మన ప్రాచీన గ్రంథం మహాభారతంలోనే నిర్వచించారని మన పవిత్ర వేదాల్లో కూడా రాజకీయ అధికారాలను విశాలధృక్పథం కలిగిన సంస్థలతో చర్చించిన తర్వాతనే ప్రస్తా వించా యన్నారు. ఆనాడు ఈనాడు కూడా కొన్ని స్వతంత్ర దేశాల్లో వారసత్వంగా పాలకులు రాలేదనడానికి సాక్ష్యాలున్నాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు భారత్ తల్లి వంటిదని, ఈ వ్యవస్థ కేవలం ఒక నిర్మాణక్రమం కాదని, ఇదొక స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి మానవుని ఆకాంక్షలకు అనుగుణంగా సర్వమానవ సమానత్వం కోసం రూపొందిన వ్యవస్థ అని ఆయన అన్నారు. అందువల్లనే నేడు మనం సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ నినాదంతో సమ్మిళిత వృద్ధిని కాంక్షిస్తూ ముందుకువెళుతున్నామన్నారు.
జీవనశైలిని మార్చుకోవడంద్వారా వాతావరణంలో మార్పులకోసం, లేదా జలవనరుల సంరక్షణ, నిర్దేశిత జలవనరుల నిల్వ, ప్రతి ఒక్కరికి స్వచ్ఛ వంటగ్యాస్ పంపిణీ ఇలా అన్నీ కూడా ప్రజలందరి సమిష్టి సహకారంతోనే సాధించగలిగామన్నారు. కొవిడ్ సమయంలో కూడా ప్రజల సమిష్టి కార్యాచరణ ఇందుకు నిదర్శనంగా నిలిచిందని అన్నారు. కొవిడ్ కాలంనుంచే భారత్ వ్యాక్సిన్ మైత్రి కార్యాచరణతో ముందుకు వెళ్లిందని వసుదైవ కుటుంబకం మంత్రంతో వెళ్లిందన్నారు.

# ఒకే విడత పోలింగ్‌లో బిజెపి, జెడిఎస్‌లకే సవాళ్లు!



**బెంగళూరు, మార్చి 29:** కర్ణాటకలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు ఇపుడు అన్ని రాజకీయ పార్టీలకు సవాళ్లు విసురుతున్నాయి. అటు కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా బిజెపి మళ్లీ అధికారంలోకి రాగలదా అన్న చర్చలతోపాటు జెడిఎస్ భవిష్యత్తును కూడా ఈ ఎన్నికలు నిర్ణయించేవిగా మారుతున్నాయి. కర్ణాటకలోకూడా జెడిఎస్‌తో బిఆర్‌ఎస్ అవగాహనకు వస్తుందన్న సమాచారంతో జెడిఎస్‌కూడా ఈసారి ఎన్నికలను కీలకంగా ప్రభావితంచేయగలదన్న అంచనా లున్నాయి. మే 10వ తేదీ ఎన్నికలు, 13వ తేదీ ఓట్లలెక్కింపు. ఒకేదశలో ఎన్నికల నిర్వహణ వల్ల అన్ని పార్టీలకు కూడా పెనుసవాలుగా మారుతోంది. 5.21 కోట్లమంది ఓటర్లు ఉన్న కర్ణాటకలో మొదటిసారి ఓటుహక్కు ఉన్న యువ ఓటర్లు కూడా అత్యధికంగానే ఉన్నారు. 224 మందిసభ్యులున్న అసెంబ్లీకి బిజెపి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందాలు ముఖ్యఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్‌కు ఒకేవిడతగా పోలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తిచేసాయి. అయితే ఈనిర్ణయం బిజెపికి కొంత చేటుతెస్తుందని, ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజన్‌ప్రభుత్వం ఉన్న కర్ణాటకలో అధికార బిజెపికి కొంత నష్టం తెస్తుందన్న అంచనా లున్నాయి. ఎక్కువదశల్లో జరిగిన ఎన్నికలతో అక్కడక్కడా వచ్చిన సమస్యలకు చికిత్సచేసుకుంటూ అధికార పార్టీ ముందుకు పోవడంవల్ల ఆపార్టీకి మేలు కలిగింది. లోక్‌సభ మాజీ సభ్యులు విఎస్ ఉగ్రప్ప ఇదే అభిప్రాయం వ్యక్తంచేసారు. 1985లో మొదటి విడత పోలింగ్‌ముగిసిన వెంటనే అప్పటి ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డేకు ఇంటెలిజెన్స్ నివేదికలు అందాయి. అధికార జనతాపార్టీ వెనుకబడుతోందని సమాచారం వచ్చింది. అదనపు ఎన్నికల మేనిఫెస్టోలో పార్టీ కిలోరెండురూపాయల బియ్యం, చీరెధోతీ వంటివి పంపిణీచేస్తామని ప్రకటించింది. దీనితో అసెంబ్లీలో పార్టీ మొత్తం 139 స్థానాలను గెలుచుకోగలిగిందని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిర్ణయం స్వాగతించదగినదేనని ఉగ్రప్ప పేర్కొన్నారు. దీనివల్ల నిష్పాక్షిక పోలింగ్‌కు వీలు కలుగుతుందన్నారు. పార్టీకి కర్ణాటక దక్షిణాది గేట్‌వేగా నిలుస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ చరిష్మాపైనే బిజెపి ఎక్కువ ఆధారపడుతోంది. ప్రభుత్వ వ్యతిరేక గాలిని మోడీప్రచారంతో తిప్పికొట్టవచ్చని బసవరాజ్‌బొమ్మై ప్రభుత్వం భావిస్తోంది. ఒకేవిడతగా జరిగే ఎన్నికల ప్రచారం వల్లకొంత నష్టం బిజెపికే ఎదురవుతుందన్న అంచనాలుకూడా లేకపోలేదు. రెండు విడతల పోలింగ్ ఉంటే ప్రధానిమోడీ విస్తృతంగా ప్రచారానికి వీలు కలిగేదని ఇపుడు ఒకే విడతగాజరుగుతోందని మరొక పరిశీలకుడు వ్యాఖ్యానించాడు. 2018 ఎన్నికల్లో బిజెపి 104స్థానాలను గెలిచింది. అలాగే ప్రాంతీయంగా ఉన్న జెడిఎస్‌కు కూడా ఒకేవిడత ఎన్నికలు నష్టమే. మాజీ ప్రధాని దేవేగౌడ, మ ఆజీ ముఖ్యమంత్రి హెచ్‌డికుమారస్వామిలే ప్రచారంచేయాల్సి ఉంటుంది. ఈసారి ఎన్నికల్లో తానుప్రచారానికి వస్తానని జెడిఎస్‌కు ఎన్నికల ప్రచారంచేస్తానని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇచ్చిన హామీ కొంతమేర ఆపార్టీకి మేలుచేస్తుందని చెప్పవచ్చు. ఒకే విడత ఎన్నికల వల్ల అక్రమ మద్యం, డబ్బులు విచ్చలవిడి పంపిణీ, ఉచితాలు వంటివాటిని నిరోధించవచ్చని ఎమ్మెల్సీ బికె హరిప్రసాద్ పేర్కొన్నారు. వ్యయం ఆదాచేసేందుకు ఒకేవిడత పోలింగ్ మంచిదని బహుళ అంచెల విధానంలో రవాణాఖర్చు, పోలింగ్‌ఖర్చు సిబ్బంది ఖర్చు తడిసిమోపెడవుతుందని, ఒకేవిడత వల్ల ఖర్చులన్నీ ఆదా అవుతాయన్న భావన కూడా కొందరు వ్యక్తంచేస్తున్నారు.

# ప్రపంచంలో 68.35కోట్ల కరోనాకేసులు 68.28 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, మార్చి 29:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వివిధ రకాల వేరియంట్లు ప్రజలను మరింత భయపెడుతున్నాయి. బుధవారం నాటిక ఇప్రపంచ దేశాల్లో మొత్తం 68.35 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.28 లక్షలమందిచనిపోయారు. మరో 40,027 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.65 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.76 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.29 లక్షలమందిచనిపోయారు. మరో 6462 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.38 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.21 లక్షలమందిచనిపోయారు. మరో 7228 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.39 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.52 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.40 లక్షలమందిచనిపోయారు. మరో 15,564 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.97కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 15.32 లక్షల మరణాలు సంభవించాయి. మరో 10,162 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదయితే మరో 5,71,850మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 2,58,653 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగామరో 4,70,601 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 26,606మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1,28,243 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాల ఆరోగ్యశాఖలు బులిటెన్లువిడుదలచేసాయి.



# మెక్సికోలో ఘోరం 40 మంది వలసదారుల సజీవదహనం

**వాషింగ్టన్, మార్చి 29:** అమెరికాలో స్థిరపడాలని కలలుగన్న 40 మంది వలసవాదులు మెక్సికోలో సజీవదహనమయ్యారు. నిరసన ప్రదర్శనలో భాగంగా కొందరు చేసిన పని వారి పాలిట శాపమైంది. ఉత్తర మెక్సికోలోని సియూడడ్ వారెజ్‌నగరం అమెరికా సరిహద్దుకు సమీపంలో ఉంటుంది. అగ్రరాజ్యంలోకి వలసదారులుగా ప్రవేశించేందుకు వచ్చేవారు. సంబంధిత ప్రక్రియ అధికారికంగా పూర్తయ్యేవరకు సియూడడ్ వారెజ్‌లోని తాత్కాలిక శిబిరాల్లో ఆశ్రయం పొందుతుంటారు. అందులో భాగంగానే మధ్య అమెరికా, దక్షిణ అమెరికా దేశాలకు చెందిన 68 మంది కొన్నాళ్లుగా ఈ నగరంలోని వలసదారుల నిర్బంధ కేంద్రంలో ఉంటున్నారు. వారందరినీ అమెరికాకు కాకుండా తమ సొంత దేశాలకే తిప్పిపంపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వార్తలు వచ్చాయి. ఫలితంగా శరణార్థుల్లో ఆందోళన మొదలైంది. వారిలో కొందరు ఆ వార్తలపై నిరసన వ్యక్తం చేస్తూ రాత్రి పొద్దు పోయాక తమ కేంద్రంలోని పరుపులకు నిప్పుపెట్టారు. అయితే అనూహ్యంగా ఆ మంటలుక్షణాల్లో శిబిరం మొత్తాన్ని వ్యాపించాయి. అందులో ఉన్నవారు తప్పించుకోలేక హాహాకారాలు చేశారు. అగ్నికీలల ధాటికి 40 మంది శరణార్థులు మృత్యువాతపడ్డారు. మరో 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.



# మా నిర్ణయాలు మేం తీసుకుంటాం అమెరికాకు స్పష్టం చేసిన ఇజ్రాయెల్

**జెరూసలెం, మార్చి 29:** ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుకు వ్యతిరేకంగా అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. న్యాయవ్యవస్థలో సంస్కరణల కోసం నెతన్యాహు ప్రతిపాదించిన కొత్త చట్టంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ఇజ్రాయెల్ ప్రధాని తిప్పికొట్టారు. తమది సార్వభౌమత్వ దేశమని, విదేశీ ఒత్తిడి ఆధారంగా నిర్ణయాలు తీసుకోలేమని స్పష్టం చేస్తూ మిత్రదేశంపైనే ఘాటుగా స్పందించారు. ఇలా ఈ రెండు మిత్రదేశాల మధ్య ఇటువంటి మాటల యుద్ధం అత్యంత అరుదనే చెప్పవచ్చు. ఇజ్రాయెల్‌లో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్ ప్రజాస్వామ్యస్థితిపై చాలా ఆందోళన వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఇజ్రాయెల్‌కు మద్దతుదారుల మాదిరిగానే నేను కూడా చాలా ఆందోళన వ్యక్తం చేస్తున్నా. ఈ పరిస్థితులను చక్కదిద్దాలి. వాస్తవికత ఆధారంగా పరిస్థితులు చక్కదిద్దేందుకు ప్రధానమంత్రి రాజీకి వస్తారని ఆశిస్తున్నా. కానీ ఏం జరుగుతుందో చూడాలి అని ఇజ్రాయెల్ పరస్థితులపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. అయితే ఇజ్రాయెల్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని అమెరికా చూస్తుందా? అన్న ప్రశ్నకు బదులిస్తూ అలాంటిదేమీ లేదన్నారు. అమెరికా స్థానం ఏంటో వారికి తెలుసని అన్నారు. అయితే తమ దేశంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఘాటుగా స్పందించారు. ఇజ్రాయెల్ సార్వభౌమ దేశం. ప్రజల అభీష్టం మేరకు నిర్ణయాలు తీసుకుంటుంది. అంతేకానీ మిత్రులతో సహా విదేశాల ఒత్తిడితో కాదు అని అమెరికాను ఉద్దేశిస్తూ బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే న్యాయమూర్తుల నియామకాలపై ప్రభుత్వ నియంత్రణకు సంబంధించి నెతన్యాహు ప్రభుత్వం నూతన చట్టాన్ని ప్రతిపాదించింది. కోర్టులు తమ పరిధి దాటి వ్యవ హరించకుండా అడ్డుకునేందుకు ఈ సంస్కరణలని పేర్కొంది. కానీ దీనిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌లో ఆందోళనలు మొదలయ్యాయి. ప్రస్తుతం అవినీతి ఆరోపణల కేసులో విచారణ ఎదుర్కొంటున్న నెతన్యాహు, తన స్వప్రయోజనాల కోసమే కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి.



# కేంద్రానికి వ్యతిరేకంగా మమతా బెనర్జీ నిరసన దీక్ష

**కోల్‌కతా, మార్చి 29:** రాష్ట్రానికి నిధుల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం స్వయంగా ధర్నాకు దిగారు. ఈ మధ్యాహ్నం కోల్‌కతాలోని రెడ్‌రోడ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆమె నిరసన దీక్షకు కూర్చున్నారు. రెండు రోజుల పాటు దీదీ ఈ ధర్నా కొనసాగించనున్నారు. ఈ దీక్షలో మమతతో పాటు టిఎంసి సీనియర్ నేతలు పాల్గొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇందిరా ఆవాస్ యోజన కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులను మోడీ ప్రభుత్వం నిలిపివేసింది. ఒబిసి విద్యార్థులకు స్కాలర్‌సిప్‌లు కూడా ఇవ్వట్లేదు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందట్లేదు. బెంగాల్‌పై కేంద్రం సవతి తల్లి వైఖరి ప్రదర్శిస్తోంది. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేనే ధర్నాకు దిగాను అని దీదీ ఈ సందర్భంగా వెల్లడించారు. గురువారం సాయంత్రం వరకు ఈ నిరసన దీక్ష కొనసాగనుంది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఈ సమయంలో దీదీ కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల సాగర్‌డిఘీలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో తృణమూల్ ఓటమి చవిచూసింది. ఈ నేపథ్యంలో వచేచ పంచాయతీ ఎన్నికలపై దృష్టిపెట్టిన దీదీ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఆ ఉప ఎన్నికలకు బాధ్యత వహించిన రాష్ట్రమంత్రి గులాం రబ్బానీని కేబినెట్ నుంచి తొలగించారు. ఈ క్రమంలోనే తాజాగా కేంద్రం తీరును నిరసిస్తూ ధర్నా చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టిన మమతా బెనర్జీ అటు బిజెపికి, ఇటు కాంగ్రెస్‌కు సమదూరం పాటిస్తున్నట్లు కనిపిస్తోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2148, మృతి నలుగురు

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,09,676

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి వైదరాబాద్,మార్చ్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2148 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,09,676కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,66,925 మంది కోలుకోగా 11,903 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,848కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,42,509కి చేరగా,79,91,728 మంది వరకు కోలుకున్నారు.1,48,438మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,34,578కి చేరింది.అందులో 67,60,092మంది కోలుకున్నారు.71,609మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,76,600కి చేరింది.

# బాంబే హైకోర్టులో మమతా బెనర్జీకి చుక్కెదురు!

**ముంబై, మార్చి 29:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి రాష్ట్ర హైకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదైన కేసులో ఉపశమనం కల్పించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను బాంబే హైకోర్టు తిరస్కరించింది. 2023 జనవరిలో సెషన్స్ కోర్టు తిరిగి విచారణ కోసం మేజిస్ట్రేట్ కోర్టుకు పంపుతూ సమన్లు జారీచేయడాన్ని సవాలు చేస్తూ మమతా బెనర్జీ దాఖలు చేసిన దరఖాస్తును జస్టిస్ అమిత్ బోర్కర్‌తో కూడిన సింగిల్ బెంచ్ కొట్టివేసింది. సెషన్స్ కోర్టు సమన్లను రద్దుచేసి, తిరిగి విచారణకు పంపించే బదులు మొత్తం ఫిర్యాదును రద్దు చేయాలని బెనర్జీ తన దరఖాస్తులో పేర్కొన్నారు. సెషన్స్ కోర్టు ఉత్తర్వుల్లో చట్ట విరుద్ధంగా ఉన్నాయని, అందువల్ల హైకోర్టు జోక్యం చేసుకోవల్సిన అవసరం లేదని జస్టిస్ బోర్కర్ పేర్కొన్నారు. కాగా 2022లో ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో జాతీయ గీతాన్ని అగౌరవపరిచినందుకు మమతాపై చర్య తీసుకోవాలని కోరుతూ, భారతీయ జనతా పార్టీ ముంబై యూనిట్ ఆఫీస్ బేరర్ వివేకానంద్ గుప్తా మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో గుప్తా, మమతా బెనర్జీ 2021త మార్చిలో ముంబై పర్యటన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో లేచి నిలబడలేదని పేర్కొన్నారు. జాతీయ గీతాన్ని మమత అవమానించారని ఆయన ఆరోపించారు. సిఎం బెనర్జీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన ఒక విడియో క్లిప్‌తో కూడిన డివిడిని కోర్టుకు సమర్పించారు.

# పుణె బిజెపి ఎంపి కన్నుమూత - విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోడీ



**ముంబయి, మార్చి 29:** పుణె ఎంపి, బిజెపి నేత గిరీశ్ బాపట్ కన్నుమూశారు. ఆయన వయసు 73 సంవత్సరాలు. గిరీశ్ బాపట్ ఏడాదిన్నర కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచారు. కాగా, తమ పార్టీ ఎంపి గిరిశ్ బాపట్ మృతి చెందడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. గిరీశ్ బాపట్ సమాజం పట్ల ఎంతో నిబద్ధత ఉన్న వ్యక్తి అని, నిరాడంబరమైన వ్యక్తి అని కీర్తించారు. కష్టపడి పనిచేసే స్వభావం ఉన్న నేత అని కొనియాడారు. మహారాష్ట్ర అభివృద్ధి ఆయనకు ప్రాధాన్యతా అంశం అని, పుణె ఉన్నతస్థాయిలో ఉండాలని ఎంతో కృషి చేశారని వివరించారు. మహారాష్ట్రలో బిజెపిని బలోపేతం చేసేందుకు నిర్మాణాత్మక సేవలు అందించారని, అటువంటి నేత అందరినీ విడిచి వెళ్లిపోవడం బాధాకరమని మోడీ అభిప్రాయపడ్డారు. గిరిశ్ బాపట్ కుటుంబ సభ్యులకు, మద్దతుదారులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు. గిరీశ్ బాపట్ గతంలో మహారాష్ట్ర మంత్రిగా పనిచేశారు. కస్బాపేట్ నియోజకవర్గం నుంచి 5 పర్యాయాలు అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

# ఏసిబికి పట్టుబడిన అవినీతి వీఆర్ఓ

## అడిగినంత ఇవ్వలేనంటే వీఆర్ఓ సంవత్సరంపాటు తిప్పాడని వాపోయిన బాధితుడు

**రైల్వేకోడూరు రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:** రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్‌రోడ్డులోని ఎల్ఐసి ఆఫీసు వద్ద బుధవారం మధ్యాహ్నం వీఆర్ఓ లంచం 20 వేల తీసుకొంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులకు పట్టుబడ్డ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పి కంజాక్షన్ వివరాల మేరకు రైల్వేకోడూరు మండలంలోని ఓబనపల్లెకు చెందిన కస్తూరి


వీఆర్ఓను ప్రశ్నిస్తున్న ఏసిబి అధికారులు

ఓబయ్యనాయుడు అనే కాంట్రాక్టర్ గత 3 సంవత్సరాల క్రితం కాంట్రాక్టర్ పనులు చేసి అందుకు సంబంధించిన ఆయకట్టు రైతుల వివరాలను తెలపాలని సంబంధిత ఇరిగేషన్ డిఇ ద్వారా వీఆర్ఓకు విజ్ఞప్తి చేయగా ఆ వీఆర్ఓ ప్రతినిత్యం ఏదోక సాకు చెప్పి దాదాపు ఒక సంవత్సరం తిప్పాడని అందుకు సంబంధిత కాంట్రాక్టర్ ఓబయ్యనాయుడుకు ఓపిక లేక సంబంధిత వీఆర్ఓ ఏసుదాసును పూర్తిస్థాయిలో మీ అసలు విషయం చెప్పండి అని వీఆర్ఓను కోరగా ఆ వీఆర్ఓ ఆ వివరాలకు దాదాపు 50 వేల రూపాయలు ఇస్తే ఇవ్వగలనని లేకుంటే ఇవ్వలేనని మొరం పెట్టారని ఆయన తెలిపారు. అదేవిధంగా వీఆర్ఓకు 50 వేలు తాను ఇవ్వలేనని, కేవలం 20 వేలు ఇవ్వగలనని చెప్పడం, అటు తర్వాత కాంట్రాక్టర్ సంబంధిత ఆన్‌లైన్ ద్వారా ఏసిబి అధికారులను సంప్రదించగా ఎట్టకేలకు బుధవారం మధ్యాహ్నం రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులోని ఎల్ఐసి ఆఫీసు బిల్డింగ్ పక్కన వీఆర్ఓ ఏసుదాసుకు 20 వేల నగదు ఇవ్వగా అటు ఎదురుగా ఉన్న ఏసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా వీఆర్ఓ యేసుదాసును పట్టుకుని అక్కడే తనవద్ద ఉన్న భూసంబంధిత పత్రాలను సీజ్ చేసి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి పంచనామా నిర్వహించి ఎట్టకేలకు వీఆర్ఓ యేసుదాసును అవినీతి కేసులో అరెస్ట్ చేసినట్లు డిఎస్పి కంజాక్షన్, సిఐలు ఎల్లమరాజు, కృష్ణమోహన్, మహ్మద్‌అలీ పాల్గొని తహశీల్దార్ కార్యాలయం నందు విచారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఏసిబి అధికారులు రాకతో బెంబేలెత్తిన ప్రభుత్వ కార్యాలయ అధికారులు : రైల్వేకోడూరు పట్టణంలోని బుధవారం సాయంత్రం ఏసిబి అధికారులు సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలోని ఓబనపల్లెకు చెందిన వీఆర్ఓ యేసుదాసును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని అవినీతి కేసులో అరెస్ట్ చేయగా సమాచారం తెలుసుకొన్న రైల్వేకోడూరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న కొంతమంది అవినీతి అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అదే సందర్భంలో అరగంట లోపుల కార్యాలయాల నుండి ఎటు వెళ్లారో ఎవరికి అర్థం కాని పరిస్థితి ఎదురైంది. ఇటీవల కాలంలో రైల్వేకోడూరులోని ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేనిదే అధికారులు పనిచేయడంలేదని విమర్శలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చేయి తడిపే పనిని మాను కోవాలని బాధితులు పేర్కొంటున్నారు.


రాజవొమ్మంగిలో పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతున్న డి.శివరామచంద్రరాజు

# వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లింది

## అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు శివరామచంద్రరాజు

**రాజవొమ్మంగి, మార్చి 29, ప్రభాతవార్త:** వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పదేళ్ళు వెనక్కి వెళ్ళిందని అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు ఆరోపించారు. బుధవారం రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో 42 సం.అడుగుపెట్టిన టిడిపి పార్టీ ఆవిర్బావ కార్యక్రమం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన జరిగింది. టిడిపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.నందమూరి తారక రామారావు చిత్రపటానికి శివరామచంద్రరాజు పూలమాలలను వేసారు. టిడిపి పార్టీ జెండాను డి.శివరామచంద్రరాజు ఎగురవేసారు. రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, మాకాడ బుల్లమ్మలు కేక్ కట్ చేసి పంపిణీ చేసారు. అనంతరం శివరామచంద్రరాజు మాట్లాడుతూ టిడిపి పాలనలో గిరిజనులు అభివృద్ధికి జీడిమామిడి తోటలు, పదోతరగతి పాసైన వారికి అన్‌ట్రైండ్ టీచర్లుగా ఉద్యోగాలు, కిలో రెండు రూపాయిలకే బియ్యంతో బాటు పలుసంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుందన్నారు. అక్రమ కేసులు పెట్టి వేదించడం జరుగుతుందన్నారు. టిడిపి అధ్యక్షులు పెద్దిరాజు మాట్లాడుతూ టిడిపి పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో ముప్పన కేశవ్, గొల్లపూడి రమణి, మాకాడ బుల్లమ్మ, కొంగర సావిత్రి, ముప్పన సావిత్రి, కొప్పిలి తిరుమలనాగిరెడ్డి, జెట్టి మధు, రామకృష్ణచౌదరి, మఠం విజయ్‌బాస్కర్, యంపిటిసి నల్లా సత్యనారాయణ, కోపూరి రత్నం, దొడ్డంరెడ్డి చిన్నతల్లి, పెదిరెడ్ల సత్తిబాబు, బోజనపల్లి నాగేశ్వరరావు,గుప్త, మరిచర్ల శ్రీను, మరిచర్ల గోపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఇకపై సంయుక్తంగా పరిశోధనలకు ప్రాధాన్యత

## - ఎస్వీవేదవిశ్వవిద్యాలయం,అక్షరధామ్ స్వామినారాయణసంస్థల ఒప్పందం

**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతన ధర్మంలో వేదాలకు ఎంతో విశిష్టత ఉందని, రానున్న రోజుల్లో తిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, ఢిల్లీ అక్షరధామ్ స్వామి నారాయణ విద్యాసంస్థలు సంయుక్తంగా పరిశోధన కార్యక్రమాలు జరిపించాలని నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం ఈ రెండు సంస్థలు కీలక పరస్పర ఒప్పందాలు చేసుకున్నారు. టిటిడి ఆధ్వర్యంలోని ఎస్వీ వేదవిశ్వ విద్యాలయం కులపతి ఆచార్య రాణీసదా శివమూర్తి, ఢిల్లీ అక్షరధామ్‌కు చెందిన స్వామి నారాయణవిద్యాసంస్థల పీఠాధి



పతి భద్రేశ్‌దాస్‌స్వామిలు ఒప్పందపత్రాలు మార్చుకున్నారు. సభాధ్యక్షత వహించిన కుసచివులు డాక్టర్ ఏవి రాధేశ్యామ్ వేదవిశ్వవిద్యాలయంలో ఉన్న ఏడు వేదవిభాగాలు వేదములను పఠించారు. జాతీయ నూతన విద్యావిధానంలో భాగంగా విద్యార్థులకు ఇంటర్న్‌లేషిప్ విషయంలో స్వామినారాయణ సంస్థల సందర్శన కార్యక్రమాన్ని రూపొందించాలనికోరారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ప్రపంచంలోకెల్లా ఎంతో విశిష్టమైన వేదాలకు సంబంధించి ఏకైక విశ్వవిద్యాలయం ఎస్వీ వేదవిశ్వవిద్యాలయమన్నారు. ఈ విశ్వవిద్యాలయంలో అధ్యాపన అధ్యయనం చేస్తున్నందుకు అందరికీ ఎంతో గర్వకారణమన్నారు. భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలబెట్టడానికి వేదముల పరిరక్షణ జరగాలన్నారు. రానున్న రోజుల్లో విద్యావిషయాల్లో పరస్పర సహకారంచేసుకునేందుకు అంగీకారం దోహదపడుతుందన్నారు. వేదవిశ్వవిద్యాలయం అధ్యాపకులు రచించిన పరిశోధన పత్రాలు, పరిశోధన విద్యార్థులు రచించే పరిశోధన పత్రాలను మాసపత్రికల్లో ప్రచురిస్తామని తెలిపారు. అనంతరం వేదవిశ్వవిద్యాలయంలో ఉన్న తాళపత్రాలను స్వామి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శైక్షిక సంకాయ ప్రముఖులు డాక్టర్ ఫణియజ్ఞేశ్వర యాజులు, వేదవిశ్వవిద్యాలయ అధ్యాపకులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టుల్లో ఉద్యోగాల రాత పరీక్ష ఫలితాలు విడుదల

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని జిల్లా కోర్టుల్లో 3,546 ఉద్యోగాల భర్తీకి హైకోర్టు నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. జిల్లాల్లోని న్యాయస్థానాల్లో కార్యాలయ సిబ్బంది నియామకాల్లో భాగంగా డిసెంబరు 22 నుంచి జనవరి2 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించింది. జనవరి4న కీని విడుదల చేసిన హైకోర్టు.బుధవారం రాత పరీక్ష ఫలితాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ ఉద్యోగ ప్రకటన ద్వారా ఆఫీస్ సబార్డినేట్, జూనియర్ అసిస్టెంట్ ప్రోసెస్ సర్వర , ఫీల్డ్ అసిస్టెంట్ అసిస్టెంట్ అండ్ ఎగ్జామినర్, స్టెనోగ్రాఫర్ తదితర ఖాళీలను భర్తీ చేయనున్నారు. రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువ పత్రాలు పరిశీలనకు హాజరు కావాల్సి ఉంటుంది. స్టెనో, టైపిస్టు,కాపియిస్టు పోస్టులకు ఎంపికైన వారికి స్కిల్ టెస్టు, డ్రైవరు పోస్టులకు ఎంపికైన వారికి డ్రైవింగ్ టెస్టును అదనంగా నిర్వహించనున్నట్లు హైకోర్టు ఓ ప్రకటనలో తెలిపింది.

# పండిట్ నెహ్రూ, ఇందిర, రికార్డులను ఎవరు తిరగరాస్తారు! :ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాతవార్త :** దేశంలో ఒక ప్రధాని వరుసగా పదేళ్ల అధికారంలో ఉండడం గొప్ప విషయంగా మారిన రోజులివి 2004లో అనూహ్య పరిస్థితుల్లో కాంగ్రెస్ తరపున ప్రధాని అయిన డా.మన్మోహన్‌సింగ్ అధికారంలో ఉండగా జరిగిన ఎన్నికల్లో పార్టీ బలం పెరిగాక రెండోసారి ప్రధానిగా ప్రమాణం చేసి పదేళ్ళు ఆ పదవిలో ఉన్నారు. ఆయన తర్వాత బీజేపీ నేత నరేంద్ర మోదీ జీ డా.మన్మోహన్ మాదిరిగా రెండోసారి ఎన్నికల్లో గెలిచి ప్రధానిగా ఇప్పుడు 9 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నారు ఊహించిన పరిణామాలు జరగకపోతే మన్మోహన్ జీ మాదిరిగానే 21 శతాబ్దంలో వరుసగా పదేళ్ల భారత ప్రధానిగా పనిచేసిన రికార్డును మోదీ జీ సమం చేస్తారు. వీరిద్దరి కంటే ముందు వరుసగా ఎక్కువ కాలం ప్రధాని పదవిలో ఎవరెవరు ఉన్నారో పరిశీలిద్దాం స్వతంత్ర భారతంలో అత్యధిక కాలం పదివలో కొనసాగిన రికార్డు తొలిప్రధాని జవహర్లాల్ నెహ్రూది భారత రాజ్యాంగం అమలులోకి రావడానికి 2ఏళ్ల 4నెలల ముందు అంటే 1947 ఆగస్ట 15న ప్రధానిగా ప్రమాణం చేసిన నెహ్రూ 1964 మే 27న కన్నుమూసే వరకా పదవిలో ఉండి సృష్టించిన రికార్డును ఈ రోజుల్లో తిరగరాయడం కష్టమేనని రాజకీయ పండితులు భావిస్తున్నారు. నె హ్రూ



మరణానంతరం తాత్కాలిక ప్రధాని గుల్జారీలాల్ నందా 13 రోజుల పాలన తర్వాత కాంగ్రెస్ తరపున ప్రధాని అయిన లాల్ బహుదూర్ శాస్త్రీ 1966 జనవరి 11న గుండెపోటుతో మరణించడంతో ఆయన పదవిలో ఉన్నది ఏడాది 216 రోజులే శాస్త్రీ తర్వాత మళ్లీ తాత్కాలిక ప్రధానిగా 13రోజుల జీఎల్ నందా సర్కారు దిగిపోయాక 1966 జనవరి 11న తొలిసారి ప్రధాని మంత్రి పదవి చేపట్టిన నెహ్రూ జీ కుమార్తె ఇందిరాగాంధీ వరుసగా 1967, 1971 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించారు. ఇందిరమ్మ 1977 మార్చి ఎన్నికల్లో పార్టీ ఓడిపోయే వరకూ పదవిలో కొనసాగారు.

తండ్రి తర్వాత కుమర్తెదే రికార్డు ఇందిరమ్మ వరుసగా 11ఏళ్ల 59 రోజులు ప్రధానిగా అధికారంలో కొనసాగి తండ్రి నెహ్రూ తర్వాత ఎక్కువ కాలం పదవిలో కొనసాగిన రాకార్డు స్థాపించారు 1980 జనవరి 14న చివరిసారి ప్రధాని అయిన ఇందిరమ్మ 1984 అక్టోబర్ 31న హత్యకు గురికావడంతో ఆమె చివరి పదవికాలంలోకి వచ్చిన ఆమె కుమార్డు రాజీవ్‌గాంధీ 1984 డిసెంబర్ ప్రధానిగా ప్రమాణం చేశారు. కాని క్లిష్ట రాజకీయ పరిణామాల కారణంగా ప్రధానికగా ఆయన కొనసాగిన మొత్తం కాలం 5ఏళ్ల 32 రోజులే రాజీవ్ తర్వాత ప్రధానులైన పివిసింగ్ చంద్రశేఖర్ లలో ఏ ఒక్కరూ ఏడాది పాటు ప్రధానిగా కొనసాగలేకపోయారు. వారి తర్వాత ప్రధాని అయిన కాంగ్రెస్ అధ్యక్షుడు పీవీ నరసింహారావు మరుసటి ఎన్నికల వరకూ దాదాపు ఐదేళ్లు అధికారంలో ఉన్నారు. 1990లో దేశంలో బీజేపీ బలపడిన క్రమంలో ఈ పార్టీ అగ్రనేత అటల్‌బిహారీ వాజపేయి మొదటిసారి 1996లో ప్రధానిగా ప్రమాణం చేసి మెజారిటీ లేక రెండు వారాలకే దిగిపోవాల్సి వచ్చింది. ఆయన తర్వాత ప్రధానులైన జనతాదళ్ నేతలు హెచ్‌డీ దేవెగౌడ్ ఐకే గుజ్రాల్‌లలో ఏ ఒక్కరూ కూడా ఏడాది కాలంలో పదవిలో కొనసాగిలేకపోయారు. 1998, 1999పార్లమెంటు మధ్యంతర ఎన్నికల తర్వాత వరుసగా రెండుసార్లు బీజేఈపీ నేతగా ప్రధాని ఆయిన వాజపేయి ఈ రెండు సార్లు కలిపి మొత్తం 6ఏళ్ల 64 రోజులు అధికారంలో ఉన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

## - ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు

**రామచంద్రాపురం,మార్చి 29 ప్రభాతవార్త:** అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,అలాగే పనిభారం తగ్గించాలని,సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ చెల్లించాలని,ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలని,యాప్‌ల గోల లేకుండా చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని కుప్పంబాదూరులో ఏప్రిల్ 16,17,18 తేదీలలో తిరుపతిలో జరిగే ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ అంగన్వాడీలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళా కార్మికులు తీవ్రమైన శ్రమ దోపిడీకి గురవుతున్నారని వాపోయారు. తిరుపతిలో జరిగే ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలను జయప్రదం చేయడానికి కార్మికులు,వ్యాపారులు తమవంతు ఆర్థిక,హార్థిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.సురేష్,ప్రగతశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.గంగాదేవి,యూనియన్ నాయకులు నీలాదేవి,సుభాషిణి, రాధ, ఉష,గౌతమి,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆరుద్ర పూజలు



**శ్రీకాళహస్తి,మార్చి 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం ఆరుద్ర నక్షత్రం సందర్బంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. ఏడాదిలో ఒక సారి స్వామి అమ్మవార్లు అమ్మవారి పుట్టినిల్లు అయిన ఊరందూరు గ్రామానికి వెళ్ళటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను కన్నులుమిరుమిట్లు కొల్పునట్లు రాజేష్ గురుకుల్ అలంకరించారు. తరువాత అంగరంగ వైభవంగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో సన్నిధి వీధి, పానగల్ మీదుగా భక్తుల హారతులందుకుంటూ ఊరందూరు గ్రామానికి తీసుకెళ్లారు. నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో పూజలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను ప్రతి ఏడాది ఒక రోజు స్వామి అమ్మవార్లను ఊరందూరు గ్రామానికి వెళ్ళి అక్కడ పూజలు అందుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో స్వామి అమ్మవార్లను ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలోని అరుద్ర మండపంలో స్వామి అమ్మవార్లను కొలువు తీర్చి స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, షోడషాభిషేకాలు నిర్వహించారు. తరువాత రక రకాల పూలతో అలంకరించి ధూపదీపనైవేద్యాలు అందించారు. ఈ ఉత్సవంలో ఊరందూరు వాసులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. విశేష హారతులందించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు పసల సుమతి, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,దక్షిణామూర్తి గురుకుల్, వేదపండితులు అర్ధగిరి శర్మ ఊరందూరు గ్రామానికి చెందిన ఆలయాల పూజారి జనార్ధన్‌శర్మ, చిన్నఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య గ్రామ పెద్దలు తులసీరాంరెడ్డి, పోలిరెడ్డి, చంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రామిరెడ్డి,కృష్ణయ్య, గోపిగౌడ్, నీలకంఠారెడ్డి, గురవయ్య, ధర్మయ్య, శ్రీనివాసులురెడ్డి,రామచంద్రారెడ్డి, మురళి, రంగయ్య భక్తులు పాల్గొన్నారు. పానగల్‌లో పండగ వాతావరణం: బుధవారం అరుద్ర నక్షత్రం సందర్బంగా స్వామి అమ్మవార్లు ఊరందూరు గ్రామానికి వెళ్ళి పూజలందుకొని తిరుగు పయనంలో పానగల్‌ను పండగ వాతావరణం కల్పించారు. పానగల్ మొత్తం మామిడి తోరణాలు,అరటి చెట్లతో ముస్తాబు చేసారు.స్వామి అమ్మవార్లు రాక సందర్బంగా ఎంతో చక్కగా ఇంటింటి వాకిలి వద్ద ముగ్గులతో ముస్తాబు చేసారు. ఇంటింటి వద్ద స్వామి అమ్మవార్లకు మంగళహారతులందించారు.

# అన్ని వర్గాలకు ధైర్యం చెబుతూ

## - అశేష జనవాహిని నడుమ లోకేష్ పాదయాత్ర

**సోమందేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర బుధవారం సోమందేపల్లి మండల కేంద్రంలో జన సందోహం నడుమ కొనసాగింది. అడుగడుగునా లోకేష్‌కు సమస్యలు చెప్పుకునేందుకు అన్ని వర్గాల వారు వచ్చారు. తమ సమస్యలు చెప్పుకుని ఆవేదన చెందారు. అంతకు మునుపు ఉదయం నల్లగొండ్రాయుని పల్లి విడిధి కేంద్రం వద్ద ఉదయం 7 గంటల నుంచే లోకేష్‌తో సెల్ఫీల కోసం వందలాది మంది ఎగబడ్డారు. అనంతరం పాదయాత్ర ప్రారంభిస్తూ ఎస్సీ కాలనీ వద్ద మహిళలకు అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. అనంతరం వినాయక్‌నగర్‌లో చేనేత కార్మికుని ఇంటికి వెళ్లి మగ్గాలను పరిశీలించారు. వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద హాజరైన జన సందోహానికి అభివాదం తెలుపుతూ ముందుకు కొనసాగారు. కొత్తపల్లి క్రాస్, వైఎస్ఆర్ సర్కిల్ గుండా కొనసాగుతూ.. టీడీపీ నాయకుడు మునిమడుగు వెంకటరాముడు ఇంటి వద్ద గజ మాలతో లోకేష్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. రైతులు, చేనేతలు చేనేత వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. టిడిపి పథకాలను ఆపేసి రాక్షస ఆనందం పొందుతోందని విమర్శించారు. అధికారంలోకి రాగానే వాటన్నింటిని పునరుద్దరిస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాలను ఆదుకుంటామన్నారు. అనంతరం పాదయాత్ర పెనుకొండ మండలంలోని మిషన్ తాండా వద్దకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు లోకేష్


ఎన్టీఆర్ సర్కిల్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న నారా లోకేష్

వెంట స్వచ్ఛందంగా పాదయాత్రలో పాల్గొని టిడిపికి జైజైలు పలుకుతూ.. చంద్రబాబు జిందాబాద్.. లోకేష్ నాయకత్వం వర్దిల్లాలి అంటూ పిలుపునిచ్చారు.

లోకేష్ రాక సందర్భంగా సోమందేపల్లి మండలం పసుపుమయమైంది. ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు, పెద్ద ఎత్తున బాణా సంచాలు పేలు ఓచతూ అడుగడుగునా అభిమానులు ఆయనకు స్వాగతం పలకడం, ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి రావడం విశేషం.

# భాస్కరరెడ్డి హత్యకేసు నిందితులకు జీవిత ఖైదు!

**తాడిపత్రి,మార్చి29, ప్రభాతవార్త:** తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని అప్పేచెర్లకు చెందిన భాస్కరరెడ్డి హత్యకేసు నిందితులకు ఇద్దరికి గుత్తి 6వ అదనపు జిల్లా జడ్జి బుధవారం జీవిత ఖైదు విధించారు. సరిగ్గా 8 ఏళ్ల కిందట 2015లో అప్పేచెర్లకు చెందిన భాస్కరరెడ్డి క్రిష్టిపాడు సహకార సొసైటీ కార్యాలయంలో హత్యకు గురైన విషయం విదితమే. సొసైటీ ఎన్నికల్లో భాగంగా సమావేశమైన సందర్భంలో ప్రత్యర్థులు భాస్కరరెడ్డిని హతమార్చారు. దీంతో మృతుని బంధువు చిట్టెంరెడ్డి దత్తాత్రేయరెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ లక్ష్మన్న 15 మందిపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు నివేదికను కోర్టుకు సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ అనేక మలుపులు తిరిగి బుధవారం తుది తీర్పుకు నోచుకుంది. ఈ హత్యకేసుకు సంబంధించి రెండవ ముద్దాయి గురుప్రసాద్, నాలుగవ ముద్దాయి గుర్రం శ్రీనివాసులుకు జీవిత ఖైదుతో పాటు చెరో రూ. వెయ్యి జరిమానా విధించారు. 6వ, 9వ ముద్దాయిలు గుర్రం సుధాకర్, గుర్రం శేషాచలపతిలకు 6 నెలల జైలు శిక్ష విధించారు. మరో ఇద్దరికి రూ. వెయ్యి చొప్పున జరిమానా విధించారు. ఈ హత్యకేసులో ప్రధాన, మొదటి నిందితుడు వెంకటేష్ నాయుడు పరారీలో ఉండటంతో అతనిపై ఇంకా విచారణ జరగాల్సి ఉంది. వీరు ఏడుగురు పోగా మరో 8 మంది నిందితులను నిర్దోషులుగా పేర్కొంటూ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసుకు సంబంధించిన నిందితులను, సాక్షులను కోర్టు ముందు హాజరుపరచి తీర్పు వెలువడేందుకు కృషి చేసిన డీఎస్పీ వీఎన్‌కే చైతన్య, పెద్దవడుగూరు ఎస్సై రాజశేఖర్‌రెడ్డి, ఏపీపీ సుధీర్‌రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ మారుతిలను ఎస్పీ ఫక్కీరప్ప ప్రత్యేకంగా అభినందించారు. 2014 వరకు జేసీ సోదరుల ప్రధాన అనుచరుడుగా ఉన్న అప్పేచెర్ల భాస్కరరెడ్డి తదనంతర పరిణామాల్లో జేసీ సోదరులు తెదేపా తీర్థం పుచ్చుకోవడంతో భాస్కరరెడ్డి మాత్రం వైకాపాలో చేరాడు. ఈ మార్పు జరిగిన కొన్ని నెలలకే క్రిష్టిపాడు సహకార సొసైటీలో జరుగుతున్న మార్పులు, చేర్పుల నేపథ్యంలో 2015 మార్చి 31న ఘర్షణ చోటు



చేసుకుంది. ఈ ఘర్షణలో ప్రత్యర్థులు వెంకటేష్ నాయుడు, గురుప్రసాద్ తదితరుల చేతిలో భాస్కరరెడ్డి సొసైటీ కార్యాలయంలోనే హత్యకు గురయ్యాడు. తదనంతరం తరచూ అప్పేచెర్ల గ్రామంలో చెదురు మదురు సంఘటనలు చోటు చేసుకోవడం, పోలీసులు పికెట్‌ను ఏర్పాటు చేయడం, అప్పేచెర్లను అత్యంత సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డుల్లోకెక్కించడం వంటి సంఘటనలు చకచకా జరిగిపోయాయి. అప్పటి నుంచి వెంకటేష్ నాయుడు తరచూ వాయిదాలకు గైర్హాజరవడం, పోలీసులు అరెస్టు చేసిన తర్వాత కూడా బెయిలు మీద వచ్చి పరారవడం గతంలో తీవ్ర చర్చనీయాంశంగా మారేది. ఇతను నేటికీ పరారీలోనే ఉండటం విశేషం.

ఈ కేసులో వెంకటేష్ నాయుడును మినహాయించి 14 మందిపై విచారణ జరిపి కోర్టు తుది తీర్పును వెలువరిచింది. ఈ తీర్పు వెలువడిన నేపథ్యంలో అప్పేచెర్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సహారా బాధితులకు వెంటనే నగదు చెల్లించాలి!

**శ్రీకాళహస్తి, మార్చి 29 ప్రభాతవార్త** దేశభక్తి ముసుగులో సహారా ఆర్థిక నేరాలు ఎక్కువైపోయానని బాధితులకు వెంటనే వారి నగదు చెల్లించాల్సిందే అని ఏఐజెఏఎస్‌ఎం జాతీయ అధ్యక్షురాలు పూజిత డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సహారా ఇండియా సంస్థ లక్షలకోట్లు ఆర్థిక నేరాలకు పాల్పడిందని కారాగారంలో ఉండాల్సిన సంస్థ అధినేత శుభ్రతోరాయ్ ఫెరోల్ పై ఎంచక్కా బయట తిరుగున్నాంటూ ధ్వజమెత్తారు. సంస్థ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఉదాసీన వైఖరి వల్ల ఆర్థిన నేరగాళ్ళు ధర్జాగా తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. ఆర్థిక సుస్థిరత కల్పిస్తామని, పేద, మద్య తరగతి వర్గాల ప్రజలకు ఆశ చూపి, స్కీములుపెట్టి స్కాములు చేసిందని దుయ్యబట్టారు. రియల్ వ్యాపారం పేరిట పేదల వద్ద డబ్బులువసూలు చేసి వాటిని దారి మళ్ళించి దేశ వ్యాప్తంగా 101 పట్టణాల్లో లక్షల ఎకరాల భూములను సహారా కొనుగోలు చేసిందని ఈభూములు ఏమయ్యాయని ప్రశ్నించారు. శ్రీకాళహస్తి పట్టణంలోనే సుమారు 15వేల మందికి పైగా బాధితులు ఉండడం బాధాకరమన్నారు. వీరి వల్ల దేశ వ్యాప్తంగా నాలుగు వేలకు పైగా సహారా బాధితులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. సహారా ఆర్థిక నేరాలపై సిట్ వేసి ఆర్థిక నేరగాళ్ళపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సహారా బాధితులకు న్యాయం జరిగేలా ఏప్రిల్ 3న తిరుమలకు పాదయాత్ర చేపడుతున్నామని, 4న తిరుపతిలో మహాసభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తి ప్రాంత బాదితులు సాయం కోసం 9121099373 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. సమావేశంలో దీపిక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన పేదల ఆత్మగౌరవం నుండి ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం

## -జగ్గయ్యపేటలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**జగ్గయ్యపేట, మార్చి 29, ప్రభాతవార్త :** సమాజంలో అణగారిన పేద కుటుంబాల ఆత్మగౌరవం నుండి, తెలుగు ప్రజల ఆత్మాభి మానాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టే విధానాలకు స్వస్తిచెపుతూ నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు, మహిళల అభ్యున్నతి కోసం తెలుగదేశం పార్టీ ఆవిర్భవించిందని పలువురు టిడిపి నాయకులు ఉద్ఘోదించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఉద్ఘాటించిన మాటలను గుర్తుచేసుకోవాలని పేర్కొంటూ తెలుగు దేశంపార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం, నియోజక వర్గ పరిధిలో నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసం నుండి ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు పాత మున్సిపల్ కార్యాలయ కూడలి లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీమున్సి పల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఘనుడు ఎన్టీఆర్ అని వేదమూర్తుల అభ్యున్నతి కోసం తెలుగుదేశంపార్టీ ఆవిర్భవించిందని. ఎన్టీ రామారావు ఒక వ్యక్తి కాదని తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలకు విస్తరింపజేసిన మహోన్నత మహాశక్తి అని శ్లాఘించారు. తొలుత రాజగోపాల్ ఇంటి నుండి ర్యాలీగా బయలుదేరిన కార్యకర్తలు 25 ప్రాంతాల్లో పార్టీ జెండా పండుగలుచేశారు. కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, పార్టీ నాయకులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, నూకల కుమారరాజ, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, గట్టిడి దుర్గాప్రసాదు, కానూరి కిషోర్, కళ్యాణం సోదరులు, పద్మనాభుని కుటుంబ రావు, గుత్తా సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, సామినేని మనోహర్, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్, ఇర్రి నరసింహా రావు, గల్లా సంధ్యారాణి, కంచేటి గీత, జి నాగరాజు, కర్ల శాంతకుమారి, వేదులాపురి సైదా, వై బోస్, సూర్యదేవర బుచ్చిబాబులు పాల్గొన్నారు.

# వచ్చే 15 నుంచి ధాన్యం సేకరణ

ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను లభించే వరకు గిడ్డంగుల్లో నిల్వ చేసుకునే వీలు కల్పిస్తోంది. ఉద్యాన పంటలతో అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ అంశాలను సిఎం జగన్ సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు. వ్యవసాయరంగానికి తమ ప్రభుత్వం చేయూతగా నిలుస్తున్న విషయం తెలిపారు. ఇప్పటికే వ్యవసాయరంగానికి రూ.11,589 కోట్లు 2023-24 ఆర్థిక బడ్జెట్‌లో కేటాయించారు. వ్యవసాయానికి ప్రత్యేకించిన బడ్జెట్‌లో రూ.41,436 కోట్ల కేటాయించారు. రైతులకు కావాల్సిన అన్ని సేవలను గ్రామ స్థాయిలోనే అందిస్తున్నామన్నారు. 8,837 రైతుభరోసా భవనాలు, వివిధ స్థాయిలో ఉన్నాయన్నారు. ఆర్బీకెలను మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. 155లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగిందన్నారు. ఆర్‌బికెలు 10,778 కేంద్రాలకుగాను 172 అర్బన్, 363 గ్రామీణ సొంత భవనాలు మొత్తం 535 సొంత భవనాలు ఉన్నాయన్నారు. మిగిలిన 10,243 కేంద్రాలు శాశ్వత భవనాలు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరయ్యాయన్నారు, 2022-23 సంవత్సరానికి మన దేశం తరపున ఎఫ్‌ఏ ఛాంపియన్ అవార్డుకు రైతు భరోసా కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయన్న విషయాన్ని మనం కీలకంగా గుర్తించాన్నారు. మనం వ్యవసాయంలో తీసుకుని వస్తున్న సంస్కరణలకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉండటమే కాకుండా ఒక రోల్‌మోడల్‌గా తీసుకుంటున్నారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు బృందం ఇటీవల వ్యవసాయంలో మనం చేపట్టిన మార్పులు ఇతరంశాలపై ప్రశంసలు తెలిపిందన్నారు. అందుకే వ్యవసాయ అనుబంధ రంగాల ప్రగతిలో రైతు భరోసా కేంద్రాలు నూతన చరిత్రను సృష్టిస్తున్నాయన్నారు.. ఆర్‌బికె ఛానల్, రైతు భరోసా మాస పత్రిక పనిచేస్తున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలకు రూ.41,55 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. మన ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి ఎన్నడు లేనంతగా రికార్డు స్థాయిలో 175 లక్షళ మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. ఇక 2021-22 సంవత్సరంలో గులాబ్ తుఫాను, నవంబర్ 2021 అధిక వర్షాలు వచ్చినా కుడా ఆహార ధాన్యాల ఉత్పత్తి 155 లక్షల మెట్రిక్ టన్నులు నమోదైందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 169 లక్షల మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యాలు దిగుబడులు వస్తాయనిఅంచనా వేసామన్నారు. చిరుధాన్యాలు సమగ్ర సాగు విధానం తీసుకుని వచ్చామన్నారు. చిరు ధాన్యాల సాగు హెక్టారుకు రూ.6వేల ప్రోత్సాహకం అందిస్తామన్నారు. రాష్ట్రంలో పట్టుపరిశ్రమ ప్రగతి పథంలో ఉందన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకుంటున్నామన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు, ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 1.61 లక్షల మంది రైతులకు లబ్ది చేకూర్చుతామన్నారు. మార్కెటింగ్ శాఖ అబివృద్ధికి రూ.513,74కోట్లు కేటాయిస్తామన్నారు. సహకారశాఖకు సంబంధించి రూ.233,71 కోట్లు, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అభివృద్ధికి రూ.100కోట్లు, ఆహార పరిశ్రమలు ప్రోత్సహకాలకు రూ.146.41 కోట్లు. ఫుడ్ ప్రాసెసింగ్ కోసం రూ.286,41 కోట్లు కేటాయించామన్నారు. ఆచార్య ఎన్జీరంగా వర్శిటీకి రూ.472.57 కోట్లు, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి రూ.102.04 కోట్లు, ఆంధ్రప్రదేశ్ మత్స్యవర్శిటీ రూ.27,45కోట్లు, వెంకటేశ్వర పశువైద్య వర్శటీకి రూ.138.50కోట్లు, వైఎస్సార్ పశునష్టం పరిహారం కోసం రూ.150 కోట్లు, పశువుల వ్యాధి నిరోధక టీకాలకు రూ.42.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత రెండేళ్లుగా వ్యవసాయ, అనుబంధరంగాల్లో జాతీయాభివృద్ధి రేటుకన్నా మన రాష్ట్ర వృద్ధి రేటు అధికమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు. 2021-22లో జాతీయ స్థాయిలో 10శాతం వృద్ధి ఉందన్నారు, రాష్ట్రం 13.07 శాతం వృద్ధి సాధించిందన్నారు. అదే విధంగా 2022-23లో జాతీయ స్థాయిలో 11.2శాతం వృద్ధి నమోదు, రాష్ట్ర వృద్ధి రేటు 13,18 శాతం నమోదైందన్నారు. ప్రస్తుత ధరల ఆధారంగా ఈ వృద్ధి రేటును లెక్కించినట్లు తెలిపారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన ఈ 44నెలల కాలంలో రైతు పక్షపాతిగా చిరునవ్వుతో వ్యవసాయ, ఇతర అనుబంధ రంగాల కోసం 1,54లక్షల కోట్లు ఖర్చుచేసిన విషయాన్ని ప్రకటిస్తామన్నారు. రైతు భరోసా-పీఎం కిసాన్ కోసం 27062.09 కోట్లు, సున్నా వడ్డీ పంట రుణాల కోసం రూ.1442.66 కోట్లు, ఉచిత పంటల భీమా కోసం రూ.6684.84 కోట్లు పంట నష్టపరిహారంగా రూ.1911.81 కోట్ల విలువగల యంత్ర పరికరాలతో వైఎస్సాఆర్ యంత్ర సేవా పథకంలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఏర్పాటుకు రూ.240,67 కోట్లు రాయితీ, ఉచిత వ్యవసాయ విద్యుత్తు రాయితీ, పగటి పూట 9గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపునకు, గత ప్రభుత్వ విద్యుత్తు బకాయిలతో సహా రూ.53,645 కోట్లు ఇప్పటి వరకు చెల్లించిందన్నారు వ్యవసాయానికి సంబంధించి అధికారులకు జారీ చేసిన ఆదేశాల్లో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏప్రిల్‌లో 4225 సిహెచ్‌సీలకుయంత్ర పరికరాలు, జూలైలో టార్పాలిన్లు, జూలై నుంచి డిసెంబరు వరకు మూడు విడుతలుగా స్ప్రేయర్లు పంపిణీ చేసా_ మన్నారు.. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు, వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సిఎం వైఎస్ జగన్ అన్నారు. వ్యవసాయశాఖా మంత్రి గోవర్ధన్‌రెడ్డి, అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ సలహాదారుడు శివప్రసాద్‌రెడ్డి, ఏపీ అగ్రోస్ చైర్మన్ బి.నవీన్ నిశ్చల్, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ దివ్వేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమీషనర్ పి,హరికిరణ్, ఉద్యానవన శాఖ కమీషనపర్ ఎస్‌ఎస్ శ్రీధర్, మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ పాండే, ఏపీఎస్‌ఎస్‌డీసీఎస్ వీసీ అండ్ ఎండీ డాక్టర్ గెడ్డం శేఖర్‌బాబు, ఏపీ అగ్రోస్ వీసీ అండ్ ఎం.డీ డాక్టర్ ఎస్, కృష్ణమూర్తి పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎపిలో మళ్లీ అధికారంలోకి వస్తాం

● విభజనకంటె సైకో సిఎం జగన్ వల్లే ఎక్కువ నష్టం ● తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం తెస్తా ● హైదరాబాద్‌లో జరిగిన పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ సభలో చంద్రబాబు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి27:** సంక్షేమానికి నాంది పలికింది తెలుగుదేశం అని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే ఆలోచించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. బుధవారం సాయంత్రం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ సభ జరిగింది. వేదికపై ఉన్న ఎన్టీఆరన విగ్రహానికి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాను విష్కరించారు. వేదికపై కేక్ కట్ చేశారు. అనంతరం భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. రాజకీయ చరిత్రను తిరగరాసిన రోజు మార్చి 29 అని వెల్లడించారు. తనకు ఎంతో గుర్తింపునిచ్చిన తెలుగుజాతి కోసం ఎన్టీఆర్ పార్టీ పెట్టారని వివరించారు. టిడిపికి ఎప్పుడూ స్పష్టమైన విజన్ ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలో అన్ని చోట్లా తెలుగువారు ఉన్నారని, తెలుగవారంతా వసుదైక కుటుంబంగా ఉండటం మన అదృష్టమని పేర్కొన్నారు. తెలుగుజాతి మొత్తం గ్లోబల్ సిటిజెన్స్‌గా మారారని, నాడు హైదరాబాద్‌ను మానవ వనరుల అభివృద్ధి కేంద్రంగా అభివృద్ధి చెశామని వెల్లడించారు. తన తర్వాత వచ్చిన సిఎం కేసిఆర్ సహా అందరూ హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడ్డారని, వారికి అభినందలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా రాష్ట్రాభివృద్ధి కొనసాగించారని, వైఎసన హైదరాబాద్ మెట్రోను పక్కన పెడితే రోశయ్య గాడిలో పెట్టారని వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు తానే కట్టానని తన మనస్సాక్షికి తెలుసునని స్పష్టం చేశారు. పేరు, ఓటు కోసం కాదు తెలుగుజాతి కోసం నేను పనిచేశానని ఉద్ఘాటించారు. ఏపీ రాజధాని కోసం 33వేల ఎకరాలు రైతులు ఇచ్చారని, హైదరాబాద్ దీటుగా అమరావతి నిర్మాణం చేపట్టామని తెలిపారు. కృష్ణా-గోదావరి అనుసంధానం చేపట్టామని చంద్రబాబు వివరించారు. ఏపీలో విధ్వంసం చేయడానికి జగన్ పుట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రే రాజధానిని సర్వనాశనం చేయడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర విభజన కంటే సైకో సిఎం జగన్ వల్లే ఏపికి ఎక్కువ నష్టం జరుగుతోందని విచారం వ్యక్తం చేశారు. ఆయన్ను సైకో అనలా? దద్దమ్మ అనాలా? చేతకాని వ్యక్తి అనాలా? రాష్ట్రాన్ని నాశనం చేయడానికి పుట్టాడు అనాలో అర్థం కావడం లేదు, పులివెందులలో తుపాకీ సంస్కృతిపై జగన్ సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఏపీలో గంజాయి, గొడ్డలి కల్చర్‌కు జగనే కారణమని తెలిపారు. ఏపీలో జగన్ మూడు ముక్కలాట ఆడుతున్నారని, జగన్ పాలనతో అభివృద్ధి 30 ఏళ్ల వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ సర్కార్‌పై తిరుగుబాటు ప్రారంభమైందని, ఏపీ పునర్ నిర్మాణం కోసం టిడిపి అధికారంలోకి రాబోతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్స్‌లో తిరుగుబాటుకు మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం, ఏపీలో అధికారంలోకి వస్తాం, రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తెస్తామన్నారు. తెలుగుజాతిని గ్లోబల్ లీడర్స్‌గా తయారు చేయాలన్న సంకల్పం తీసుకుంటున్నానని, 2047 నాటికి ప్రపంచంలోనే పవర్‌ఫుల్ కమ్యూనిటీగా తెలుగువారు ఉండాలని, అందుకోసం కృషి చేస్తానని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించాలని, పేదలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. 12శాతం జనాభా రోజుకు రూ.150 అర్జిస్తుండటం బాధగా ఉందని, ఒక శాతం జనాభా 62శాతం సంపదను అనుభవించే పరిస్థితి వచ్చిందని, అందరూ కలిసి నిరుపేదలకు అండగా ఉండాలని తెలిపారు. మీరు బాగుండటమే కాదు, మీతో సమానంగా కొంతమందిని పైకి తీసుకువచ్చే బాధ్యత మీది... మిమ్మల్ని గౌరవించే బాధ్యత మాది అని పేర్కొన్నారు. కుటుంబాలను దత్తత తీసుకోవాలని, అన్ని కులాలు, మతాలు, ప్రాంతాలు, వృత్తులకు న్యాయం చేయాలని, పేదవాడిని కోటీశ్వరుడిని చేసే బాధ్యత సమాజానిది, అందుకోసం ప్రణాళిక తయారు చేస్తా, ఇదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని వివరించారు.

1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, 93లో ఇంటర్నెట్ విప్లవం వచ్చిందని తెలిపారు. ఈ రెండింటిని అందిపుచ్చుకుంటే ప్రపంచంలో తెలుగుజాతికి తిరుగుండదని ఆ రోజు నుంచే భావించామని, అందుకే విజన్ 2020 రూపొందించామన్నారు. అప్పుడు 25-35 ఇంజనీరింగ్ కాలేజీలు ఉంటే వాటి సంఖ్యను 300 చేశామని, నన్ను ఆ రోజు ఎవరూ అర్థం చేసుకోలేదని, ఇంజనీరింగ్ కాలేజీలు ఎందుకు అని అడిగారని పేర్కొన్నారు. కానీ ఇవాళ ఆ కాలేజీల వల్ల ఎందరి జీవితాలు మారాయో, ఎందరు కోటీశ్వరులు అయ్యారో అందరికీ తెలుసునన్నారు. పాతికేళ్ల కిందటి హైదరాబాద్ ఎలా ఉంది, ఇప్పుడు హైదరాబాద్ ఎలా ఉంది? హైటెక్ సిటీ తీసుకువచ్చారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశాను. ఆర్టీసీలో కండక్టర్లుగా ఆడబిడ్డలు పనిచేస్తున్నారు. అదీ తెలుగుదేశం గొప్పదనం అని చెప్పారు. ఈ సందర్భంగా సంస్కరణలకు ఆద్యుడు పీవీ నరసింహారావుకు ఘన నివాళి అర్పిస్తున్నానని, దేశాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించారు. నాడు ఆయన తీసుకువచ్చిన సంస్కరణలను నేను ధైర్యంగా అనుసరించి రెండో తర సంస్కరణలు రూపొందించాను, వాటికి టెక్నాలజీ జోడించానని తెలిపారు. విజన్ 2020ని రూపొందించింది అప్పుడే, చాలా మంది దాన్ని 420 విజన్ అన్నారు, ఇప్పుడా 420లు అడ్రస్ లేకుండా పోయారు. నాడు సెల్‌ఫోన్ తిండి పెడుతుందా అన్నారు. ఇవాళ అందరి వద్ద సెల్‌ఫోన్లు ఉన్నాయి. భర్త లేకుండా భార్య ఉంటుంది. భార్య లేకుండా భర్త ఉంటారు. కానీ సెల్‌ఫోన్ లేకుండా ఎవరూ ఉండరు, నేను సెల్‌ఫోన్ తీసుకువచ్చినట్లు చెప్పుకుంటున్నానని చాలా మంది ఎగతాళి చేస్తున్నారు. సెల్‌ఫోన్ తీసుకువచ్చింది నేను కాదు. నేను ఇచ్చిన రిపోర్ట్ వల్లే భారత్‌లో సెల్‌ఫోన్లు వచ్చాయి. ఇదే కాదు అనేక సంస్కరణలకు టిడిపి పాటుపడింది అని చంద్రబాబు వివరించారు,. దేశ విదేశాల్లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు జరపాలని నిర్ణయించామని తెలిపారు. ఇవాళ మొదటి సమావేశం నిర్వహించామని, మళ్లీ రాజమండ్రిలో మహానాడు నిర్వహిస్తామన్నారు. ఈ మధ్యలో 98 ఎన్టీఆర్ శతజయంతి సభలు జరుపుతామని తెలిపారు. హైదరాబాద్‌లో మొదటి మీటింగ్ అయితే, రాజమండ్రిలో 100వ మీటింగ్ జరుగుతుందని వివరించారు. తెలుగు జాతి గర్వపడే విధంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు తెలంగాణలో అన్ని ప్రాంతాల్లో అన్ని గ్రామాల్లో చేస్తామని, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని గ్రామాల్లో, అన్ని ప్రాంతాల్లో చేస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కూడా చేస్తామని, ఆస్ట్రేలియాలో చేస్తామని, అమెరికాలో కూడా చేస్తామని తెలిపారు.

ఎన్టీఆర్ వంటి మహానీయుడ్ని అందరూ గౌరవించుకోవాలని చెప్పారు. అలాంటి మహనీయుడ్ని గౌరవిస్తూ ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రూ.100 ప్రత్యేక నాణెం తీసుకువచ్చిందని, అందుకు ప్రధాని మోడీకి మరొక్కసారి సభా ముఖంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

# అధికారంలోకి వస్తే అన్నివిధాల ఆదుకుంటాం

## - ఆత్మీయ సమావేశంలో నారాలోకేష్

**పెనుకొండ మార్చి 29 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ వ్యాపారస్తులకు ఎప్పుడు అండగా ఉంటుందని అధికారంలోకి వస్తే మీకు అన్ని విధాలుగా ఆదుకుంటామని నారాలోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని ఎన్ గ్రాండ్ కన్వెన్షన్‌లో వ్యాపారస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



వ్యాపారస్తులతో మాట్లాడుతున్న నారాలోకేష్

వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను నారాలోకేష్‌తో చర్చించారు. జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. పన్నుల భారంతో వ్యాపారాలు చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. చెత్త పన్ను, బోర్డు పన్ను పెరిగిన కరెంట్ చార్జీలు బాత్‌రూపంపై పన్ను ఇలా అనేక భారాలతో వ్యాపారాలు నిర్వహించలేని దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులకు జే ట్యాక్స్‌లు కట్టలేక వ్యాపారాలు మూసుకున్నామని వారు వాపోయారు. వైసీపీ ప్రభుత్వం ప్రాపర్టీ ట్యాక్స్ విపరీతంగా పెంచడంతో అద్దెలు పెరిగి వ్యాపారాల్లో ఏమి మిగలడం లేదని విమర్శించారు. కరోనా సమయంలో చిరు వ్యాపారులను ఆదుకుంటామని జగన్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఈ రోజు వరకు రీస్టార్ట్ ప్యాకేజీ ఇవ్వలేదన్నారు. చిన్న పరిశ్రమలు నిర్వహించే వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందించడం లేదని వారు ఆరోపించారు. వ్యాపారాలు నిర్వహించడానికి ప్రభుత్వ రుణాలు ఇవ్వడం లేదని తెలిపారు. ఇసుక లేక నిర్మాణ రంగం రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అయ్యిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న పెట్రోల్ బంకుల యజమానులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గతంలో నెలకి రూ. 5 లక్షలు లీటర్ల డీజల్ అమ్మేవాళ్ళమని ఇప్పుడు పక్క రాష్ట్రాల కంటే ఏపిలో డీజల్ 12 రూపాయిలు పెట్రోల్ రూ. 120 రూపాయిలు ఎక్కువ ఉందన్నారు. దీంతో మా పెట్రోల్ బంకులు మూసుకుని రోడ్డు పడ్డామని లోకేష్ వద్ద గోడును వెల్లగక్కారు. లోకేష్ మాటాడుతూ జగన ఏపి బ్రాండ్ ఇమేజ్‌ని డ్యామేజ్ చేశారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి రాష్ట్ర ఇమేజ్‌ను దెబ్బతియ్యలేదన్నారు. జగన్ పాలనలో వ్యాపారస్తులను వేధించారు. చెత్త పన్ను బోర్డు పన్ను బాత్ రూం పన్ను, ఏఎల్ డి ఏసిడి పేరుతో విద్యుత్ ఛార్జీల బాదుడు ఇలా వ్యాపారస్తుల పై పన్న విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ అడ్డగోలుగా పెంచి వ్యాపారస్తులపై పెను భారంం మోపారన్నారు. జే ట్యాక్స్ కట్టలేక వ్యాపారులు మూసుకున్న వారు ఎంతో మంది ఉన్నారన్నారు. కరోనా తరువాత ఇస్తామన్న రీస్టార్ట్ ప్యాకేజ్ వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదని ఆయన విమర్శించారు. జగన్ పాలనలో పెట్రోల్, డిజిల్ ధరల్లో ఏపి దేశంలో నెంబర్: 1 గా నిలిచిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్ డీజల్ పై పన్నులు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. ఆక్వా రంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసాదన్నారు. జగనట్ ఆక్వా రంగానికి ఇచ్చే సబ్సిడీలు అన్ని రద్దు చేశాదని అన్నారు. ఒక్క కియా వలన ఉమ్మడిఅనంతపురం జిల్లాలో తలసరి ఆదాయం 30 వేలు పెరిగిందన్నారు. వైపీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అనుబంద సంస్థలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని ఆయన ధ్వజమెత్తారు. అనుబంధ సంస్థలు కూడా వచ్చి ఉంటే ఇంకో లక్ష ప్రత్యక్ష పరోక్ష ఉద్యోగాలు జిల్లాలో వచ్చేవని వివరించారు. జగన్ పాలనలో జే ట్యాక్స్ కట్టని వాళ్లపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తుందని వ్యాపారస్తుల ఇళ్లలో గంజాయి పెట్టి అరెస్ట్ చేయించి ఇబ్బందులకు గురి చేస్తున్న వైపీపీ ప్రభుత్వం అన్నారు. జగన్ పాలనలో ఇసుక, సిమెంట్ ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. దీంతో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతింది. ఒక్క అక్రమ ఇసుక రవాణా ద్వారానే జగన్‌కి రోజుకు 3 కోట్లు అక్రమ సంపాదన వస్తోందని లోకేష్ ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇసుకు తక్కువ ధరకు అందిస్తామని వ్యాపారస్తులకు ఆయన హామి ఇచ్చారు.

# ప్రతిభకు ఆర్థిక ప్రోత్సాహం - విద్యార్థులకు నగదు

## బహుమతి అందజేసిన విసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి29, ప్రభాతవార్త:** ప్రతిభను ప్రోత్సహించేవారు చాలా అరుదు. అటువంటి వారిలో ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ ముందువరుసలో ఉంటారు. ప్రతిభ ఎక్కడున్నా దానిని ప్రోత్సహించేందుకు శక్తివంచనలేకుండా తనవంతు బాధ్యతగా తనదైనశైలిలో ఆయన సహకారం అందిస్తారు. ఆచార్య కె.మధుబాబు కన్వీనర్‌గా ఈనెల 15వ తేదీనుంచి 17వ తేదీ వరకు జరిగిన అకడమిక్ ఎగ్జిబిషన్‌లో ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన ఆలోచనలతో వినూత్న ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. వారు చేసిన ప్రాజెక్టులకు పలు ప్రశంసలు అందాయి. వాటికి కార్యరూపం జతచేస్తే కొత్త ఆవిష్కరణలకు దారితీస్తాయని భావించి వర్సిటీ వారిని ఆర్థిక సహకారంతో అభినందించింది. ఒక్కొక్క ప్రాజెక్టుకు రూ.20 వేలు నగదు బహుమతిని అభినందన కార్యక్రమంలో విద్యార్థులకు వీసి అందజేశారు. ఇటువంటి ప్రాజెక్టులు భవిష్యత్‌లో మరిన్ని ఆవిష్కరణలు చేసి వర్సిటీ ఖ్యాతితో పాటు మీ ఎదుగుదలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య కరుణ మాట్లాడుతూ విద్యార్థుల శ్రమ అభినందనీయమన్నారు. ఆచార్య మధుబాబు మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలకు వర్సిటీ వేదికగా నిలవాలని అన్నారు. అకడమిక్ ఎగ్జిబిషన్ విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. నగదు బహుమతి అందుకున్న ప్రాజెక్టుల్లో 1. ప్రాజెక్ట్ అంతరిక్ష పేరుతో పి.సుజిత్, పి.పృధ్విరాజ్, పి.షారోన్, కె.నవభారవి, కె.హరిప్రసాద్‌లు కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. 2. హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ ప్రాజెక్టును జెస్విద్ క్రియో టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ క్లీన్ ఎనర్జీ - క్లీస్ డిజైన్ పేరుతో జి.సంతోష్‌కుమార్, పి.ఉదయ్‌కిరణ్‌లు రూపొందించారు. 3. గ్రెయిన్ కలెక్టింగ్ మెషీన్ పేరుతో రూపొందించిన బ్యాగ్ ఈజీ కలెక్షన్‌ను టి. సాయికుమార్,



పి.షన్ముఖ్, జి.మణికంఠ, జి.మధు, కె.నాగేంద్రలు తయారుచేశారు. 4. యాంటీ స్లీప్ అలారం ప్రాజెక్టను డ్రైవర్స్ అలారంను జె.వసంతకుమార్, సిహెచ్.మాధురి, టి.దినేష్, జి.వి.మహేశ్వరరెడ్డిలు రూపకల్పన చేశారు. 5. ట్రి-డి హబ్స్, ఏఎన్‌యులో సంయుక్తంగా డ్రోన్ టెక్నాలజీ ఇంకుబేషన్ సెంటర్ లిథోపేన్ త్రీడి ప్రింటింగ్ అండ్ డ్రోన్ టెక్ పేరుతో ప్రాజెక్టను రూపొందించారు. ఇందులో వి.జి.ఎస్ మణికంఠ, ఆర్.రూపేష్ రెడ్డి. కె.ప్రిషి, వి.హరికృష్ణలు భాగస్వాములుగా ఉన్నారు. 6. సోలార్ ట్రాకింగ్ ప్యానల్‌ను ఆర్.గౌతమ్, పి.వైభవ్, ఎం.గంగా శివగణేష్, షేక్ నాగూర్‌బిబి, ఆర్.వెంకట్ రెడ్డి, పి.ఎ.ఎన్.ఎస్.రాకేష్‌లు రూపొందించారు. వీరిని అబినందించిన వీసి నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# బిసిల ఓట్లతో గెలిచి కులగణన ఎందుకు చేయరు?

● కులగణన చేయకుంటే బిజెపికి ఇవే చివరి ఎన్నికలు ● ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'బిసి జనగణన దీక్ష' ●మద్దతు తెలిపిన కాంగ్రెస్, టిడిపి, బిఆర్‌ఎస్

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** ఇటుదేశవ్యాప్తంగా అటుఅన్ని రాష్ట్రాల్లో మేము ప్రధానిగా బిసి వర్గానికి చెందిన వ్యక్తినే నియమించామని, బిసిలంతా తమ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని గ్లోబల్ ప్రచారం చేస్తున్న బిజెపి, ఆపార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా బిసి లకు చేసిన ఒక్కమంచి పని చేయకుండా బిసివ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని బిసిల కులగణన చేయకుంటే బిజెపికి ఇవే చివరి ఎన్నికలు అవుతాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. ఈమేరకు బుధవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జాతీయ జనగణనలో బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో "బిసి జనగణ దీక్ష" ను నిర్వహించారు. దీనికి టిడిపి పార్లమెంట్ సభ్యులు కనకమెడల రవీంద్రకుమార్, టిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ తదితరులు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం ఉన్న రాజకీయ పార్టీల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్, వైఎస్ఆర్‌సిపి టిడిపి తోసహా 25పార్టీలు కులగణనకు మద్దతు తెలిపాయని ఒక్కబిజెపి మాత్రమే బిసికులగణనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుం దన్నారు. బిఆర్ఎస్ ఎంపి బిబిపాటిల్ మాట్లాడుతూ బిసి కులాలను దేశ వ్యాప్తంగా చేపట్టాలని మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తమ ప్రభుత్వం తీర్మానం చేసిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా బిసిలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్ల కాలంలో బిసిలకు ఏం చేయకుండా పొదున్న లేస్తే తాను బిసినని ప్రధాన నరేంద్రమోదీ ఎలా చెప్పుకుంటున్నారని ప్రశ్నించారు.




బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ ధర్నాలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎంపి బిబిపాటిల్

టిడిపి ఎంపి కనకమెడల మాట్లాడుతూ బిసికులగణనపై కేంద్ర ప్రభుత్వానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు లేఖవ్రాశారని పార్లమెంట్ లోపల, బయట టిడిపి పోరాడుతుందన్నారు. బిసిల సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తాము గట్టిగా నమ్ముతున్నామని ఆయన అన్నారు. ఈదీక్షలో బిసి నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్, కుమ్మర క్రాంతి కుమార్, తాంటికొండ విక్రంగౌడ్, కనకాల శ్యాం కురుమ, మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.

# జనగణన మరచిన బిజెపి

## జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మెండు జ్యోతి

**విజయవాడ, మార్చి 29, ప్రభాతవార్త :** జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మెండు జ్యోతి ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్‌క్లబ్‌లో బిసి సంక్షేమ సంఘ సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి హాజరైన పలువురు బిసి సంక్షేమ సంఘంలో చేరారు. ఆ క్రమంలో రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గానరేష్ యాదవ్‌కు కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే జనగణన చేస్తామన్న బిజెపి హామీని విస్మరించిందన్నారు. మోడీని ఎదిరించిన 7రాష్ట్రాలు జనగణన చేస్తున్నారని చెప్పారు. బిసిల కులగణనకు వైకాపా ప్రభుత్వం మద్దతిస్తుందన్నారు. ఏప్రిల్ 3,4 తేదీల్లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మెండు జ్యోతి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులుగా పోతిన వరప్రకాష్, మహిళా అధ్యక్షురాలిగా కామరూపి నాగశ్రీ, విజయవాడ మహిళా అధ్యక్షురాలిగా ఎస్‌కె నాగూర్‌బి'లను నియమించారు. సంఘం ద్వారా గుర్తింపు పొంది కొంతమంది తల్లిపాలు తాగి రొమ్ము మీద గుద్దే విధంగా వ్యవహరిస్తున్నారని, బిసి సమస్యలపై అనేక పోరాటాలు చేసిన తమ జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.

బోను దుర్గానరేష్ అధ్యక్షతన రాజమండ్రిలో 5000 మందితో సభ నిర్వహించామని, అలాంటి సభను నిర్వహిస్తే తాను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజీనామా చేస్తానని సవాల్ చేశారు.

# హొల్విలో వ్యక్తిపై హత్యాయత్నం


## - రక్తపు మడుగులో హుసేన్‌బాషా

## - ఆస్పత్రికి తరలిస్తుండగా హుసేన్‌బాషా మృతి

**కౌతాళం, మార్చి29, ప్రభాతవార్త :** మండలంలోని హాల్వి గ్రామంలో వైఎస్సార్సీపీ కార్యకర్త హుసేన్‌బాషా(45)పై హత్యాయత్నం జరిగింది. వాకింగ్ చేస్తూ తిరిగి వస్తుండగా వల్లూరు గ్రామ క్రాస్ దగ్గర ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వేటకొడవళ్లతో దాడి చేశారు. ఈ ప్రమాదంలో హుసేన్‌బాషా తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు, బంధువుల ఆయనను 108 అంబులెన్స్‌లో ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

# 500 మంది ఫైటర్స్‌తో యాక్షన్ ఎపిసోడ్

డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీస్, రోల్స్ చేస్తూ హీరోగా తనదైన వెర్సటాలిటీ తో మెప్పిస్తున్న స్టార్ నందమూరి కళ్యాణ్ రామ్.. ఆయన తాజా చిత్రం డెవిల్... దేవాన్ష్ నామా సమర్పణలో అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై నవీన్‌మేడారం దర్శకత్వంలో అభిషేక్ నామా ఈ పీరియాడిక్ డ్రామాను నిర్మిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ ఫైనల్ స్టేజ్‌కు చేరు కుంది. ప్రస్తు తం క్లైమాక్స్ చిత్రీకరిస్తున్నారు. 500 మందితో ఈ ఫైట్‌ను తెర కెక్కించటం విశేషం.. నిర్మాత అభిషేక్ నామా మాట్లాడుతూ, మా బ్యానర్‌లో ప్రతిష్టా త్మకంగా రూపు దిద్దుకుంటున్న చిత్రమన్నారు. కొత్త సినిమాల ను ప్రేక్షకులకు అందిం చాలనే తపన ఉన్న మా నందమూరి కళ్యాణ్ రామ్ మరో



డిఫరెంట్ అవతార్‌లో ఆకట్టుకోబోతున్నారని అన్నారు. సినిమా అనుకున్న ప్లానింగ్ ప్రకారం జరుగు తోం దన్నారు. ప్రస్తుతం క్లైమాక్స్‌ను చిత్రీకరిస్తున్నామని తెలిపారు. త్వరలో మరిన్ని అప్‌డేట్స్‌ను అందిస్తామన్నారు.

# 'గేమ్ చేంజర్' ఫస్ట్‌లుక్



గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ గేమ్ చేంజర్ అనే టైటిల్‌ను ప్రకటించారు. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్ ఈమూవీని నిర్మిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా గేమ్ చేంజర్ టైటిల్ రివీల్ వీడియో, ఫస్ట్‌లుక్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఇందులో ఆయన బైక్‌పై కూర్చుని వెనక్కి తిరిగి చూస్తున్న స్టైలిష్ లుక్‌లో చరణ్ కన్పిస్తు న్నారు. ఈచిత్రంలో కియారా అద్వానీ, అంజలి, సముద్రఖని, ఎస్‌జె సూర్య, శ్రీకాం త్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.



న్యూ ఫొటో లుక్: సాక్షి అగర్వాల్

# సంబరాలతో సేవ చేస్తున్న 'నాట్స్'

సరిగ్గా వందేళ్ల క్రితం తెలుగు వారందరూ సగర్వంగా ఇతను మావాడు అని చెప్పుకునే ముగ్గురు తెలుగు సినిమా మహనీయులు జన్మించారు. వారే ఘంటసాల, అల్లు రామలింగయ్య, నందమూరి తారక రామారావు.. వీరి శతజయంతి ఉత్సవాలను మే 26,27,28 తేదీల్లో న్యూజెర్సీలో ఘనంగా నిర్వహించటానికి భారీ ఏర్పాట్లు చేస్తోంది 'నాట్స్' (ఉత్తర అమెరికా తెలుగు సమితి)... ఎంతో ప్రేమతో నిర్వహిస్తున్న ఈ వేడుకల వివరాలను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నాట్స్



ప్రెసిడెంట్ బాపు నూతి, కన్వీనర్ శ్రీధర్ అప్పసాని, డిప్యూటీ కన్వీనర్ రాజ్ అల్లాడ మీడియాతో మాట్లాడారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖనిర్మాత అల్లు అరవింద్, జయసుధ, ఆస్కార్ గ్రహీత చంద్రబోస్, సాయికుమార్, ఆలీ, ఆది సాయికుమార్‌లతో పాటు అవసరాల శ్రీనివాస్, దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి, బి.గోపాల్, గోపీచంద్ మలినేని, సిరాశ్రీ, గాయకులు సింహ, దినకర్ పాల్గొన్నారు. నాట్స్ అధ్యక్షుడు బాపు నూతి మాట్లాడుతూ, తెలుగువారికి ఏకష్టం వచ్చినా తమవంతు పరిష్కారం చూపించటమే కాకుండా అక్కడున్న తెలుగువారికి సామాజిక, ఆర్థిక సంక్షేమాన్ని నాట్స్ సమకూరుస్తుం దన్నారు. ఈ ఏడాది సంబరాల్లో భాగంగా తెలుగు పెద్దల శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నామన్నారు.తెలుగు పరిశ్రమ నుంచి ప్రముఖులు ఎంతో మంది అమెరికాలోని న్యూజెర్సీకి వచ్చిన పాల్గొననున్నారని తెలిపారు.

# శ్రీరామనవమి సందర్భంగా 'ఆదిపురుష్' ప్రమోషన్స్

ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జంటగా నటించిన సినిమా 'ఆదిపురుష్'.. రామాయణ ఇతిహాసం ఆధారంగా రూపొందిన ఈ మూవీ జూన్ 16న విడుదల కానుంది.. శ్రీరామ నవమి నుంచి దేశ్యాప్తంగా ప్రమోషన్స్ మొదలు కానున్నాయి.. ఈసందర్భంగా దర్శకుడు ఓంరౌత్, నిర్మాత భూషణ్‌కుమార్ మాతా వైష్ణోదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి ఆశీస్సులు అందుకున్నారు.. ఈఏడాది మోస్ట్ అవైటెడ్ మూవీగా నిలిచిన ఆదిపురుష్‌లోప్రభాస్ శ్రీరాముడి



గా, కృతిసనన్ సీతగా, సైఫ్‌ఆలీఖాన్ రావణాసురుడుగా నటించారు.. హనుమంతుడిగా సన్నీ సింగ్ నటించారు. చెడుపై గెలిచిన మంచిని చూపిస్తూ... ఆధునిక కాలానికి అన్వయించి రాబోతున్న ఆదిపురుష్‌తో ప్రభాస్ మరో భారీ హిట్‌కు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇప్పటికే అన్నికార్యక్రమాలు

# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'మ్యూజిక్ స్కూల్'

షర్మన్ జోషి, శ్రియాశరణ్, పాన్ సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం మ్యూజిక్ స్కూల్.. ఇళయరాజా సంగీతం సారధ్యం వహిస్తున్న మల్టీ లింగ్వల్ మ్యూజికల్ మూవీ మే12న విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా హైదరాబాద్‌లో మేకర్స్ మీడియాతో మాట్లాడారు.. ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆయన చేతులమీదుగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. అనంతరం దిల్ రాజు మాట్లాడారు.. సినిమాపై ప్యాషన్ ఎలా ఉంటుందనటానికి ఇది ఉదాహరణగా తెలిపారు. దర్శకుడు పాపారావు సినిమాపై ప్యాషన్‌తో తన జాబ్‌కి రిజైన్ చేసి సినిమా రంగంలోకి రావటం జరిగిందన్నారు. ఇపుడు ఎడ్యుకేషన్‌లో పిల్లలు చాలా ఒత్తిడికి గురవుతున్నారన్నారు.. ఫ్యామిలీస్‌లో



ఉండే సమస్య ఇపుడు పిల్లలపై ఎడ్యుకేషన్ వల్ల ఎంత ప్రెషర్ పడుతుందనేది తెలియజేసేలా ఈ చిత్రం ఉంటుందన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ఐఎస్ అధికారి, పాపారావు బియ్యాల ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు తల్లిదండ్రులు, టీచర్స్, సమాజం పిల్లలపై చదువు పేరుతో ఒత్తిడిని పెంచేస్తున్నారని అన్నారు. నిజానికి ఇదొక సీరియస్ పాయింట్ అన్నారు. అయితే దీన్ని సంగీత రూపంలో వినోదాత్మకంగా చెప్పటానికి ప్రయత్నిస్తున్నామన్నారు. యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. యామిని ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈచిత్రానికి హిందీ, తెలుగు చిత్రీకరించి తమిళంలో అనువాదం చేసి మే12న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. హిందీలో పివిఆర్, తెలుగులో దిల్‌రాజు ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు.

**టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్‌అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం మీటర్.. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. హీరోయిన్‌గా నటించిన అతుల్య రవి మీడియాతో మాట్లాడారు**



**తెలుగు పరిశ్రమలోకి రావటం ఎలా అన్పిస్తోంది?**

తెలుగు పరిశ్రమలోకి రావాలని బలంగా కోరుకున్నాను. దేవుడి దయ వలన మైత్రీ మూవీస్, క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి ప్రముఖ సంస్థలు నిర్మిస్తున్న పక్కా కమర్షియల్ మూవీలో అవకాశం రావటం ఆనందంగా ఉంది. కథ చెప్పినపుడే చాలా నచ్చింది.. అంతకుముందే కిరణ్‌అబ్బవరంతో ఎస్ఆర్ కల్యాణ

## ఫీల్‌గుడ్ లవ్ స్టోరీస్ చేయాలని ఉంది.

మండపం సినిమా చేశాను. చాలా నచ్చింది

**కథలో మీకు నచ్చిన ఎలిమెంట్స్ ఏంటి?**

మీటర్ పక్కా కమర్షియల్ మూవీ. ఇందులో అద్భుతమైన ఎమోషన్స్ కూడ ఉన్నాయి.. ఒక కమర్షియల్ సినిమాలో ఎమోషన్స్ ఉన్నపుడు అందరూ కనెక్ట్ అవుతారు.. పాటలకు కూడ చాలా బాగున్నాయి.. భారీసెట్‌లో ఒక సాంగ్ చేశాం.. ఫాదర్ సెంటిమెంట్ కీలకంగా ఉంటుంది.

**తెలుగు ఎపుడు నేర్చుకున్నారు?**

మీటర్ సినిమా చేస్తున్నపుడే (నవ్వుతూ).. సినిమాలు చూస్తూ, టీంతో మాట్లాడుతున్నపుడు అలా వచ్చే సింది.. ఇంకా చక్కగా నేర్చుకోవాలి.

**మీటర్‌లో మీపాత్రలో ఎలా ఉంటుంది?**

ఇందులో నాపాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. అబ్బాయిలు అంటే ఇష్టం లేని పాత్రలో కన్పిస్తాను.. నా పాత్ర సీరియస్‌గా ఉంటుంది. కానీ అందులో నుంచే కామెడీ జనరేట్ అవుతుంది.. నా పాత్ర ఫస్ట్‌హాఫ్‌లో చాలా కామెడీగా ఉంటుంది.

**ఇది మీకు కొత్త పరిశ్రమ కదా.. దీనికి అలవాటు పడటానికి ఎంత సమయం పట్టింది?**

నాకు అలాంటి ఫీలే లేదండి. .కథ విన్నపుడే చాలా కంఫర్టబుల్‌గా అన్పించింది.. లుక్ టెస్ట్ అయిన తర్వాత నేరుగా షూటింగ్‌కు వెళ్లాం.. కిరణ్‌గారు కూడ చాలా ఫ్రెండ్లీ .

**ఎలాంటి జోనర్స్ చేయాలని ఉంది?**

ఫీల్‌గుడ్ లవ్ స్టోరీస్ చేయాలని ఉంది.. అలాగే రస్టిక్ సినిమాలు కూడ చేయాలని ఉంది..

**కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టులు?**

తమిళలో హారిష్ కళ్యాణ్‌తో డిజల్ సినిమా చేస్తున్నా.. ఇంకొన్ని చర్చల దశలో ఉన్నాయి.

# రామ్ పోతినేని మూవీ రిలీజ్ డేట్

బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం బోయపాటిరాపో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఈచిత్రంలో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తోపాటు యాక్షన్, మాస్ ఎక్కువగా ఉండబోతున్నాయి.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తు



న్నారు. తాజాగా ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు. అక్టోబర్ 20న థియేటర్లలోకి రానుంది. మాస్‌తోపాటు ఫ్యామిలీస్‌ను మెప్పించే సినిమాకి ఇది సరైన తేదీ. అని పేర్కొన్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రామ్ తన చేతితో గంగిరెరడ్డిని లాగుతూ పోస్టర్‌లో రగ్డ్, మాస్‌గా కన్పించారు. బోయపాటి శ్రీను రామ్‌ను మాస్ క్యారెక్టర్‌లో చూపిస్తున్నారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం అన్ని సౌత్ భాషల్లో విడుదల కానుంది.

# 'మిస్టర్ బ్రహ్మా' ఏంటి ఈ డ్రామా?

మేఘాంశ్ శ్రీహరి, రియా సచ్‌దేవ ప్రధానపాత్రల్లో నూతన దర్శకుడు జి.భవానీశంకర్ దర్శ కత్వంలో ఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై సంధ్యారాణి, స్వ రూపరాణి నిర్మిస్తున్న చిత్రం మిస్టర్ బ్రహ్మా ఏంటి ఈ డ్రామా?తాజాగా ఈచిత్రం ప్రారంభోత్సవం గ్రాండ్‌గా జరిగింది.. హీరో మంచు మనోజ్ క్లాప్ ఇచ్చారు. చోటా కెనాయుడు కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి దర్శకుడు బాబీ కొల్లి గౌరవ దర్శకత్వం వహించారు.. మంచ మనోజ్, బాబీ కొల్లి, చోటా కెనాయుడు టైటిల్ పోస్టర్ ను విడుదల చేశారు. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ యూనిట్‌కు శుభా శీస్సులు తెలిపారు ప్రముఖ తారాగణం నటిస్తోంది. హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ, మా నిర్మాతలు చాలా గొప్ప సపోర్ట్ ఇచ్చారన్నారు. నిర్మాతకు మరోసారి ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు భవానీ శంకర్ మాట్లాడూత, ఈ కథను ఎక్కడా రాజీపడకుండా గొప్పగా నిర్మిస్తున్న నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు. గోపీసుందర్, రియా సచ్‌దేవ, నిర్మాత మాట్లాడారు.



# 'శాకుంతలం' బ్యూటిఫుల్ ఫ్యామిలీ డ్రామా

ప్యాషనేట్ ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'శాకుంతలం'.. పౌరాణిక ప్రేమకథా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందులోఎపిక్ లవ్‌స్టోరీ ఉంది. సమంత, దేవ్ మోహన్ జంటగా నటించారు. ఈ విజువల్ వండర్ ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 14న రిలీజ్ కానుంది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా శాకుంతలం నుంచి రూపొందిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజు సమర్పణలో గుణ టీంవర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్‌ఇండియా మూవీని నిర్మిస్తున్నారు. 3డి టెక్నాలజీతో విజువల్ వండర్‌గా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల వద్దకు రాబోతోంది.. తాజాగా త్రీడీ ట్రైలర్‌ను విడుదల చేశారు. చిత్ర నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని 3డి టెక్నాలజీలోకి మార్చాలనే ఆలోచన దిల్‌రాజుగారిదే



అన్నారు.. అందుకు ఆయనకు స్పెషల్ థాంక్స్ అన్నారు.. మన మైథాలజీని ఇలా త్రీడీలో సినిమా చేయటం ఇదే తొలిసారి అన్నారు. మన సంస్కృతిని సెలబ్రేట్ చేసుకుంటున్నామని అన్నారు. 3డిలో ఈచిత్రా న్ని చూసి అందరూ ఎంజాయ్ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎడిటర్ ప్రవీణ్ పూడి, రైటర్ సాయిమాధవ్ బుర్రా, నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు గుణశేఖర్, తదితరులు మాట్లాడారు.

# నేడే సీతారాముల కళ్యాణం



**ధ్యాత్వా నీలోత్పలశ్యామం రామం రాజీవలోచనమ్ !**
**జానకీలక్షణోపేతం జటామకుటమండితమ్ !!**

విష్ణుమూర్తికి గల అనేక రూపాలలో వేంకటేశ్వరునిగా, నృసింహస్వామిగా, సత్యనారాయణ స్వామిగా వివాహమహోత్సవం జరుగుతూ ఉంటుంది. కాని శ్రీ సీతారాముల వివాహానికి వచ్చిన ప్రాముఖ్యత మరే ఇతర వైష్ణ కళ్యాణానికి రాలేదు అని చెప్పటం ఏ మాత్రం అతిశయోక్తి కాదు. ఈ వివాహ మహోత్సవాన్ని ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో జరిగే శుభ కార్యక్రమముగా భావిస్తారు. ఈ వేడుక నిర్వహించటానికి ఎన్నో నెలల ముందునుండి సమాయత్తమౌతుంటారు. వాల్మీకి రామాయణంలో ఈ వివాహమహోతంసవాన్ని ఎంతో సుందరంగా వర్ణించటం జరిగింది. కన్యాదాన మహోత్సవ సమయమున దేవతలు, ఋషులు 'బాగు, బాగు' అని ప్రశంసించిరి దేవదుంధుబులు మ్రోగెను. అద్భుతముగా పూలవాన కురిసి, చూచువారి కనువిందు గావించెను. అప్సరసలు నృత్యము గావించిరి. గంధర్వులు కమ్మగా గానము చేసిరి. ఈ సుమంగళ దృశ్యాన్ని ఎంత వర్ణించినా తక్కువగానే కాన్పట్టును. చైత్రశుద్ధ నవమినాడు పున్వరసు నక్షత్రములో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిన్ముహూర్తంలో శ్రీరామచంద్రమూర్తి దశరధుని కుమారునిగా జన్మించినట్లు వాల్మీకి రామాయణం మనకు తెలుపుతున్నది. అందువలన ఈ పుణ్యదినమే మనం అనాదిగా 'శ్రీరామనవమి' పండుగగా జరుపుకుంటున్నాము. శ్రీ సీతారాముల కళ్యాణము జరిగినదీ ఈ రోజే మరియు శ్రీరామచంద్రమూర్తి రావణుని వధించి అయోధ్యకు తిరిగి వచ్చిది కూడా ఈ రోజే. అందువలన ఈ రోజు ప్రతి హిందువుకు ఎనలేని సంతోషదాయకమైనదినం. ఆయన సరస, సౌమ్య, కరుణ భరిత నిర్మలాత్ముడు. సత్యవాక్పరిపాలనా దురంధరుడు. శ్రీరాముని శాసనం. భూమండలం అంతటా వ్యాపించి ఉన్నందున ఆయనను మన సార్వభౌమునిగా అభిషేకిస్తాము. ఆరాధిస్తాము. ఆయన సకల చరాచర జగత్తును పాలిస్తూ సర్వదా ఇల నివసించిన అద్వితీయుడు. నవమి తిథి సూర్యోదయం దాటి ఉన్న రోజున శ్రీరామ నవమిగా జరుపు కుంటూ ఆయనకు సార్వభౌమ పట్టాభిషేకం చేయాలి. ఈ రోజున ప్రతీ హిందువు తప్పనిసరిగా శక్తికొలది సకల పరివార సమేతుడైన శ్రీరామచంద్రమూర్తి పటాన్ని గాని, విగ్రహాన్ని గాని ఉంచి పూజించాలి. శ్రీరామునితో హనుమంతుని పటం ఉంచటం మరచిపోకూడదు. అందంగా పసుపు, కుంకుమలతోనూ, అష్టదళ పాద పద్మాలతోను అంకరించిన పీటపై కొత్త బట్టపై బియ్యము అరంగుళము మందంగా చదరముగా పోసి చదునుగా ఏర్పాటు చేయాలి. పూజామందిరాన్ని శక్తికొలది అలంకరించి శ్రీరామ పూజి వైభవంగా కలనుకింపుగా చేసుకోవటానికి సర్వం సిద్ధం చేసుకోవాలి. పూజామందిర మధ్యలో కలశమునూ, కొబ్బరికాయను అమర్చి, ఎర్రని పట్టుబట్టను కిరీటంలా అమర్చాలి. ఈ కలశం వెండిదైనా, రాగిదైనా, కంచుదైనా వాడవచ్చును. పంచవర్ణములుగాని, చక్కని మామిడాకులుగాని కలశంలో వేయాలి. విష్వక్సేన ఆరాధనగాని, విఘ్నేశ్వర పూజగాని చేసి, కళశపూజ, మండప ఆరాధన చేయాలి. పురుషసూక్త విధానంతోగాని, పౌరాణికంగాగాని పూజ చేయవచ్చును. శ్రీరామ అష్టోత్తర శతకము, శ్రీ సీతా అష్టోత్తర శతకము, అంజనేయ అష్టోత్తర శతకముతో పూజ భక్తి శ్రద్ధలతో చేయాలి. తులసీ దళములతో శ్రీరాముని, మారేడు దళములతో శ్రీసీతాదేవిని, తమపాలకులతో శ్రీ అంజనేయుని అర్చిస్తే కలిగే ఫలితాలు అసంతాలు, అనన్యసామాన్యాలు రంగురంగు పూమాలలతో అలంకరించాలి. శ్రీస్వామివారికి షోడషోపదారాలతో పూజను సుసంపన్నం చేయాలి. రుచికరమైన పానకం, వడపప్పు, చక్కెరపొంగలి, మధురఫలాలు నైవేద్యమివ్వాలి. ఆనంద కర్పూర నీరాజనాన్ని కడు రమ్యంగా సమర్పించాలి. ఈ రోజు చేసే విష్ణు సహస్ర నామపారాయణ ఫలితాన్ని గుణించటం ఎవ్వరి వల్లా కాదు. శక్తి కొలది బంధుమిత్రులతోకూడి శ్రీరామ నామ జపంగాని, రామాయణ పారాయణగాని చేయటం సర్వోత్తమం. సాక్షాత్తు శ్రీమన్మాన రాయణుడు మనుష్యరూపంలో జన్మించి సకల జగత్తుకు మార్గ దర్శకుడైనాడు. అన్ని జీవరాసులలోను ఉత్తమమైనది మనుష్యజన్మ. ఆ జన్మ సార్థకం కావాలంటే అత్యుత్తమమైన జీవన విధానాలు కావాలి. విధాన రూపకల్పనే కాకుండా అవి అనుసరించినప్పుడే సరియైనభావనలు సంతరించుకుంటాయి. మానవ జీవనం ఏ విధంగా ఉండాలో, చేయకూడని కార్యక్రమాలు ఏమిటో విశదపరచిన శ్రీరాముడు లోకారాధ్యుడు. సకల భువనాలకు అధిపతి అయిన శ్రీరాముడు, మనష్యజీవన విలువలకు కట్టుబడిన ఆరద్యమూర్తి శ్రీరాముడు పలికిన పలుకులకు తిరుగులేదు. శ్రీరాముని బాణానికి ఎదురులేదు. శ్రీరాముని హక్కు అసత్యం కాదు, శ్రీరాముని బాణం వెనుతిరగదు. శ్రీరాముడు తన అవతార కాలంలో ఎటువంటి మాయలు ప్రదర్శించలేదు. కాని ఆయన నామము ఎన్నో అద్భుతాలు సృష్టించినది. ప్రాణభయం నుండి కాపాడబడిన సుగ్రీవుడు, సంపాతి మనకు రామాయణంలో కనిపిస్తారు. శ్రీరామ నామ పారాయణంలో జీవితం గడపిన శబరి, శ్రీరామ దర్శనంతో జీవనదియైన శబరిగా మారిపోయింది. ప్రాణత్యాగం చేసుకోబోయిన సీతామాతకు హనుమ నోటివెంట పలికిన శ్రీరామనామము జీవనాన్ని ఇచ్చింది. రామనామమే ఊపిరిగా భావించిన శ్రీహనుమ చేసిన అనన్యసామాన్య సాహసై కార్యాలు మరచరుట ఎవ్వరికీ సాధ్యంకాదు. రామ నామ పారాయణకే తమ జీవితాలు అంకితం చేసిన భక్తరామదాసు త్యాగయ్య, పోతన, తులసీదాసు వంటి మహానుభావులు ఎందరో ఉన్నారు. శ్రీరామ నామములోని మాధుర్యం మరే నామ సంకీర్తనలో మనకు కనబడదు. తనభార్యను అపహరించితప్పుచేసిన రావణబ్రహ్మలోని మంచి గుణాలను స్మరించిన మానవతామూర్తి శ్రీరామ చంద్రమూర్తి. మనందరం భక్తిశ్రద్ధలతో ఈ రామనవమి రోజున శ్రీరామచంద్ర మూర్తి కళ్యాణ్యాన్ని ఆచరించి, పూజిచేసి తరిద్దాం. లోకానికి సుఖశాంతులు కలిగేందుకు మనవంతు కృషి చేద్దాం. శ్రీ సీతారాముల వివాహమహూత్సవానికి అందరూ తరలి వెడదాం. చూసి తరిద్దాం. జై శ్రీరామ్.

**శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే**
**సహస్రనామ తత్త్యుం రామ నామ వరాననే !!**

అందరికీ శ్రీ శోభకృత్ నామ సంవత్సర శ్రీరామనవమి శుభాకాంక్షలు.
సర్వేజనా సుఖినోభవస్తు.

**- దేవులపల్లి పద్మజ**



## శ్రీ సీతారామ కళ్యాణాక్షతలు

భూభువన-దివ్య కళ్యాణమంటపానికి
పచ్చని మామిడి తోరణాలు రెపరెపలాడగ
పసిడి కాంతులభద్రాది పెండ్లి పీటలపై
జరిగే శ్రీ సీతారామకళ్యాణం విశ్వ కళ్యాణప్రదం !!
నాడు మిధిలలో శివుని విల్లు ఫెల్లున విరుగ
సకల లోకాల సంతసాల హరివిల్లు విరిసె
సీతారాముల కళ్లల్లో కళ్యాణ ప్రభులు
విథిల అయోధ్యలలో సంబరాలు మిన్నుతాకె !!
సీతామ్మ కరకమలాల పద్మరాగాలై రాజిల్లు
ముత్యాల తలంబ్రాలు । శ్రీరాముని నీలదేహ
కాంతికి ఇంద్ర నీలాలై భాసిల్లి జలజలారాలగా
అఖిల లోకాలు తిలకించి పరవశించె !!
దివినుండి ముక్కోటి దేవతలు పూలజల్లును
కళ్యాణమూర్తులైన సీతారాములపై కురిపించ
సప్తమహర్షులు ప్రజలెల్ల సంతసించగ
ధరను, ధర్మస్థాపనకు శ్రీకారం చుట్టుకొన్నది !!
శ్రీ సీతారాముల పెళ్లిముత్యాల తలంబ్రాలు
రామదాసు రామభక్తి కీర్తిన మకరందాలు
తానీషా ప్రభుని సమతాభావసారభాలు
సకల మానవాళిని బ్రోచే శ్రీకర కళ్యాణాక్షతలు !!

- 'కళ్యాణశ్రీ'జంధ్యాల వేంకటరామశ్రాస్తి

## వేగంగా వ్యాయామం !

శారీరకంగానే కాదు, మానసికంగానూ ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం తోడ్పడుతుందన్నది తెలిసిందే. అయితే రోజుకి గంట సేపు చేయలేకున్నా ఓ ఆరు నిమిషాల పాటు వేగంగా చేయడంవల్ల మెదడు పనితీరు మెరుగవుతుందట. ఏరోబిక్స్ లేదా సైక్లింగ్ చేసేవాళ్లలో మెదడు పనితీరుకి సంబంధించిన బిడిఎన్ఎఫ్ అనే ప్రొటీన్ శాతం పెరుగుతున్నట్లు గుర్తించారు. దానివల్ల వృద్ధాప్యంలో ఆలోచనాశక్తి తగ్గకుండా ఉంటుందట. అదెలా అన్నది తెలియకున్నా మెదడు కణాలు చురుకుగా ఉంచడానికి ఇది తోడ్పడుతున్నట్లు న్యూజిలాండ్‌కు చెందిన ఒటాగొ యూనివర్సిటీ నిపుణులు గుర్తించారు. అంతేకాదు, ఇది జ్ఞాపకశక్తిని పెంచుతండదనీ వయసుతోపాటు వచ్చే నరాల క్షీణతని తగ్గిస్తుందనీ జంతువుల్లో చేసిన పరిశోధనల్లో తేలింది. ఇందుకోసం వీళ్లు కొందరిని ఎంపికచేసి ఇరవై గంటలపాటు ఉపవాసం ఉండేలా చేయడంతోపాటు 90 నిమిషాలపాటు తక్కువ వేగంతోనూ, ఆరు నిమిషాలు అధిక వేగంతోనూ సైకిల్‌ను తొక్కించారట. అందులో నెమ్మదిగా గంటన్నరపాటు సైకిల్ తొక్కడంతో పోలిస్తే, వేగంగా తొక్కినవాళ్లలోనే బిడిఎన్ఎఫ్ ప్రొటీన్ శాతం పెరిగిందట. దీని ఆధారంగా రోజై ఓ ఆరు నిమిషాలైనా వేగంగా వ్యాయామం చేయడం మంచిది అంటున్నారు. ❑

## మామిడి రుచులు



### పానకం ..

**కావలసిన పదార్థాలు :** బెల్లం - 3 కప్పులు, మిరియాల పొడి - 3 టీ స్పూన్లు ఉప్పు - చిటికెడు , శొంఠిపొడి - టీ స్పూన్, నిమ్మరసం - మూడు టీ స్పూన్లు నీరు : 9 కప్పులు

**తయారీ విధానం :** ముందు బెల్లాన్ని మెత్తగా కొట్టుకుని.. నీళ్లలో కలుపుకోవాలి. బెల్లం మొత్తం కరిగాక.. పలుచని క్లాత్‌లో వడకట్టాలి. ఇందులో మిరియాలపొడి, శొంఠి పొడి, ఉప్పు, యాలకల పొడి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. అంతే పానకం సిద్ధమైనట్లే.

### 'వడ'పప్పు

**కావలసిన పదార్థాలు...** పెసరపప్పు - కప్పు కీరి - ఒక ముక్క , పచ్చి మిర్చి - 1 (తరగాలి), కొత్తిమీర తరగు - టీ స్పూన్, కొబ్బరి తురుము - టేబుల్ స్పూన్ ఉప్పు - తగినంత

**తయారీ విధానం :** పెసరపప్పును నాలుగు గంటలు నీళ్లలో నానబెట్టాలి. నీటిని వడకట్టేసి, పప్పు ఒక గిన్నెలో వేయాలి. దాంట్లో కీరా తరుగు, పచ్చిమిర్చి, కొత్తి మీర, కొబ్బరి, ఉప్పు వేసికలపితే వడపప్పు రెడి అయినట్లే ఈ ప్రసాదాలను స్వామి వారికి నివేదన చేసి భక్తులకు వితరణ చేయాలి.

### మామిడికాయ పులిహోర

**కావలసినవి :** బియ్యం-రెండు కప్పులు, పచ్చిమామిడికాయ- ఒకటి, నూనె-రెండు టేబుల్ స్పూన్లు, ఆవాలు-ఒక టీస్పూన్, ఇంగువ-చిటికెడు, ఎండుమిర్చి-ఒకటి, మినపప్పు-ఒక టీస్పూన్, శనగపప్పు-ఒక టేబుల్‌స్పూన్,పచ్చిమిర్చి-రెండు, ఉప్పు-రుచికి తగినంత, పసుపు-చిటికెడు, కరివేపాకు-రెండు రెమ్మలు, వేరుశనగలు-ఒక టేబుల్‌స్పూన్.


**తయారీ విధానం :** ముందుగా బియ్యాన్ని శుభ్రంగా కడిగి అన్నం వండుకోవాలి. తరువాత ఒక వెడల్పాటి ప్లేట్‌లోకి తీసుకుని చల్లార బెట్టుకోవాలి. ఒక బౌల్‌లో మామిడికాయ తురుము తీసుకుని కొద్దిగా పసుపు, కొద్దిగా ఉప్పు కలిపి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి కొద్దిగా నూనె పోసి వేడి అయ్యాక ఆవాలు, ఎండుమిర్చి వేయాలి. తరువాత ఇంగువ, మినపప్పు, శనగప్పు, వేరుశనగలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి వేయించాలి. ఈ పోపుని అన్నంలో కలుపుకోవాలి. తరువాత మామిడికాయ తురుము వేసి కలియబెట్టుకోవాలి. రుచికి తగిన ఉప్పు వేసుకుని వడ్డించుకోవాలి.



### మామిడి మిరియాల చారు...

**కావాల్సినవి :** మీడియమ్ సైజు మామిడికాయ-ఒకటి, కందిపప్పు-పావుకప్పు, ఉప్పు-తగినత, మిరియాలు- చెంచా, పసుపు-చిటికెడు, మెంతులు- అరచెంచా, జీలకర్ర-చెంచా, వెల్లులి రెబ్బలు-అయిదు, ఆవాలు-కొద్దిగా, కరివేపాకు-కొద్దిగా, ఇంగువ-చిటికెడు, నూనె, ఎండుమిర్చి-తాలింపులోకి సరిపడా.

**తయారీ :** మామిడికాయకు చాకుతో గాట్లుపెట్టి ఒక గిన్నెలో ఉంచి దాంట్లో సగం వరకూ నీళ్ల పోయాలి. స్టౌ మీద సిమ్‌లో ఉడికించుకోవాలి. పప్పుని కుక్కర్‌లో వేసి తగినన్ని నీళ్ల పోసి మెత్తగా ఉడికించి, మెదిపి పక్కన పెట్టుకోవాలి. మామిడికాయ చల్లారాక పొట్టు తీసేసి గుజ్జుని చేత్తో మెత్తగా మెదపాలి. కడాయిలో మిరియాలు, ఎండుమిర్చి, మెంతులు దోరగా వేయించి మిక్సీ పట్టు కోవాలి. తాలింపు వేయడానికి పాత్ర పెట్టుకొని నూనె వేసి వేడి య్యాక జీలకర్ర, ఆవాలు, వెల్లుల్లి, రెండు ఎండుమిర్చి, వేసి అవి వేగాక కరివేపాకు ఇంగువ వెయ్యాలి. దీంట్లో మెదిపి పెట్టుకున్న పప్పు, మామిడికాయ గుజ్జు తగినన్ని నీళ్లు, పసుపు వేసి బాగా కలపాలి. ఎండుమిర్చి, మిరియాల పొడి వేసి మూత పెట్టుకొని పది నిమిషాలు మరిగించాలి. చివర్లో కొద్ది కొత్తిమీర వేసుకొని సర్వ్‌చేసుకుంటే సరి. ❑





### చెలి చిట్కా

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

## వ్యధ

## సమాజాన్ని గమనిస్తే పరిష్కారం స్ఫురిస్తుంది

**ప్రశ్న:** పవిత్రమైన మా ప్రేమకు పెద్దలు అడుగడుగునా అవరోధాలు కల్పిస్తున్నారు. నా ప్రేమను వ్యామోహంగా కొట్టి పడేస్తున్నారు. నేను ఇష్టపడిన అబ్బాయిని చంపేస్తామని బెదిరిస్తున్నారు. అతని ఇంటికి వెళ్ళి వారి వృద్ధ తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేశారు. దీంతో అతపి తల్లిదండ్రులు కూడ మా ప్రేమకు మద్దతు తెలుపలేకపోతున్నారు. అతన్ని పెళ్లి చేసుకుంటానంటే నా కాళ్ళు చేతులు విరిచేసి మూలకూర్చో పెడతామని బెదిరిస్తున్నారు. అలాగే నన్ను ప్రేమించిన పాపానికి ఆ అబ్బాయిని చంపేస్తాను హెచ్చరికలు జారీ చేస్తున్నారు. డాక్టరుగా చదివి, ఉద్యోగం చేస్తూ నా కాళ్ళ మీద నేను నిలబడుతున్నాను. అయినప్పటికి మా తల్లి తండ్రులు, చిన్నాన్న , మేనమామ నా మాటకు విలువ ఇవ్వడంలేదు. అతను ఎంబిఎ చదివి కొన్నాళ్ళు ఉద్యోగం చేశారు. లాక్‌డౌన్ కాలంలో ఉద్యోగం పోయింది. మళ్లీ మంచి ఉద్యోగానికై పెద్ద సంస్థల చుట్టూ తిరుగుతున్నారు. మా ఇద్దరి మనసులు కలిసినప్పటికి కొలువేలేదు. అతనికి ఉద్యోగం లేక పోవడం మా కులం కాకపోవడం, నా కంటే తక్కువ చదువుకోవడం, మా కంటే ఆర్థికంగా కింది స్థాయిలో ఉండటం లాంటి సాకులు చూపుతున్నారు. ప్రేమ పవిత్రమైనదని, దానికి కులం, మతం, డబ్బు, హోదాలతో పనిలేదని ఎంత చెప్పినా మావారు సమ్మతించడం లేదు. మాది అనంతపురం జిల్లా, మా నాన్న పెద్ద కాంట్రాక్టరు మాకు యాభైకోట్ల ఆస్తి ఉంటుంది. నాకు ఒక తమ్ముడు ఉన్నాడు. నా వయస్సు **26** సంవత్సరాలు నేను ప్రేమించిన అబ్బాయిది శ్రీ కాకుళం జిల్లా, వయసు **28**. అతనికి ఒక చెల్లెలు ఉంది. వారి తల్లిదండ్రులు చిన్న చిల్లర కొట్టుపెట్టుకుని జీవిస్తున్నారు. వారికున్న చిన్న ఇల్లు నగలు, వ్యాపారం పెట్టుబడి అంతా కలిపితే **50** లక్షలు ఆస్తి ఉంటుంది. మాకు మా తల్లితండ్రులు చిల్లి గవ్వ ఇవ్వకపోయినా బ్రతకగలము. నేను స్వంతంగా క్లినిక్ పెట్టుకున్నా జీవించగలము. అతనికి ఉద్యోగం రాకపోయినా నేనే అతన్ని జీవిత కాలం పోషించగలను. ఒక వేళ అతనికి కూడా ఉద్యోగం వస్తే మరింత హాయిగా బ్రతకగలము. నేను చెన్నైలోని ఒక కార్పొరేట్ హాస్పిటల్లో పనిచేస్తున్నప్పుడు అతను పరిచయం అయ్యారు. ఒకసారి మోటారు సైకిల్‌లో వెళ్తూ కిందపడి, గాయాలు కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చారు. అబ్బాయి కొంత స్మార్ట్‌గా ఉన్నాడు చికిత్స కోసం నాలుగైదు సార్లు ఆసుపత్రికి రావడంవల్ల మా ఇద్దరి మధ్య పరిచయం స్నేహంగా బలపడింది. అది ప్రేమగా మారింది. పెళ్లి కూడా చేసుకుందామని నిర్ణయించుకున్నాము. ఇంటిలో కొవిడ్ వల్ల లాక్‌డౌన్ ప్రకటించడంవల్ల అతనికి ఉద్యోగం పోయింది. మళ్లీ ఉద్యోగం వచ్చిన తరువాత పెళ్లి చేసుకుందామని నిర్ణయించుకున్నాము. అతనికి ఉద్యోగం రావడం ఆలస్యం అవుతున్నందున పెళ్లి చేసుకుని తరువాత ప్రయత్నిద్దామని భావించాము. పెద్దల సమ్మతితో పెళ్లి చేసుకోవడం మంచిదని ముందు వారి తల్లిదండ్రులకు తెలిపాము. తొలుత వారు సందేహించి నప్పటికి, నా మాట మీద నమ్మకంతో. మా అమ్మ, నాన్న తీవ్రంగా మండిపడ్డారు. వెంటనే హితోపదేశాలు చేయించారు. నేను ఎంతకు సమ్మతించకపోవడంతో తీవ్రంగా మందలించారు. బయపెట్టి నన్ను ఉద్యోగానికి రాజీనామా చేయించారు. ఇంట్లోనే పెట్టుకుని పి.జికి ప్రిపేర్ కమ్మని ఒత్తిడి తెస్తున్నారు. నన్ను బెదిరించడమే కాకుండా అతన్ని బెదిరిస్తున్నారు. దీంతో వారి తల్లిదండ్రులు కూడ వెనకడుగువేస్తున్నారు. అయినా అతను మాత్రం దైర్యం వీడలేదు. మేము ఇద్దరం మేజర్లు కాబట్టి పోలీసులను ఆశ్రయించి పెళ్లి చేసుకుందామని భావిస్తున్నాము. లేదా ఇంకొన్నాళ్ళు ఆగి అతనికి ఉద్యోగం వచ్చిన తరువాత పెళ్లి చేసుకుంటే మంచిదని అనుకుంటున్నాము. ఈ దశలో మా పవిత్ర ప్రేమను బ్రతికించుకునే మార్గం చెప్పండి.

- ఒక సోదరి, అనంతపురం





డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**జవాబు:** అమ్మా మీ ప్రేమ మీ దృష్టిలో పవిత్రమైనదే. కానీ సమాజం దృష్టిలో మాత్రం అపరిపక్వం అన్న భావం కలుగుతుంది. మీ తల్లి దండ్రులు మీది ప్రేమకాదు వ్యామోహం అనడంలో కూడ కొంత వాస్తవం ఉంది. ప్రేమ అన్నది పవిత్రం అవడంలో ఏ మాత్రం సందేహం లేదు. డాక్టరుగా చదివిన మీరు ఎంబిఎ అబ్బాయిని ప్రేమించడంలోని ఔచిత్యం చెప్పండి. అలాగే యాభైకోట్ల ఆస్థి ఉన్న మీరు, మీ ఆస్తితో పోలిస్తే ఒక శాతం ఉన్న వ్యక్తిని ఎందుకు పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారో ఆలోచించండి. మీరు పి.జి కూడ చేసి, పెద్ద ఆసుపత్రిలో పనిచేస్తూ నెలకు నాలుగైదు లక్షలు సంపాదించే స్థితికి ఎదిగే అవకాశం ఉంది. అలాంటి స్థితిలో ఉద్యోగం దొరక్క మీపై ఆధారపడే భర్తను ఇప్పటిలాగే గౌరవంగా చూడగలరా? ఆరాధించగలరా? ప్రేమించగలరా? ప్రశ్నించుకోండి ఒక వేళ మీరు కేవలం ఎంబిబిఎస్ డాక్టరుగా చిన్న క్లినిక్ పెట్టుకుని కొద్దిపాటి సంపాదనతో మీ బంధువులు, మిత్రులతో సమానంగా జీవించగలరా ఆలోచించండి. ఉద్యోగం, హోదా, సంపాదన పెరిగిన తరువాత కూడ పేద భర్తపై ప్రేమ చెరిగి పోకుండా ఉంటుందన్న గ్యారెంటీ ఉందా? ఈ అన్ని ప్రశ్నలకు మీ వద్ద సమాధానం ఉంటే అందరిని ఎదిరించి పెళ్ళి చేసుకోండి. సమాజం పోగడలను గమనిస్తే మీకు పరిష్కారం స్ఫురిస్తుంది. ❑

# వ్యాఖ్యాతగా స్టీవ్‌స్మిత్ ఎంట్రీ

**ముంబయి:** ఐపిఎల్ 2023లో సీజన్ కామెంట్రీ బాక్స్‌లో ఈసారి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ కనిపించనున్నాడు. సుదీర్ఘకాలం ఐపిఎల్‌లో ఆడిన స్టీవ్‌స్మిత్ రాజస్థాన్ రాయల్స్, రైజింగ్ పూణె సూపర్‌జెయింట్స్ జట్లకి కెప్టెన్‌గా కొనసాగాడు.

2016, 2017ల్లో చెన్నై సూపర్‌కింగ్స్ నిషేధానికి గురికాగా రెండేళ్లు పూణె జట్టుకి ధోనీ ఆడాడు. ఈ క్రమంలో ఒక ఏడాది స్టీవ్‌స్మిత్ కెప్టెన్సీలోనే ధోనీ మ్యాచ్‌లు ఆడాడు. 16 ఏళ్ల ఐపిఎల్‌చరిత్రలో ధోనీకి కెప్టెన్సీ వహించిన తొలిప్లేయర్‌గా స్మిత్‌నిలిచాడు.



తర్వాత గత ఏడాది రవీంద్రజడేజా ఈ ఘనత సాధించాడు. ఐపిఎల్‌లో కనీస వేలానికి రెండుకోట్ల ధరతో స్మిత్ వచ్చాడు. కానీ ఈ మాజీ కెప్టెన్‌ని ఎవ్వరూ కొనుగోలుచేయలేదుర. భారత్‌పై ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలునమోదుచేసిన బ్యాటర్‌గా ఉన్న స్టీవ్‌స్మిత్ రెండుసార్లు ఆసీస్ టీమ్‌ని వరల్డ్‌ఛాంపియన్‌గా నిలిపాడు.

ఆతని కెప్టెన్సీలో 2017లో రైజింగ్‌పూణె సూపర్‌జెయింట్స్ టీమ్‌ఫైనల్‌కి చేరింది కానీ వేలంలో ఈరికార్డులు ఏ జట్టు యాజమాన్యం పట్టించుకోలేదు. ఇక బ్యాటర్‌గా తానునిరూపించుకున్న స్టీవ్‌స్మిత్ ఇపుడు వ్యాఖ్యాతగా ఐపిఎల్‌లో దర్శనమిస్తున్నాడు. తన వ్యాఖ్యానంతో ఏమేరకు ఫ్యాన్స్‌ను ఆకట్టుకోగలడో వేచి చూడాలి.




# ముంబయి తుదిజట్టులోకి అర్జున్ టెండూల్కర్

**ముంబయి:** ముంబయి ఇండియన్స్ టీమ్‌లో ప్రస్తుతం దూరం అయిన బుమ్రా స్థానంలో టీమ్‌మేనేజ్‌మెంట్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఇంగ్లండ్ ఫాస్ట్‌బౌలర్ జోఫ్రా ఆర్చర్‌ను జట్టులోకి ఎంట్రీ ఇవ్వడం ఇపుడు ముంబయికి గొప్ప ఊరటగా నిలిచింది. బుమ్రా తరహాలో జోఫ్రా ఆర్చర్‌కూడా డెత్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్‌చేస్తాడు. కానీ ఆతడికి జోడీగా ముంబయి టీమ్‌లో బౌలింగ్ ఎవరుచేస్తారన్న అంశంపై ఇపుడు అర్జున్‌టెండూల్కర్‌పేరు వినిపించింది. గడచిన కొన్ని సీజన్లుగా ముంబయి ఇండియన్స్ జట్టుతోనే ఉన్నాడు. కానీ ఒక్కమ్యాచ్‌లోకూడా ముంబయి ఇండియన్స్ ఆడించలేదు. ఒకవేళ్ల అర్జున్ మ్యాచ్‌లో ఆడి ఫెయిలయితే బంధుప్రీతి వ్యాఖ్యలు ఎదుర్కొనాల్సి ఉంటుందని ఆభయం ఫ్రాంచైజీని వెంటాడింది. కానీ ఇపుడు పరిస్థితి భిన్నంగా ఉంది. ముంబయి జట్టు రంజీల్లో అర్జున్‌కి అదే భయంతో అవకాశం ఇవ్వలేదు. దీనితో ముంబయిని వీడి గోవా టీమ్‌కి మారిన టెండూల్కర్ ఆల్‌రౌండర్‌గా చెలరేగిపోయాడు. ఎటమచేతివాటం పేసర్ అయిన అర్జున్ గంటకు 130నుంచి 140 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులు వేయడమేకాకుండా వికెట్లుతీసాడు. మిడిలార్డర్‌లో హిట్టింగ్‌తో గోవాజట్టుకు విజయాలు తెచ్చాడు. దాంతో ముంబయి ఇండియన్స్ టీమ్ ఇపుడు పునరాలోచనలోపడింది. ఈక్రమంలోనే ఈ ఐపిఎల్‌లో అర్జున్‌ను ఆడించాలని నిర్ణయించింది. అర్జున్ నెట్స్‌లో మంచి బౌలర్‌గా ఉన్నాడని, ఈ ఏడాది ఆతడిని ముంబయి తుదిజట్టులో ఆడిచే దిశగా ఆలోచిస్తున్నట్లు కోచ్ మార్క్ బౌచర్ వెల్లడించాడు. పవర్‌ప్లేలో కొత్త బంతితో కలిసి బౌలింగ్‌చేస్తే లెఫ్ట్‌రైట్ కాంబినేషన్ ముంబయికి కలిసి వస్తుందని తెలుస్తోంది. అలాగే మంచి బ్యాటర్‌గా కూడా టీమ్‌కు అర్జున్ ఉపకరిస్తాడని అంచనా.

# సీనియర్లతో డాడీస్‌టీమ్ టైటిల్‌కు కసరత్తు!



**చెన్నై:** పదమూడు సీజన్లలో నాలుగుసార్లు విజేతగాను, ఐదుసార్లు రన్నరప్‌గాను, ఓసారి సెమీస్ మరోసారి ప్లేఆఫ్స్‌తో ఐపిఎల్‌లో సీఎస్కే ట్రాక్‌రికార్డు పటిష్టంగా ఉంది. మిగిలిన ఫ్రాంఛైజీలమాదిరిగా ప్రపంచస్థాయి సూపర్‌స్టార్లు లేకపోయినా స్కిల్డ్ క్రికెటర్లు రాకపోయినా యంగ్‌గన్స్ అండలేకపోయినా ఇద్దరుముగ్గురుప్లేయర్ల అనుభవంతోనే టైటిల్స్‌ను సిఎస్కే కొల్లగొడుతోంది. దీనికితోడు కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ మాయాజాలం చెన్నైకి అనింటికంటే పెద్ద ప్లస్‌పాయింట్ ఆ మహిమతోనే ఇపుడు మరో టైటిల్‌కోసం డాడీస్ ఆర్మీ సిద్ధం అవుతోంది. గడచిన రెండుసీజన్లలో విఫలం అయిన సిఎస్కే ఈసారైనా మంచి ప్రదర్శనతో టైటిల్ సాధిస్తుందా అన్న అంచనాలు కూడా నెట్టింట జోరందుకున్నాయి. ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ రావడం, రవీంద్ర జడేజా మెయిన్ ఆలీ వంటి వారు కీలకం కావడం, దేవాన్‌కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, అంబటిరాయుడు, ఎంఎస్‌ధోనీ, జడేజాలతో సాలిడ్ బ్యాటింగ్ లైనప్ ఉంది. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడేందుకు అజింకా రహానే కూడా అందుబాటులోకి వచ్చాడు. ఇక ముఖేష్‌చౌదరి గాయంతోజట్టుకు దూరం అయ్యాడు. ఆతనితోపాటు దీపక్‌చాహర్‌కూడా గాయంతో ఇబ్బందిపడ్డాడు. కెరీర్‌చివరిదశలో ఉన్న ధోనీ ఫామ్‌పైనా విశ్లేషణలు ఊపందుకున్నాయి. అంబటిరాయుడు రాణింపుపైనా చర్చలున్నాయి. వీటన్నింటి నేపథ్యంలో చెన్నై సూపర్‌కింగ్స్ తుదిజట్టులో ఎంఎస్ ధోనీ, దెవాన్‌కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, అంబటి రాయుడు, సుబ్రాన్షు సేనాపతి, మొయిన్ ఆలీ, శివమ్‌దూబే, రాజవర్ధన్ హంగార్గేకర్, డ్వేన్‌ప్రిటోరియస్, మిచెల్‌శాంట్నర్, రవీంద్ర జడేజా, తుషార్‌దేశ్‌పాండే, ముఖేష్‌ఛౌదరి, మతీషా పతీరణ, సిమర్జీత్‌సింగ్, దీపక్ చాహర్, ప్రశాంత్ సోలంకి, మహీశ్ తీక్షణ, అజింక్యారహానె, బెన్‌స్టోక్స్, షేక్‌రషీద్; నిశాంత్ సింధు, కైల్‌జెమీసన్, అయజ్‌మండల్, భగత్‌వర్మలను తీసుకున్న జట్టులోఇపుడు ముఖేష్, దీపక్‌లు జట్టుకు దూరం అవుతారని అంచనా.



# ఐసిసి టి20 ర్యాంకుల్లో రషీద్ నంబర్‌వన్!

**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘన్ బౌలర్ రషీద్‌ఖాన్ సత్తా చాటాడు. పాకిస్థాన్‌తో టి20 సిరీస్‌లో అదరగొట్టిన ఈ లెగ్ స్పిన్నర్ మరోసారి అగ్రస్థానానికి చేరాడు. శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగను వెనక్కినెట్టి మొదటిర్యాంకుసాధించాడు. టి20 ఫార్మాట్‌లో 2018లో తొలిసారి అగ్రపీఠంఎక్కిన రషీద్‌ఖాన్ మరోసారి వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. షార్జా వేదికగా పాక్‌తోజరిగిన టి20 సిరీస్‌లో రషీద్‌ఖాన్ పొదుపుగా బౌలింగ్‌చేసాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగాతొలతి టి20లో ఒక వికెట్‌తీసిన ఆఫ్ఘన్‌సారథి రెండోమ్యాచ్‌లోకూడా ఒక వికెట్‌తీసాడు. చివరి మూడో టి20లోను మరో వికెట్‌తీసి ఆకర్షించాడు. ఈక్రమంలో 710 రేటింగ్‌తో హసరంగను అధిగమించి నంబర్‌వన్‌స్థానంలోకి వచ్చాడు. పాక్‌తో సిరీస్‌లో ఐదు వికెట్లతో చెలరేగిన ఆతడు టాప్5లో ప్రవేశించాడు. దీనితో ఐపిఎల్ 2023కి ముందు మంచి బూస్టప్ లభించిందంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈసీజన్‌లో ఫారూకీ ఎస్సార్‌హెచ్‌కు ఆడుతున్నాడు. మిస్టరీ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రెహ్మాన్ఎనిమిదోర్యాంకుకు వచ్చాడు. పాక్ టి20 సిరీస్‌ను 2:1తో ఆఫ్ఘన్ బృందం రషీద్ టీమ్ గెలిచి రికార్డునమోదుచేసింది. ఇక టి20 ఐసిసి ర్యాంకింగ్స్ బౌలింగ్‌లో ఆఫ్ఘన్ రషీద్‌ఖాన్ 170 పాయింట్లు,శ్రీలంక వనిందు హసరంగ 695 పాయింట్లు, ఫజల్‌హక్ ఫారూకీ ఆఫ్ఘన్ జట్టునుంచి 692 పాయింట్లతోను, ఆస్ట్రేలియాకు చెందిన జోష్ హేజిల్‌వుడ్ 690 పాయింట్లు, ఇంగ్లండ్‌జట్టులోని ఆదిల్‌రషీద్ 684 పాయింట్లతో మొదటి ఐదుస్థానాల్లో నిలిచారు.

# ఐపిఎల్ ఆరంభ వేడుకల్లో తమన్నా తళుకులు

**అహ్మదాబాద్:** స్వదేశంలోనే అన్ని స్టేడియంలలో అట్టహాసరంగా ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023ప్రారంభ వేడుకలు కూడా రెట్టింపుస్థాయం




లో ఘనంగా నిర్వహించాలని బిసిసిఐ నిర్వహించింది. పదిజట్లు రెండున్నరనెలలపాటు టైటిల్‌కోసం పోటీపడతాయి. మెగా టోర్నీ ప్రారంభ వేడుకలు కూడా అట్టహాసంగా ఉంటాయి. ఈక్రమంలో టాలివుడ్‌నటి తమన్నా భాటియా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మార్చి 31 సాయంత్రం ఆరుగంటలకు ప్రారంభం అయ్యే ఐపిఎల్ వేడుకల్లో తమన్నా ప్రదర్శన ఇస్తుంది. ఈమేరకు ఐపిఎల్ నిర్వాహకులు ట్విట్టర్ వేదికగా స్పష్టంచేసారు. మరి కొందరు టాలివుడ్,బాలివుడ్‌నటులు కూడావస్తారని అంచనా. మోతేరాస్టేడియంలో రామ్‌చరణ్, జూ. ఎన్టీఆర్‌లు నాటునాటు పాటకు డ్యాన్స్‌చేస్తారన్న ప్రచారం కూడా జరుగుతోంది. అయితే అధికారికంగా మాత్రం సమాచారం వెల్లడికాలేదు.

# పంత్‌స్థానంలో కీపర్‌గా అభిషేక్‌పోరెల్!





**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ముంగిట రిషబ్‌పంత్ స్థానంలోయంగ్ వికెట్‌కీపర్‌ను ఢిల్లీకేపిటల్స్ రాబడుతోంది. గత ఏడాదిచివరిలో పంత్‌కి ప్రమాదం కావడంతోప్రస్తుతం సర్జరీచేయించుకుని చికిత్సల్లో ఉన్న పంత్ స్థానంలో అభిషేక్‌పోరెల్‌ను తీసుకున్నారు. బెంగాల్‌కి చెందిన యంగ్ వికెట్‌కీపర్ అభిషేక్‌పోరెల్‌ని ఢిల్లీ కేపిటల్స్ తీసుకోవాలని నిర్ణయించింది. దేశవాళీ క్రికెట్‌లో పోరెల్ కొంతకాలంగా వికెట్‌కీపర్‌కమ్ బ్యాటర్‌గా చెలరేగుతున్నాడు. ఇటీవల ముగిసిన రంజీట్రోఫీలో బెంగాల్ తరపున ఆడిన అభిషేక్ హర్యానాపై 49పరుగులు,మధ్యప్రదేశ్‌పై 51పరుగులు ఫైనల్‌లో సౌరాష్ట్రపై50 పరుగులుచేసాడు. వికెట్‌కాపాడుకుంటూ భాగస్వామ్యాలు తీసుకురావడంతో సిద్ధహస్తుడైన అభిషేక్ ఇప్పటివరకూ 16 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి 695 పరుగులచేసాడు. వీటిలో ఆరు అర్ధశతకాలున్నాయి. వికెట్‌కీపర్‌గా కూడా అభిషేక్ వికెట్ల వెనక చాలా ఉత్సాహంగా ఉంటాడు. 58 క్యాచ్‌లుపట్టిన ఈ యంగ్ కీపర్ ఎనిమిది స్టంపింగ్స్‌కూడా వేసాడు. దాంతో తొలుత స్పెషలిస్టు బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్‌ని తీసుకోవాలనిభావించిన ఢిల్లీ కేపిటల్స్ ఈ అభిషేక్‌పై కన్నేసింది. తన మొదటి మ్యాచ్‌ని లక్నోసూపర్‌జెయింట్స్‌తో ఏప్రిల్ ఒకటవ తేదీ ఆడుతుంది. రిషబ్‌పంత్‌స్థానంలో ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ కెప్టెన్‌గా ఢిల్లీ జట్టును నడిపిస్తున్నాడు.

## వాణిజ్యం

# ముక్కలవుతున్న అలీబాబా సామ్రాజ్యం

**చైనా, మార్చి 29:** చైనాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా గ్రూప్ చాలా పెద్దది. జాక్‌మా సృష్టించిన ఈ వ్యాపార సామ్రాజ్యం విలువ దాదాపు 220 బిలియన్ డాలర్లు, చైనా ప్రభుత్వంపై కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాత ఈ సంస్థకు బ్యాడ్‌టైం మొదలైంది. కంపెనీకి సంబంధించిన యాంట్ కార్పొరేషన్ ఐపిఒను కూడా అర్ధాంతంగా నిలిచిపోయింది. అలా జాక్‌మా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రపంచ మార్కెట్‌లో అలీబాబాకు చెందిన ఇ-కామర్స్ సంస్థ అతిపెద్ద మార్కెట్ కలిగి ఉంది. దీనిఇక 200 దేశాల నుంచి కోటి మంది యాక్టివ్ కస్టమర్లు కూడా ఉన్నారు. అలీబాబా మొత్తం వ్యాపారాల్లో ఈ రంగం విలువ దాదాపు 102 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చి 31, 2022తో ముగిసిన సంవత్సరంలో అలీబాబా డాట్‌కామ్ ద్వారా 190కిపైగా దేశాల నుంచి 4 కోట్లకుపైగా కొనుగోలుదారులు వ్యాపార అవకాశాలను లేదా లావాదేవీలను పూర్తి చేశారని కంపెనీ తెలిపింది. ఇదే క్రమంలో కంపెనీ కామర్స్, క్లౌడ్ కైని యావో లాజిస్టిక్స్,




కన్జ్యూమర్ సర్వీసెస్, డిజిటల్ మీడియా, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో వ్యాపారాలను కలిగి ఉంది. అయితే ఇప్పటి వరకు ఇవన్నీ ఒకటే గొడుగు కింద కలిసి ఉన్నాయి. ఈ క్రమంలో అలీబాబా సంస్థ తన మొత్తం వ్యాపారాలను 6 విభాగాలుగా విభజించి ముక్కలుగా చేయాలని నిర్ణయించింది. వీటిని ఎంటిటీలుగా మార్చడం ద్వారా వాల్యూ అన్ లాకింగ్ జరుగుతుందని కంపెనీ భావిస్తోంది. చైనా ఆన్‌లైన్ కామర్స్ లీడర్ తన 220 బిలియన్ డాలర్ల వ్యాపార సామ్రాజ్యాన్ని ఆరు యూనిట్లుగా విభజించే ప్రణాళికలను ప్రకటించి మార్కెట్లను ఆశ్చర్యపరిచింది. కొత్తగా ఏర్పడనున్న కంపెనీలు ఐపిఒలుగా మార్కెట్లోకి వచ్చి తమ అవసరాలకు నిధులను సమీకరించుకోనున్నాయని గ్రూప్ వెల్లడించింది. ఈప్రకటనతో ఇన్వెస్టర్లు సంతోషంలో ఉన్నారు. దీంతో అలీబాబా షేర్లు హాంగ్‌కాంగ్‌లో ఏకంగా 16 శాతానికిపైగా పెరిగాయి. ఈ నిర్ణయం తో కంపెనీ మార్కెట్ విలువ దాదాపు30 బిలియన్ డాలర్ల మేర పెరిగింది.

# రూ.2వేలకు పైబడిన యుపిఐ లావాదేవీలపై ఇక ఛార్జీలు షురూ

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశంలో ప్రజలు ఇప్పటి వరకు యుపిఐ సేవలను ఉచితంగా వినియోగించుకున్నారు. యుపిఐ చెల్లింపులపై అదనపు ఛార్జీలు ఉంటాయంటూ గతంలో కూడా పలుమార్లు తెలియవచ్చింది. అయితే అవన్నీ అవాస్తవమని, తమకు అలాంటి ఉద్దేశం లేదంటూ కేంద్రం క్లారిటీ ఇచ్చింది. అయితే ఇప్పుడు మాత్రం నిజంగానే ఛార్జీల మోత మొదలుకానుంది. ఈ ఛార్జీలు ఎవరి నుంచి వసూలు చేస్తారు? ఎంత వసూలు చేస్తారు? ఇప్పుడు తెలుసుకుందాం. ఏప్రిల్ 1 యుపిఐ వ్యాపార లావాదేవీలపై ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల (పిపిఐ) రుసుము వర్తించబడుతుందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)తెలిపింది. రూ.2వేల కంటే ఎక్కువ మర్చంట్ లావాదేవీలపై కొత్తగా ఛార్జీల భారం ఉండనుంది. అయితే రూ.2వేల




కంటే పెద్ద మొత్తం లావాదేవీల విలువలో 1.1 శాతాన్ని రుసుముగా వసూలు చేయనున్నట్లు ఇటీవలి సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. ఇంటర్‌చేంజ్ ధర ఏప్రిల్ 1, 2023న ప్రవేశపెట్టబడుతున్నప్పటికీ, దీనిని మళ్లీ సెప్టెంబరు 30, 2023 నాటికి సమీక్షించనున్నారు. ఇంటర్‌చేంజ్ ఫీజులను ప్రవేశపెట్టడం దేశంలోని డిజిటల్ చెల్లింపులను అందిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సర్వీస్ ప్రొవైడర్‌లకు ఆదాయాన్ని పెంచ లక్ష్యంతో తీసుకురాబడిందని తెలుస్తోంది. ఇంటర్‌చేంజ్ రుసుము కార్డ్ చెల్లింపులతో అనుబంధించబడుతుంది. లావాదేవీలను ఆమోదించడం, ప్రాసెస్ చేయడం, ఆథరైజ్ చేయడం వంటి ఖర్చులను కవర్ చేయడానికి విధించబడుతోంది. దేశంలోని ప్రముఖ డిజిటల్ అగ్రిగేటర్లైన భారత్‌పే, గూగుల్ పే, రాజర్‌పే, పేటిఎం, పేయు, ఫైన్ ల్యాబ్స్ వంటి సంస్థలు యుపిఐ ద్వారా క్రెడిట్ కార్డు చెల్లింపుల లావాదేవీలను అందించేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో జతకట్టాయి. రూపే క్రెడిట్ కార్డులను యుపిఐకి లింక్ చేయడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల చర్యలు చేపట్టింది.

# పెరగనున్న ఔషధ ధరలు

**న్యూఢిల్లీ, మార్చి 29:** సామాన్యులకు బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే నిత్యావసర ధరలు పెరిగి సామాన్యులకు చుక్కలు కనిపిస్తుంటే, అనారోగ్యంతో మెడికల్ షాపుకు వెళ్లి ట్యాబ్లెట్ తెచ్చుకోవాలంటే భయపడే పరిస్థితి దాపురించింది. ఎందుకంటే మెడిసిన్ ధరలు కూడా పెరగనున్నాయని, ఏకంగా 800ల రకాల మెడిసన్స్‌పై 12.12 శాతం ధరలు పెరగనున్నట్లు ఎన్‌పిపిఎ తెలిపింది. ఈ పెరిగిన ధరలు ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో మందుల ధరలు కూడా పెరుగుతాయి అన్న వార్త సామాన్యుడి కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. ఏప్రిల్ 1 నుంచి ఫీవర్, బిపి, డయాబెటీస్, గుండె జబ్బులు, చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్లు, అనీమియా తదితర చికిత్సలకు వినియోగించే మందులతో పాటు పెయిన్



కిల్లర్, యాంటీ ఇన్ఫెక్టివ్స్,యాంటీ బయాటిక్స్‌తో పాటు కార్డియాక్ మందుల ధరలు కూడా పెరగనున్నాయి. అయితే మందుల ధరలు పెరగడం ఇది వరుసగా రెండోసారి అంటున్నారు. కరోనా సమయంలో 10 శాతం మందుల ధరలు పెరగ్గా, ప్రస్తుతం మందుల్లో వినియోగించే ముడి పదార్థాలు, ఎపిఐ ధరలు పెరగడం, ప్యాకింగ్, రవాణా ధరల పెరుగుదలతో ఔషధాల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

# రూ.1,338 కోట్లు గూగుల్ చెల్లించాల్సిందే: ఎన్సీఎల్‌ఎటి

**వాషింగ్టన్, మార్చి 29:** మార్కెట్లో గూగుల్ ఆండ్రాయిడ్ ఆధిపత్యం విషయంలో కాంపిటీషన్ కమిషన్ రూ.1,338 కోట్ల జరిమానా విధించింది. అయితే దీనిని నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ పాక్షికంగా సమర్థించింది. దీంతో గూగుల్‌కు మళ్లీ ఎదురుదెబ్బ తగిలింది. ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులను 11 అప్లికేషన్‌ల మొత్తం గూగుల్ సూట్‌ను ముందే ఇన్‌స్టాల్ చేయమని గూగుల్ కోరడం అన్యాయమైన షరతుని ఎన్‌సిఎల్‌ఎటి పేర్కొంది. ఆండ్రాయిడ్ ఫోర్క్‌లను అభివృద్ధి చేయడం, పంపిణీ చేయడం నుంచి ఒఇఎంలను నిషేధించే యాంటీ ఫ్రాగ్మెంటేషన్ అగ్రిమెంట్ షరతులను గూగుల్ విధించడాన్ని తప్పుపట్టింది. ఇది స్వంత ఆండ్రాయిడ్ సంస్కరణను అభివృద్ధి చేయడానికి ఒఇఎంల ప్రోత్సాహాన్ని తగ్గించిందని ఎన్‌సిఎల్‌ఎటి పేర్కొంది. సిసిఐ ద్వారా గూగుల్‌కి జారీ చేయబడిన నాలుగు కీలక ఆదేశాలను ఎన్సీఎల్‌ఎటి పక్కన పెట్టింది. వినియోగదారులు వెబ్‌సైట్ నుంచి లేదా తెలియని మూలం నుంచి నేరుగా అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేసినప్పుడు వారికి హెచ్చరికలు పంపడంలో గూగుల్ న్యాంగా ఉంది. గూగుల్ తన ఎపిఐని థర్డ్ పార్టీలతో పంచుకోవాల్సిన అవసరం లేదు. మాల్‌వేర్‌ను నివారించడానికి గూగుల్ తన ప్లే స్టోర్లలో థర్డ్‌పార్టీ అప్లికేషన్ స్టోర్‌లను అనుమతించకపోవడం సరైనదే. ఆండ్రాయిడ్ ఫోన్‌లలో గూగుల్ సూట్




యాప్‌ల అన్‌ఇన్‌స్టాలేషన్‌ను గూగుల్ పరిమితం చేయగలదని గూగుల్‌కి అనుకూలంగా డైరెక్షన్స్ వచ్చాయి. ఈ క్రమం లో పెనాల్టీ మొత్తాన్ని చెల్లించేందుకు ట్రిబ్యునల్ గూగుల్ సంస్థకు 30 రోజుల పాటు గడువును అందించింది. అయితే ఈ తీర్పును వ్యతిరేకిస్తూ ఇప్పుడు అమెరికా టెక్ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని తెలుస్తోంది. మార్చి 31లోగా కేసును పరిష్కరించాలని సుప్రీం కోర్టు ఆదేశించిన తర్వాత ఫిబ్రవరి 15న ధర్మాసనం విచారణను ప్రారంభించింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు చివరి అరగంట వరకు పరిమిత శ్రేణిలోనే కదలాడాయి. ఆఖర్లో వచ్చిన కొనుగోళ్ల మద్దతతో భారీగా లాభపడి ఇంట్రాడే గరిష్టాల వద్ద ట్రేడింగ్‌ను ముగించాయి.సెన్సెక్స్ 346.37 పాయింట్లు పుంజుకొని 57,960.09 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 129 పాయింట్లు లాభపడి 17,080.70 వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ 2.72శాతం, హిందుస్థాన్ యూనిలీవర్ 1.98శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 1.93శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.93శాతం, టాటా మోటార్స్ 1.85శాతం చొప్పున లాభపడ్డాయి. భారతీఎయిర్‌టెల్ 0.63శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.56శాతం, ఏసియన్ పెయింట్స్ 0.53శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 0.49శాతం చొప్పున నష్టాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్‌టెల్ షేరు గత రెండు రోజుల్లో 3శాతం నష్టపోయి దాదాపు ఆరు నెలల కనిష్టానికి చేరువైంది. రిలయన్స్ జియోకు పోటీగా ఇటీవల ఎయిర్‌టెల్ తక్కువ ధరకే అపరిమిత 5జి డేటా ప్లాన్లను తీసుకొచ్చిన విషయం విదితమే. దీంతో కంపెనీ లాభదాయకతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేశారు. చివరికి 0.46 శాతం నష్టంతో 745 రూపాయల వద్ద ముగిసింది. ఎస్‌ఎంఎల్ ఇసుజు లిమిటెడ్ తమ వాహన ధరల్ని ఏప్రిల్ ఒకటి నుంచి పెంచనున్నట్లు ప్రకటించింది. దీంతో కంపెనీ షేరు బుధవారం 2.38 శాతం పెరిగి 705.50 రూపాయల వద్ద నిలిచింది.

# జీ-సోనీ డీల్‌కి లైన్ క్లియర్..

**ముంబై, మార్చి 29:** ఇండస్ ఇండ్ బ్యాంకుతో ఉన్న సమస్యను జీ ఎంటర్‌టైన్‌మెంట్ పరిష్కరించుకున్నట్లు నేషనల్ లా ట్రిబ్యునల్‌కు వెల్లడించింది. ఇప్పటికే ఒప్పందం ప్రకారం కొంత మొత్తాన్ని చెల్లించినట్లు తెలుస్తోంది. రెండవ విడతను జూన్ 30 నాటికి తిరిగి చెల్లింపు చేయనున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఫ్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు అధికారికంగా వెల్లడించాయి. దీంతో కొంతకాలంగా కొనసాగుతున్న సమస్యను పరిష్కరించుకునేందుకు ఇద్దరూ ముందుకొచ్చాయి. దీంతో ఇండస్ ఇండ్ ఇప్పుడు సోనీతో జీ విలీన పథకంపై తన అభ్యంతరాలను ఉపసంహరించుకుంటుంది. దీంతో ఇన్వెస్టర్లు సంతోషంగా ఉన్నారు. ఇకపై జీ స్టాక్ మార్కెట్లో దూకుడుగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఎస్సెల్ గ్రూప్‌కు చెందిన సిటి నెట్‌వర్క్స్‌కు ఇండస్ ఇండ్ బ్యాంకు ఇచ్చిన రూ.150 కోట్ల రుణానికి జీ సంస్థ గ్యారెంటర్‌గా ఉంది. అయితే డెట్ సర్వీస్ రిజర్వ్ అకౌంట్ గ్యారంటీ అగ్రిమెంట్‌ను గౌరవించడంలో విఫలమైంది. సిటి నెట్‌వర్క్స్ తీసుకున్న టర్మ్ లోన్ చెల్లింపులు చేయకపోవడంతో ఆ బాధ్యత జీ సంస్థపై పడింది. ఈ క్రమంలో జీకి వ్యతిరేకంగా దివాలా చర్యలు తీసుకోవాలంటూ ఎన్‌సిఎల్‌టిఐ ముంబైలో ఫిబ్రవరి 22న వ్యాజ్యం దాఖలు చేసింది. దీనికి ముందు జనవరిలో యాక్సిస్ బ్యాంకు అనుబంధ సంస్థ యాక్సిస్ ఫైనాన్స్ సుభాష్ చంద్ర, పునీత్ గోయెంకా జీ ఎంటర్‌టైన్‌మెంట్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించింది. జీ, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా మధ్య విలీనాన్ని వ్యతిరేకించింది. దీంతో జీ షేర్లు మార్కెట్లో 4శాతం మేర లాభపడి రూ.216.50 వద్ద ట్రేడవుతున్నాయి.




# అదానీ కంపెనీలకు ఫిట్చ్ రేటింగ్స్ వార్నింగ్..

**ముంబై, మార్చి 29:** ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిట్చ్ తాజాగా అదానీ గ్రూప్‌కు చెందిన రెండు కంపెనీలపై ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పోర్ట్స్ కంపెనీలు అంటువ్యాధి ప్రమాదాలకు అత్యధికంగా గురవుతాయని హెచ్చరించింది. అయితే వాటిని సరిగ్గా పరిష్కరించకపోతే ఆర్థిక సౌలభ్యం ప్రభావితం కావచ్చని నివేదికలో హెచ్చరించింది. ఫిచ్ దిగువ గవర్నెన్స్ అంచనా ప్రకారం కంపెనీల రేటింగ్‌లను 'బిబిబి' వద్ద పరిమితం చేస్తున్నట్లు నివేదికలో వెల్లడించింది. గవర్నెన్స్ బలహీనత స్పాన్సర్ స్థాయిలో ఉందని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. ఇది గ్రూప్ స్థిరమైన నగదు ఉత్పాదకత అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పోర్ట్స్ కంపెనీలను ఆర్థిక అంటువ్యాధి ప్రమాదాలకు గురిచేస్తుందని పేర్కొంది. 2022 డిసెంబర్ చివరి నాటికి అదానీ గ్రూప్ రేటింగ్



పొందిన భారతీయ సంస్థల వద్ద ఉన్న చాలా సీనియర్ రుణాలు అఫ్‌షోర్‌వి అని చాలా వరకు సురక్షితమైనవని ఫిచ్ రేటింగ్స్ పేర్కొంది. పరిమితం చేయబడిన గ్రూపులకు అంటువ్యాధి ప్రమాదం తక్కువగా ఉందని ఫిట్చ్ అభిప్రాయపడింది. నియంత్రిత గ్రూప్ కంపెనీల క్రెడిట్ ప్రొఫైల్‌కు నిర్వహించబడిన నగదు ఫ్లో, అదనపు అప్పుపై పరిమితులు వంటి నిర్మాణాత్మక మెరుగుదలలు మద్దతునిస్తాయని ఫిట్చ్ నివేదించింది. అందువల్ల ఇతర అంశాలను పరిశీలించినట్లయితే ఈ దశలో నిరోధిత సమూహాల రేటింగ్‌లు 'బిబిబి' వద్ద రిస్ట్రిక్ట్ చేయబడవని తెలిపింది. సదరు గ్రూప్ కంపెనీల క్రెడిట్ నాణ్యత మెరుగుపడుతుందని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. ఈ నివేదిక వెలువడిన తర్వాత అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీ షేర్ ధర ఎన్ఎస్ఇలో స్వల్పంగా నష్టపోయి రూ.1,008.20 వద్ద ఉంది. ఇదే క్రమంలో అదానీ పోర్ట్స్ షేర్ ధర దాదాపు 5శాతానికిపైగా పుంజుకొని రూ.623.05 వద్ద ట్రేడవుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.